https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 202 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 27
తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | మంగళవారం, మార్చి 31, 2026

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం
త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి
మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్
02






# ఆహార కల్తీ నియంత్రణ
# సరికొత్త వ్యవస్థ





ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన

నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు

సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది

వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం

త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ

50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర

దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ

దీనికోసం బీజేపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి

కేసీఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది

మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం మిగతా 2లో..

---

## చర్చల ద్వారా సమస్యల
# పరిష్కారం
ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు

సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు

నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి30 (ప్రజా ప్రతిభ):** చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా మిగతా 2లో..

---

## చైనా సీసీ కెమెరాల బ్యాన్
బ్యాక్ డోర్ ఉంటుందన్న అనుమానం

కొత్త నిబంధనలు తీసుకొచ్చిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి30 (ప్రజా ప్రతిభ):** చైనీస్ సీసీటీవీ కెమెరాలను నిషేధిస్తూ భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ భద్రత దృష్ట్యా ఏప్రిల్ 1వ తేదీ నుంచి 'మేడ్ ఇన్ చైనా' కెమెరాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించబోతోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం భారత మార్కెట్లో హెక్ విషన్ , దాహువా, టీపీ-లింక్ వంటి చైనా కంపెనీల హవా నడుస్తోంది. అయితే.. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త సర్టిఫికేషన్ నిబంధనల ప్రకారం.. ఇంటర్నెట్‌తో అనుసంధాన మయ్యే ఈ చైనా కంపెనీల నిఘా పరికరాల అమ్మకాలను భారత్‌లో నిలిపివేయనున్నారు. ముఖ్యంగా 'స్టాండ్డంలజేషన్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ మిగతా 2లో..

---

## బీహార్ శాసనమండలికి
## నితీశ్ కుమార్ రాజీనామా
బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా రాజీనామా



**పాట్నా, మార్చి30 (ప్రజా ప్రతిభ):** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతరం రాజ్యంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు. ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.

---

## క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు
జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్



**హైదరాబాద్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల మొబైల్ వాహన సేవలను మెదక్ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కోరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ప్రిలిమినరీ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాన్ని ఆయన లోక్‌భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనంలోని సౌకర్యాలను ఎంపీ మిగతా 2లో..

---

## కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్
ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి

వట్టినాగులపల్లిలో బాధితులకు కేటీఆర్ పరామర్శ

అండగా ఉంటామని హామీ



**హైదరాబాద్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని మిగతా 2లో..

---

## ఎస్సీ హోదాను కాదు..
## కుల వ్యవస్థనే రద్దు చేయండి
సుప్రీంకోర్టు తీర్పుపై మంద కృష్ణ మాదిగ

సుప్రీం తీర్పు దళితుల హక్కులను కాలరాసేలా ఉందన్న మంద కృష్ణ

మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష పోదని వ్యాఖ్య

కుల వ్యవస్థ రద్దుపై రాజకీయ పార్టీలు అభిప్రాయాలు వెల్లడించాలని డిమాండ్



**హైదరాబాద్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో..

---



## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం
# కుదరదు
అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు

లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
02

---

## మంత్రి పొంగులేటిని
# బర్తరఫ్ చేయండి
గవర్నర్‌ను కోరిన బీఆర్ఎస్ నేతలు

మంత్రి పొంగులేటిపై అవినీతి ఆరోపణలు చేసిన బీఆర్ఎస్‌హో

పొంగులేటితో పాటు ఇతర స్కామ్‌లపైనా విచారణకు సీఎం సిద్ధమా అని కేటీఆర్ సవాల్..



**హైదరాబాద్, మార్చి 30 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మిగతా 2లో..

---

## కేరళలో ఎల్‌డీఎఫ్‌లో బీజేపీ కుమ్మక్కు
ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఆరోపణలు



**తిరువనంతపురం, మార్చి30 (ప్రజా ప్రతిభ):** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీ యూడీఎఫ్‌కు, సీపీఎం-బీజేపీ కంబైన్‌కు మధ్యే జరగనుందని అన్నారు. పట్టంనాంతిట్ట జిల్లాలోని అదూర్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ ఉండకూడదని బీజేపీ కోరుకుంటోందని, ఎందుకంటే మిగతా 2లో..

---

## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి
వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి

గతంలో పీసీసీ చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ



**హైదరాబాద్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు మిగతా 2లో..

# ఆహార కల్తీ నియంత్రణ
# సరికొత్త వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)
చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర



అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు

(మొదటిపేజీ తరువాయి)
రఘునందన్ రావు గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందన్నారు. ఆస్పత్రిలో ఉండే స్క్రీనింగ్ సౌకర్యాలు ఇందులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే.. తగిన చికిత్స ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చన్నారు.

## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి



(మొదటిపేజీ తరువాయి)
పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. జీవో నం.317 బాధితుల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అప్పటి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ సబ్ కమిటీ నివేదిక ఏమయ్యిందో అర్థం కాని పరిస్థితి. శాంతి కుమారి కమిటీ ఇచ్చిన నివేదిక బయట పెడితే తప్ప జీవో నం.317 బాధితులు ఎంతమంది అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. సబ్ కమిటీ తన నివేదిక సమర్పించి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం దానిని బయట పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని కవిత తెలిపారు.

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి

(మొదటిపేజీ తరువాయి)
న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులే రాజ్యాంగ విరుద్ధమని మంద కృష్ణ విమర్శించారు. అవి వివక్షతో కూడుకున్నవని, దళితుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కుల వ్యవస్థ వల్ల అత్యంత దారుణంగా నష్టపోయింది దళితులేనని, పశువుల కంటే హీనంగా చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష పోదని, అందుకే ఎస్సీ హోదా కొనసాగించాలని కోరారు. దేశంలోని కుల వ్యవస్థలో బ్రాహ్మణేతర వర్గాలన్నీ బాధితులేనని మంద కృష్ణ పేర్కొన్నారు. "ఈ వ్యవస్థలో ఏ రెండు కులాల మధ్య సామాజిక సామరస్యం లేదు. కానీ అన్ని కులాల మీద ఆధిపత్యం చెలాయిస్తూ, గౌరవం పొందుతున్నది మాత్రం బ్రాహ్మణ వ్యవస్థే" అని ఆయన ఆరోపించారు. అసమానతలను కోరుకునే వారే కుల వ్యవస్థ ఉండాలని కోరుకుంటారని, సమానత్వాన్ని కాంక్షించే వారు కుల నిర్మూలన కోసం పోరాడతారని తెలిపారు.
కుల వ్యవస్థ రద్దుపై ఏ రాజకీయ పార్టీకి ఏ విధమైన అభిప్రాయం ఉందో బహిరంగంగా వెల్లడించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. అంటరానితనం ఏ వ్యవస్థ నుంచి పుట్టిందో పార్టీలు స్పష్టం చేయాలన్నారు. కుల వ్యవస్థను రద్దు చేసేందుకు ఏ పార్టీ లేదా సంస్థ ముందుకు వచ్చినా, ఎమ్మార్పీఎస్ తరఫున వారికి అండగా నిలబడతామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉందని, దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి

(మొదటిపేజీ తరువాయి)
ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం సోమవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి వినతి పత్రం సమర్పించారు. మంత్రికి సంబంధించిన అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆధారాలను గవర్నర్‌కు సమర్పించినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. మంత్రికి సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపించింది. జంట జలాశయాల పరిరక్షణ ప్రాంతాల్లో సైతం మైనింగ్ చేస్తోందని, దీనికి సంబంధించి కనీస అనుమతులు కూడా తీసుకోలేదని పేర్కొంది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో వివరించింది. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే, తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సస్పెండ్ చేశారే తప్ప ప్రభుత్వం



స్పందించలేదని నేతలు అన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వం సభలో అంగీకరించడమే అక్రమాలకు నిదర్శనమని వారు వెల్లడించారు.
గవర్నర్‌తో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్దే హోం శాఖ ఉన్నందున సీఐడీ వంటి రాష్ట్ర ఏజెన్సీలపై తమకు నమ్మకం లేదన్నారు. పొంగులేటి మంత్రిగా కొనసాగితే విచారణను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని, కాబట్టి ఆయన్ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కోరారు.
అవినీతి ఆరోపణలపై విచారణ జరిపిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. దమ్మంటే పొంగులేటి వ్యవహారంతో పాటు అమృత్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్, సింగరేణి అక్రమాలపై కూడా విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు. ఈ విషయంలో బీజేపీ మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన విమర్శించారు.

## కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్

(మొదటిపేజీ తరువాయి)
తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్



అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు..
తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

### త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి
### మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్

**వాషింగ్టన్, మార్చి30 (ప్రజా ప్రతిభ):** ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మ్యాజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మ్యాజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎ÷-లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం' అని హెచ్చరించారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం



(మొదటిపేజీ తరువాయి)
పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరా గాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకు విస్తరించిందని అమిషా ధ్వజమెత్తారు.

## చైనా సీసీ కెమెరాల బ్యాన్




(మొదటిపేజీ తరువాయి)
సర్టిఫికేషన్' అనుమతి ఉన్న కెమెరాలను మాత్రమే ఇకపై దేశంలో విక్రయించాల్సి ఉంటుంది. నిఘా పరికరాలు అత్యంత సున్నితమైన సమాచారాన్ని సేకరిస్తాయి. విమానాశ్రయాలు, ప్రభుత్వ భవనాలు, రవాణా కేంద్రాలు వంటి కీలక ప్రాంతాల్లో వీటిని ఉపయోగిస్తారు. ఈ క్రమంలో చైనా కెమెరాల ద్వారా దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భారత భద్రతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కెమెరాల్లో రహస్యంగా 'బ్యాక్ డోర్' యాక్సెస్ ఉండే అవకాశం ఉందని, దీని ద్వారా సేకరించిన సమాచారం విదేశీ సర్వర్‌లకు చేరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రక్షణ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో చైనా కెమెరాలను వాడటం వల్ల మన వ్యూహాత్మక సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న సర్వైలెన్స్ మార్కెట్‌లలో ఒకటి. తాజా నిర్ణయం వల్ల చైనా కంపెనీలకు గట్టి దెబ్బ తగిలే అవకాశం ఉండగా.. భారతీయ తయారీదారులకు ఇది పెద్ద అవకాశంగా మారనుంది. తద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ పెరగనుంది. మొత్తానికి.. డేటా భద్రతే లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం టెక్నాలజీ , రక్షణ రంగాల్లో పెను మార్పులకు దారితీయనుంది.

## కేరళలో ఎల్‌డీఎఫ్‌లో బీజేపీ కుమ్మక్కు

(మొదటిపేజీ తరువాయి)
కాంగ్రెస్‌కు మాత్రమే జాతీయ స్థాయిలో బీజేపీని సవాలు చేయగలిగే శక్తి ఉందనే విషయం వాళ్లకు బాగా తెలుసునని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో తాము సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని తెలిపారు. విపక్ష నేతలను సెంట్రల్ ఏజెన్సీలు టా÷-గ్గ÷ట్ చేస్తున్నాయని, కానీ ఎల్డీఎఫ్‌పై మాత్రం ఎలాంటి దర్యాప్తులు ఉండవని రాహుల్ విమర్శించారు. తనపై 36 కేసులు పెట్టారని, 55 గంటల సేపు నిర్విరామంగా ప్రశ్నించారని అన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌పై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని, కానీ ఇటీవల పాలక్కాడ్ పర్యటనలో శబరిమల అంశాన్ని లేవనెత్తడం మరిచిపోయారని రాహుల్ విమర్శించారు. శబరిమలలోని అయ్యప్ప ఆలయంతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడకపోవడం ద్వారా బీజేపీ, ఎల్డీఎఫ్ కలిసి పనిచేస్తున్నట్టు స్పష్టమవుతోందన్నారు. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే ఆలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

### అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు
### లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, మార్చి30 (ప్రజా ప్రతిభ):** బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అద్దెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

# మణుగూరులో 'లైసెన్సు' లొల్లి..

## వ్యాపారులపై 'దోపిడీ' జులుం !

**కోర్టులో కేసు ఉన్నా మున్సిపల్ అధికారుల హడావుడి..**

**ఛాంబర్ పేరిట అక్రమ వసూళ్లు**

**ప్రశ్నిస్తే దాడులు బెదిరింపులు..**

**దిక్కుతోచని స్థితిలో చిన్న వర్తకులు**









భద్రాద్రి బ్యూరో మార్చి 30 (ప్రజా ప్రతిభ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం వింత పరిస్థితి నెలకొంది. ఒకవైపు మున్సిపాలిటీ ఉనికిపై న్యాయస్థానంలో సుదీర్ఘ పోరాటం సాగుతుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో పన్నులు, ట్రేడ్ లైసెన్సుల పేరిట అధికారులు, సామాన్య వ్యాపారులను పీల్చి పిప్పి చేస్తున్నారు...అసలు మున్సిపాలిటీ ఉందా? లేదా? అన్న ప్రాథమిక ప్రశ్నకే సమాధానం లేని తరుణంలో.. వేలల్లో ట్రేడ్ లైసెన్సు ఫీజులు చెల్లించాలంటూ నోటీసులు జారీ చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.

**ఏజెన్సీ చట్టాలకు తూట్లు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఐదో షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతం కావడంతో, ఇక్కడ మున్సిపాలిటీ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమంటూ గతంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై న్యాయస్థానం స్టే విధించినట్లు తెలుస్తోంది. తీర్పు వెలువడే వరకు 'యథాతథ స్థితి' కొనసాగాల్సి ఉండగా, మున్సిపల్ అధికారులు మాత్రం తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో వందల్లో ఉన్న పన్నులు, ఇప్పుడు మున్సిపాలిటీ పేరుతో వేలల్లోకి చేరడంతో చిన్న దుకాణదారులు లబోదిబోమంటున్నారు.

**ఛాంబర్ ముసుగులో 'వసూళ్ల' దందా!**

మున్సిపల్ అధికారుల అత్యుత్సాహం ఒకెత్తయితే.. స్థానిక 'ఛాంబర్ ఆఫ్ కామర్స్' పేరిట సాగుతున్న అక్రమ వసూళ్ల మరో ఎత్తు. బడా వ్యాపారులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు ఒక సిండికేట్‌గా ఏర్పడి, చిన్న వర్తకుల నుంచి నెలవారీ మామూళ్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఛాంబర్ చెప్పినట్లు విననివారిపై, చందా కట్టని వారిపై అధికారులతో దాడులు చేయిస్తామని, దుకాణాలు సీజ్ చేయిస్తామని బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నారు. నిబంధనల పేరుతో సొంతంగా జరిమానాలు విధిస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, ఆ సొమ్ము ఎటు వెళ్తుందో ఎవరికీ తెలియడం లేదని బాధితులు వాపోతున్నారు.

**అధికారుల అండదండలు ఎవరికి?**

సాధారణంగా ఏ ప్రభుత్వ శాఖ అయినా చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం పనిచేయాలి. కానీ మణుగూరులో మాత్రం మున్సిపల్ అధికారులు, ఛాంబర్ నేతలు కుమ్మక్కై వ్యాపారులను వేధిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. క్లాత్ మర్చంట్స్, కిరాణా, ఐరన్ సేల్స్ వంటి వివిధ అసోసియేషన్లను భయపెట్టి తమ దారికి తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పశువుల తాళ్లు అమ్ముకునే చిరు వ్యాపారి నుంచి పెద్దాఫీసుల వరకు ఎవరినీ వదలని ఈ వసూళ్ల రాజకీయంపై వ్యాపార వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలి..**

కోర్టు స్టే అమలులో ఉన్నప్పుడు మున్సిపాలిటీ పేరిట లైసెన్సు ఫీజులు వసూలు చేయడం చట్టరీత్యా నేరమని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మణుగూరులో సాగుతున్న ఈ 'అక్రమ దందా'పై విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అటు అధికారులు, ఇటు ప్రైవేటు వ్యక్తుల వేధింపుల నుంచి తమను కాపాడాలని చిన్న వ్యాపారులు కోరుతున్నారు...

# అక్షరాస్యత దిశగా ముందడుగు

**- అక్షర వికాసం శిక్షణ తరగతులు.**

**- సర్పంచ్ కోర్సా చంద్రలేఖ.**



ములకలపల్లి, మార్చి 30 , (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి పంచాయతీ సర్పంచ్ కోర్సా చంద్రలేఖ ఆధ్వర్యంలో అక్షరాస్యత శాతాన్ని పెంచే దిశగా కీలక అడుగు పడింది. స్థానిక యూపీఎస్ పాఠశాలలో గ్రామదీపికల ఆధ్వర్యంలో పొదుపు గ్రూపు సభ్యులు తో ప్రభుత్వం 99రోజుల ప్రణాళికల్లో భాగంగా అక్షర వికాసం శిక్షణ తరగతులు ప్రోగ్రాం లో పాల్గొన్న సర్పంచ్. చదువు కేవలం పిల్లలకే కాకుండా, ప్రతి ఒక్కరికీ అవసరమని, విద్యా వంతులైనప్పుడే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో విద్యా వెలుగులు నింపుతూ, నిరంతరం అభివృద్ధి పనుల్లో నిమగ్నమై ఉన్న సర్పంచ్ కోర్సా చంద్రలేఖ ని గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల గ్రామంలో అజ్ఞాన చీకట్లు తొలగిపోతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ



అన్నపురెడ్డిపల్లి , మార్చి 30 , (ప్రజా ప్రతిభ):

అన్నపురెడ్డిపల్లి మండలంలోని జానకిపురం గ్రామంలోని ఈనాడు రిపోర్టర్ కోమటి మాధవ్ తండ్రి కోమటి రంగారావు దశ దిన కర్మకు హాజరు అయి వారి చిత్రపటానికి పుష్పంజలి ఘటించిన బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గం నాయకురాలు మరియు అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చక్కిళ్లలా మోహనరావు, కాంగ్రెస్ నాయకులు శివ, యాదల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు వీరబోయిన మోహనరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

**బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ**




బోనకల్, మార్చి 30(ప్రజా ప్రతిభ):

ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని,గ్రామ అభివృద్ధినీ ప్రతి ఒక్కరూ ఆదరించాలని, ఆటోలను రోడ్లపై నిలుపుదల చేయకుండా పార్కింగ్ స్థలంలో నిలపాలని, రోడ్లపై ఆటోలను నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగించవద్దని ఆటో డ్రైవర్లను బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ కోరారు. సోమవారం వైరా మధిర/గోవిందాపురం, పొద్దుటూరు ఆటో అడ్డా సెంటర్ ను ఉపసర్పంచ్ బానోత్ కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేరేదాకా ఆటోను జాగ్రత్తగా నడపాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు , సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... మహాలక్ష్మి స్కీమ్ ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని , కార్మికులకు ఉపయోగపడే విధంగా మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని , రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , ప్రైవేట్ ఆన్లైన్లో యాప్లను రద్దుచేసి ప్రభుత్వ యాప్ తీసుకురావాలని ,ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం సిఐటి యు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ వెళుతున్న ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ని అరెస్టు చేయటం దుర్మార్గ చర్యని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే బుజ్జి మేస్త్రి, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు నాగంటి బాబు , బోనకల్ మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , సిఐటియు నాయకులు ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

**- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**



ములకలపల్లి , మార్చి 30 , (ప్రజా ప్రతిభ)

గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో చచిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు లేకుండా చూడాలని, అదే విధంగా చిన్నారులు ఉదయం సాయంత్రం స్నానం చేయడంతో పాటు భోజనం చేసే ముందు చేతులను శుభ్రపరచుకోవాలని, భోజనం చేసిన తర్వాత కూడా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, జంక్ ఫుడ్స్ తినకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వరూప భవాని, గుడ్ షెఫర్డ్ సిస్టర్ ఉదయ, సుజాత, సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**గిరిజనుల సమస్యలపై వేగంగా స్పందించాలి:**

**పీవో రాహుల్**

**ప్రతి గిరిజన కుటుంబానికి**

**సంక్షేమం చేరాలి**

**గిరిజన దర్బార్‌లో భూ, ఉపాధి సమస్యల వెల్లువ**



భద్రాచలం మార్చి 30( ప్రజా ప్రతిభ):

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి గిరిజన కుటుంబాలు తమ సమస్యలను ఎంతో నమ్మకంతో గిరిజన దర్బార్‌లో విన్నవించుకుంటున్నందున, సంబంధిత అధికారులు వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలు గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత యూనిట్ అధికారులకు పంపించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎక్కువగా వచ్చిన దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, మత్స్యకార సొసైటీల అనుమతులు, వ్యవసాయానికి విద్యుత్, బోర్లు, మోటార్లు, జీవనోపాధి కోసం రుణాలు, ఉపాధి శిక్షణలు, ఆరోగ్య సహాయం, ఏఎన్ఎం పోస్టులు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళల ఆర్థిక సహాయం వంటి అంశాలకు సంబంధించినవని తెలిపారు.అదేవిధంగా సత్తుపల్లి, చర్ల, సింగరేణి, ఇల్లందు, దుమ్ముగూడెం, గుండాల, పాల్వంచ, మణుగూరు మండలాల నుంచి వచ్చిన గిరిజనులు భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు, వాచ్‌మెన్ పోస్టులు, వాహన సబ్సిడీలు, కిరాణా షాపుల కోసం బ్యాంకు రుణాలు తదితర అంశాలపై అర్జీలు సమర్పించినట్లు చెప్పారు.గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని పీవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఈఈ మధుకర్, ఏడీఎంహెచ్వో సైదులు, డీటీఆర్వో లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య, హౌసింగ్ ఏఈ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్,**





ఖమ్మం బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ

ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమసర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మరియు మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిల్లర్లు మరియు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిననవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, మరియు జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, మెండే వెంకటేష్ చేగొమ్మ- బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు, వీరభద్రం తీగల నాగరాజు, శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గద్దం గంగయ్య బాలిని శ్రీశైలం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, బ్యూరో మార్చి -30: ప్రజా ప్రతిభ



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ధాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మొబైల్ యాప్...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం బ్యూరో, మార్చి -30: ప్రజా ప్రతిభ






పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ అమలులోకి వస్తుందని అన్నారు. గతంలో ఫిజికల్ కూపన్ ద్వారా ఇసుక తరలింపు జరిగేదని, దీనివల్ల కొన్ని అవకతవకలు జరిగే ఆస్కారం ఉండేదని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రతి అంశం ఆన్ లైన్ ద్వారానే ఉంటుందని అన్నారు. ఇసుక ఎవరికి అవసరం ఉన్న యాప్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని, సమర్పించిన దరఖాస్తు మేరకు ప్రత్యేకమైన క్యూ ఆర్ కోడ్ వస్తుందని, దాని ప్రకారం సంబంధిత లబ్ధిదారులకు డెలివరీ చేసే విధంగా యాప్ తయారు చేశామని అన్నారు జిల్లాలో ఇక నుంచి ఇసుక సరఫరా ఫిజికల్ కూపన్లు జారీ చేయడానికి వీలు లేదని, దీనిపై తహసిల్దార్లకు ప్రత్యేకమైన సర్క్యులర్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సామాన్యులు కూడా వినియోగించే విధంగా మన ఇసుక వాహనం మొబైల్ యాప్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా
# ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేయాలి**

**ఎండల నేపథ్యంలో ప్రతి శాఖ తమ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, బ్యూరోమార్చి -30: ప్రజా ప్రతిభ





జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు ముందస్తు జాగ్రత్త చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వడగాల్పుల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు (ఎమ్ ఔజవ్రాతీవజుూతీవసఅవం), వివిధ శాఖల బాధ్యతలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడడమే ప్రథమ కర్తవ్యమని, వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఆసుపత్రులలో హీట్ స్ట్రోక్ చికిత్స ప్రోటోకాల్స్ పాటించాలని, ఓఆర్ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శాఖలో నిర్వహించే కార్యక్రమాల్లో వడ గాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనుల సమయాన్ని సవరించాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు పాఠశాల సమయంలో మార్పులు చేసేలా చూడాలని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికులకు మధ్యాహ్న సమయంలో విరామం, నీడ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పనిచేసే వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన
# ఎజెండా అభివృద్ధి సంక్షేమం దిశగా బడ్జెట్

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

ఖమ్మం బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ



అభివృద్ధి సంక్షేమమే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026-27ను ?3.24 లక్షల కోట్లతో ప్రవేశపెట్టి ఈ బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయం, నీటిపారుదలపై దృష్టి పెట్టారని అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ...ప్రజల రుణం ?6 లక్షల కోట్లకు చేరినా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా తొలిముద్ద పథకం అమలు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగా ఉదయాన్నే పిల్లలకు అల్పాహారం కింద ఉప్మా, కిచిడి అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే గిగ్ వర్కర్ల రక్షణ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది అని దీని ద్వారా గిగ్ వర్కర్ లకు ఫెన్షన్, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లను ప్రవేశ పెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రులను చూడని ఉద్యోగుల జీతాల్లో నెలకు 10,000 కట్ చేసి తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ 10సంవత్సరాల్లో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఉచిత బియ్యం, 200 యూనిట్ల విద్యుత్,రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు ?5 లక్షల ఇన్సూరెన్స్‌లు అమలు చేస్తున్నామని,పాఠశాల స్థాయి విద్యార్థుల నుండి ఇంటర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం,ఎన్నికల హామీలు ఆరు(6) గారంటీలకు భారీగా నిధులు సమకూర్చారని ఉద్యోగులందరికీ 1.2 కోట్ల ఇన్సూరెన్స్ మరియు క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ పథకం ద్వారా మరియు యువతకు ఉపాధిని అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ,అడ్వాన్స్ సెంటర్ ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు తద్వారా హామీలు నెరవేర్చుతున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అపారమైన విజ్ఞానవంతులు అని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం భట్టి విక్రమార్క అత్యుత్తమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ దాన్ని చూసి ఓర్వలేక, అంశాలవారీగా చర్చించే దమ్ము లేక ప్రతిపక్షాలు ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. సమర్థులైన నాయకులను గౌరవించడం నేర్చుకోకపోతే ప్రతిపక్షాలకు కాలమే సమాధానం చెబుతుంది అని హెచ్చరించారు.

# భద్రాచలంలో ప్రజావాణి నిర్వహణ

**- ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు వేగం**

**ప్రజావాణిలో అందిన అర్జీలపై తక్షణ చర్యలు:**

**తహసీల్దార్ ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహణ -- ప్రజలకు సూచనలు**




భద్రాచలం, మార్చి 30 ( ప్రజా ప్రతిభ):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించామని తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు నోటి పుస్తకముల యజమానుల నుండి మొత్తం 3 అర్జీలు స్వీకరించామని తెలిపారు. స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించామని తెలిపారు. అలాగే నోటి పుస్తకముల యజమానుల అర్జీని భద్రాద్రి కొత్తగూడెం డీఈవోకు పంపినట్లు పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీపై సమగ్ర విచారణ జరిపి, దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ప్రజావాణిని ఆశ్రయించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్, విద్యుత్ శాఖ, ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు
# జీవితాలు నాశనం చేసుకోకండి

**- బెట్టింగ్ చేస్తే కఠిన చర్యలు**

**- ఆన్లైన్ బెట్టింగ్ యాప్లపై జాగ్రత్త**

**- యువత భవిష్యత్తు కోసం అవగాహన**

**- వినోదం కోసం మాత్రమే క్రికెట్ చూడండి.**

**- ఎస్ఐ మధు ప్రసాద్**




ములకలపల్లి, మార్చి 30 , (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి ఎస్ఐ మధు ప్రసాద్ ఐపీఎల్ సీజన్ ప్రారంభం సందర్భంగా క్రికెట్ బెట్టింగ్‌పై హెచ్చరికలు జారీ చేశారు.

**- బెట్టింగ్‌కు దూరంగా ఉండండి**

క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్లి జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ సూచించారు.

**- కఠిన చర్యలు**

బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా జూద చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తారు. మోసపూరిత యాప్‌లు, ఆకర్షణీయమైన ప్రకటనలతో వచ్చే 'బాల్-టు-బాల్' బెట్టింగ్ యాప్‌ల పట్ల యువత, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి.

**- తల్లిదండ్రుల బాధ్యత**

పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు కన్నేసి ఉంచాలని, యువత చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. క్రికెట్‌ను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని, డబ్బు సంపాదించే మార్గంగా భావించవద్దని హెచ్చరించారు.

## విద్యుత్ వర్కర్ల సమస్యలను
# తక్షణమే పరిష్కరించాలి.. సిపిఐ

అశ్వారావుపేట, మార్చి 30 (ప్రజా ప్రతిభ) :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో విద్యుత్ వర్కర్ల సమ్మెకు సిపిఐ అశ్వారావుపేట మండల సమితి, ఏ ఐ టి యు సి సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. టీజీ ఎన్ పి డి సి ఎల్, టీజీ ఎస్ పి డీసీఎల్, లలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ వర్కర్స్ తమకు కనీస వేతనాలు, విద్యార్హత ఉన్న ముందు నుండి పనిచేస్తున్న వారికి కన్వర్షన్ చేయాలి అంటూ వివిధ డిమాండ్లతో స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద సమ్మెకు దిగారు. వీరికి మద్దతుగా నేడు సిపిఐ నిలిచింది. సిపిఐ అశ్వారావుపేట నియోజవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, డిమాండ్లను తక్షణమే తీర్చాలని ఆయన అన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీ ఏఈ జెఏసి) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వారావుపేట మండల ఇంచార్జ్ గనిన రామకృష్ణ, మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటీయూసీ నాయకులు చెన్నారావు, సిపిఐ నాయకులు మరియు విద్యుత్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**గిరిజనులకు ట్రై కార్ లోన్లు ఎక్కువ యూనిట్లు మంజూరు చేయాలి**

**ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కింద సిసి రోడ్లను మంజూరు చేయాలి**

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోతు పంతు**

**గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం**






**బోనకల్, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

మండల రెవెన్యూ పరిధిలో లంబాడీలు సాగు చేసుకుంటున్నాం 152 సర్వే నెంబర్లు గల అసైన్డ్ భూములకి పట్టాలు ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు కోరారు. 50 సంవత్సరాల నుండి లంబాడీలు అసైన్డ్ భూముల్ని సాగు చేసుకుంటున్నారని, ఈ భూములకి పట్టాలు లేక ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందటంలేదని , వెంటనే కలెక్టర్ స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోతు పంతు మాట్లాడుతూ... రావినూతల గ్రామపంచాయతీ పరిధిలో రెండు తండాలు ఉన్నాయని ,ఆ తండాల్లో రోడ్లు సరిగ్గా లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షం వస్తే బయటికి వచ్చే పరిస్థితి లేదని, వెంటనే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని డిమాండ్ కోరారు. అదేవిధంగా ముత్యాలమ్మ గుడి వైపు అధిక సంఖ్యలో రైతులు తమ భూములను సాగు చేసుకుంటున్నారని, వర్షం వస్తే బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కలెక్టర్ ను రావినూతల గిరిజన సంఘం నాయకులు కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ట్రైకార్ లోన్లు బోనకల్ మండలానికి తక్కువ యూనిట్లు కేటాయిస్తున్నారని దానితో గిరిజనులు ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందలేకపోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కాబట్టి గిరిజనులకు ట్రైకార్ లోన్లు ఎక్కువ యూనిట్లు కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ సర్పంచ్ భూక్యా జాలు, రావినూతల గిరిజన సంఘం గ్రామ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు , పదో వార్డ్ నెంబర్ ధరావత్ కృష్ణ ,తండా నాయక్ భానోత్ మాన్యా నాయక్ , గిరిజన సంఘం నాయకులు రావూరి హుస్సేన్ , భానోత్ సరిరాములు, భానోత్ సాదు, భానోత్ స్వామి , ధరావత్ జగన్ , సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకాయ రసం బలే చల్లనైన రసం

**శీతల పానీయాలు తాగవద్దు అనారోగ్యాలకు గురికావద్దు.**



**తల్లాడ,మార్చి 30( ప్రజా ప్రతిభ):**

ఎండలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వివిధ రకాల శీతల పానీయాలపై ఆసక్తి చూపుతూ ఉంటారు, శీతల పానీయాలు అంటేనే వివిధ రకాల ఎంజైములతో తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు, ఈ శీతల పానీయాల వలన ప్రజల ఆరోగ్యాలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది , ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ పెరుగుతున్న ఎవరు కూడా తమ తమ ప్రాణాలపై శ్రద్ధ చూపించలేకపోతున్నారు. ప్రస్తుతం తల్లాడ మండలంలో ప్రధాన రహదారులపై సుమారుగా 15 నుండి 20 నిమ్మరసాల బండ్లు అవతారమిత్తాయి, ఈ నిమ్మరసాని విషయానికి వస్తే ఆరోగ్యానికి ఎటువంటి హానికరం వేయకుండా ఎండ తీవ్రత నుండి శరీరాలను సంరక్షించుకోవడానికి నిమ్మరసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిమ్మరసం తయారు చేయాలి అంటే నిమ్మకాయ, పంచదార, చల్లని నీరు, ఐసు ముక్కలతో ఒక గ్లాసు కేవలం 20 రూపాయలకే అమ్మకాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలందరూ శీతల పానీయాలపై మొగ్గుచూపుకుండా చల్లనైన నిమ్మరసం తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సినదిగా, డాక్టర్లు, ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్సనురద్దు చేయాలి

**జీవోప్రతులు దగ్ధం చేసిన**

**టి యు సి ఐ.**




**తల్లాడ, మార్చి 30( ప్రజా ప్రతిభ):**

మేడే కార్మికులు తమ రక్తం చిందించి సాధించుకున్న కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం ఒక కాలం పొటుతో రద్దు చేసిందని టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అన్నారు. టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తల్లాడ పట్టణంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్స్ జీవో ప్రతుల్ని దగ్ధం చేయడం జరిగింది,
అనంతరం యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా పాల్గొని మాట్లాడుతూ, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక రకాల చట్టాలను ఒక కలం పోటుతోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసింది ఈ చట్టాలను రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయను అని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలో భాగస్వాములు కావాలని వారి కోరినారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు జి కృష్ణ, సత్యనారాయణ, బాలు కృష్ణ, నరేష్, రమణ, రాఘవ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, తదితరు పాల్గొన్నారుద

# తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా హెల్త్ క్యాంప్

**తల్లాడ,మార్చి 30( ప్రజా ప్రతిభ):**



ఈనెల 31న మంగళవారం తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రత్యూష తెలిపారు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరవుతారని, పలు సమస్యలు, గైనకాలజీసమస్యలు, కీళ్ల నొప్పులు, చిన్నపిల్లల చికిత్స, సాధారణ వ్యాధులు, కంటి సమస్యలు, టీవీ లక్షణాల పరిశీలన, ఉచిత రక్త పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేస్తామని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

# దశదినకర్మలో పాల్గొన్న తాటి

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 30, (ప్రజా ప్రతిభ):**



అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామంలో ఈనాడు రిపోర్టర్ కోమటి మాధవ్ తండ్రి కోమటి రంగారావు దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలిత, కట్ట శివ, మాజీ సర్పంచ్ రమేష్, యదాల వెంకన్న, గాదె లింగయ్య, చల్లా భాస్కర్, ఇనుపనూరి రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, జంగిలి వెంకటరత్నం, వీరబోయిన మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తత

**పోలీసులు నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం తోపులాట**

**సిపిఐ నేతలను పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**సింగరేణి సిరిని దోచుకుంటున్న కేంద్ర రాష్ట్ర పాలకులు**

**రూ.50వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి**

**కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం**

**ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరైంది కాదు**

**కాంట్రాక్టు కార్మికులకుహైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయండి**

**డిపెండెంట్ల ఉద్యోగాల విషయంలో కాలయాపన చేస్తే ప్రతిఘటన తప్పదు**

**డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె సైరన్ మోగిస్తాం**

**సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ**








**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):**

సింగరేణి పరిరక్షణ కార్మికుల సమస్యల పరిస్కారం కోరుతూ వర్కర్స్ యూనియన్ సోమవారం చేపట్టిన సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది కార్మికులు యూనియన్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హెడ్డాఫీసు చేరుకొని ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి ధర్నా చేశారు. పార్లు దండాలతో విన్నూత రీతీలో నిరసన వ్యక్తం చేశారు. మూడు గంటలపాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు అడ్డుకోవడంతో నేతలకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం తోపులాట చోటుచేసుకోవడంతో హెడ్డాఫీసు ఏరియా ఉద్రిక్తంగా మారింది. దీంతో సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతోపాటు యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితరులను పోలీసులు 1 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనకు ముందు కార్మికులనుద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలనీ ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యం సంస్థ మనుగడకే ముప్పు అని, ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సిరిని దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల కష్టంతో మనగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ కార్మికులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని ఇందులో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణం అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే రాబోయే రోజుల్లో మరిన్ని గట్టి పోరాటాలు నిర్వహిస్తామని అవసరమైతే సింగరేణి కార్యాలయాలను స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటుతామని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా పరీక్షలు జరపాలని, 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సింగరేణి ఏరియాలో కాంగ్రెస్కు ఓట్లు పడ్డాయి అంటే అది కేవలం సింగరేణి కార్మికుల వల్లే అనీ కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కార్మికుల నెత్తిన చెయ్యి పెడుతుందని మండిపడ్డారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ప్రకటించటం దుర్మార్గమని కార్మిక సంక్షేమం కోసం ఆలోచన చేయాల్సిన పాలకులు లేనిపోని మాటలతో కార్మికులను మనస్థాపానికి గురి చేయటం మంచిది కాదని హితవు పలికారు. కొత్త గనులు ఏర్పాటు చేసే క్రమంలో ప్రైవేటు పెత్తనానికి స్వస్తి చెప్పి సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తిని చేయాలని పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, వీరభద్రం, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, జి.వీరాస్వామి, ఎస్ వి రమణమూర్తి, వి.మల్లికార్జున్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**అరెస్టు చేసిన ఆశ వర్కర్లను వెంటనే విడుదల చేయాలి**

**ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలి**

**ఆశా వర్కర్ల మదిర డివిజన్ కార్యదర్శి రావణ సరోజిని**

**బోనకల్, మార్చి 30(ప్రజా ప్రతిభ):**



ఆశా వర్కర్ల ను అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ఆశా వర్కర్ల మధిర డివిజన్ కార్యదర్శి రావణ సరోజిని అన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించారు. తమ సమస్యల పై చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను సోమవారం అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారు. ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఆశా వర్కర్లను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆశా వర్కర్లు యూనియన్ మధిర డివిజన్ కార్యదర్శి రావణ సరోజినీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని, ఆశా వర్కర్లు ఎన్నికల సమయంలో డ్యూటీలు నిర్వహించడం జరిగిందని , ఆ అమౌంట్ కూడా రాలేదని దీనితో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, మా సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మరీదు లీలా కుమారి, గద్దె తులసి ,గంగుల విజయలక్ష్మి , కొంగర వెంకటరమణ, కుక్కల నారాయణమ్మ ,విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):

ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

### ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు..

కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ అశ్వరావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5.00 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ ఆర్ఎస్ఆర్ సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు. తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్ సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు విద్యుత్ మంజూరు అయినప్పటికీ మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు. తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ, తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని పీజీ(ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు.కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్ గత ఎనిమిదేళ్లుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు. నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు.పినపాక, ఏడుళ్ల బయ్యారం, జానంపేటటి.కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు రంజాన్ బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల విషయంలో నిర్లక్ష్యం చూపొద్దు

## నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):

జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల స్థితిగతులు అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని పరామర్శించి అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సమర్థవంతమైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ స్వప్న టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వైద్య రంగంలో చారిత్రాత్మక ముందడుగు

- ఏజెన్సీ ఆసుపత్రుల్లో ఆధునిక స్కానింగ్ సేవలు -- గిరిజన గర్భిణీలకు వరం
- అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో కిరణ చిత్రణ నిపుణుల నియామకం
- గర్భ శిశు అవయవాల విశ్లేషణ పరీక్షలు అందుబాటులోకి
- తల్లి--శిశు ఆరోగ్య భద్రతకు బలమైన పునాది
- దూర ప్రయాణాలకు ముగింపు -- స్థానికంగానే నాణ్యమైన సేవలు

భద్రాచలం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్య రంగం చారిత్రాత్మక ముందడుగు వేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో కిరణ చిత్రణ (రేడియాలజీ) నిపుణులను నియమించి, గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని సమగ్రంగా పరిశీలించే ఆధునిక స్కానింగ్ పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో జిల్లా వైద్య సేవలు మరో మెట్టుపైకి చేరాయి.దూర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన తల్లి--శిశు వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అధికారులు చేపట్టిన చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యుల నియామకంతో ప్రసవాలు, శస్త్రచికిత్సలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు గణనీయంగా పెరిగాయి.భద్రాచలం, ఎల్లందు, పాల్వంచ, మణుగూరు ప్రాంతాల్లో ఈ సేవలు ముందుగానే అందుబాటులో ఉండగా, అశ్వారావుపేట, చర్ల ప్రాంతాల్లో నిపుణుల కొరత ఉండేది. గత అధికారుల కృషితో అవసరమైన యంత్రాలు సమకూరగా, ప్రస్తుత అధికారుల చొరవతో నిపుణులను నియమించి ఆ లోటును పూర్తిగా భర్తీ చేశారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నిపుణులను నియమించడం సవాల్ అయినప్పటికీ, జిల్లా యంత్రాంగం పట్టుదలతో ఆ అడ్డంకులను అధిగమించి, ఇప్పుడు ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం.ఇప్పటివరకు ఈ పరీక్షల కోసం గర్భిణీలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం స్థానికంగానే సేవలు అందుబాటులో ఉండడంతో సమయం, ఖర్చు ఆదా అవుతోంది. గర్భంలోని శిశువు అవయవాల పెరుగుదలను ముందుగానే పరిశీలించి, పుట్టుకలో వచ్చే లోపాలను గుర్తించే అవకాశం లభిస్తోంది.దీంతో తల్లి--శిశు ఆరోగ్యం మరింత భద్రంగా మారుతుండగా, గిరిజన మరియు పేద గర్భిణీలకు ఇది నిజమైన వరంగా మారింది. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు.



## రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

### నవ శకం ఫౌండర్ మేకల రమేష్




మధిర, మార్చి 30 (ప్రజా ప్రతిభ):

మధిర మండల కేంద్రంలో నవ శకం మండల అధ్యక్షుడు కూరపాటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నవ శకం ఫౌండర్ మేకల రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వచ్చే నెల 14వ తారీఖున ఒక గొప్ప వేడుక ఉందని, దళితుల ఆత్మీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, బాబు జగజీవన్ రావ్ జయంతి ఉత్సవాలు ఉన్నాయని నియోజకవర్గం పరిధిలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్క పౌరుడు గుర్తుపెట్టుకోవాలని భారతదేశంలో అనగారిన కులాలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించి విద్యా ఆరోగ్య పై రిజర్వేషన్లపై పోరాటం చేసిన యోధుడు డా.బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అగ్రకులాల పేదలకు కూడా రాజ్యాంగం రాసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సురేష్, ఏర్పుల పవన్ కళ్యాణ్, పగిడిపల్లి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### ప్రధానంగా రోడ్లు డ్రైనేజీల సమస్యను పరిష్కరించండి

### మేయర్ మూడు గణేష్ కి కార్పొరేటర్ మల్లెల సప్న కుమారి రవిచంద్ర విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):



కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 37వ డివిజన్ లో ఎంతో కాలంగా పేరుకు పోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 37వ డివిజన్ కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి రవిచంద్ర సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ గణేష్ కు వినతి పత్రాన్ని అందించారు. గతంలో పాల్వంచ మున్సిపాలిటీ పాలకవర్గం నకు ఎన్నికలు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోయాయని వివరించారు. తన డివిజన్ పరిధిలో 27 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైన్స్ తప్ప ఈ మధ్య కాలంలో డ్రైన్ల నిర్మాణం జరగలేదన్నారు. ఈ డ్రైనేజీల సమస్య డివిజన్ మొత్తానికి ఉందన్నారు. ప్రధానంగా ఇండ్ల మధ్యలో నుండి ఒక కాలువ పోతుందన్నారు. ఆ కాలువ 700 మీటర్లు పొడవు 4 నుండి 5 మీటర్ల వెడల్పుతో 5 అడుగుల లోతుతో ప్రవహిస్తూ ఉంటుందని చెప్పారు. ఈ కాలువ నిర్మాణం చెయ్యకపోవడంతో అక్కడ చెత్త చెదారం వెయ్యడం ఆ చెత్త తీయక నీళ్లు పారక దుర్గంధం వెదజల్లుతుందన్నారు. దోమలు ఈగలు విపరీతంగా వుండి అక్కడ జీవించడమే కష్టంగా ఉందని పేర్కొన్నారు. వర్షా కాలం వస్తే ఆ కాలువలోని నీళ్ళు పొంగిపోయి ఇండ్ల లోకి నీళ్లు రావడం జరుగుతుందని వివరించారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా కిన్నెరసాని రోడ్ నుండి హైస్కూల్ రోడ్ వరకు మసీద్ పక్కన రోడ్ పూర్తిగా ధ్వంసం అయి ఉందని పేర్కొన్నారు. దీంతో ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. దెబ్బతిన్న కాలువలు రోడ్లు కల్వర్ట్స్ నిర్మాణానికి కావాల్సిన నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాల్సిందిగా మేయర్ గణేష్ కు కార్పొరేటర్ మల్లెల స్వప్న కుమారి రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

## వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో

### భాగంగా కార్యక్రమం నిర్వహణ...

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా ఏసిపి సారంగపాణి...

### వైరా మండల సర్పంచులు.. వైరా కౌన్సిలర్లతో ప్రమాదాలపై అవగాహన సదస్సు...

### మీ గ్రామాల్లో వార్డుల్లో ప్రమాదాలపై ప్రజలకుఅవగాహన కల్పించండి

వైరా మార్చి 30( ప్రజా ప్రతిభ )

వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు కౌన్సిలర్లకు అవగాహన కల్పిస్తూ మీ గ్రామంలో ప్రజలకు మీ వార్డులో ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ప్రమాదాల భారి నుంచి తప్పించాలని తెలియజేశారు అలాగే వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ వైరా మండల పరిధిలో ఎక్కువగా ప్రమాదాలకు నిలయాలు ఉన్నచోట జాగ్రత్త వహించాలని అవసరమైన చోట సైన్ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి తమ ప్రాణానికి రక్షణ కవచంగా దాన్ని వాడాలని తెలియజేశారు అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఎవరి ప్రాణానికి హాని జరిగిన ఆ కుటుంబం నష్టపోతుందని రోడ్డు ప్రమాదాల భారి నుండి బయటపడదామని తెలియజేశారు ముఖ్యంగా మన వైరా మండలం నుంచి వెళ్లే ఏ వాహనమైన ప్రమాదానికి గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే అని ఆ విధంగా ప్రమాదాలు ఎక్కడ ఎక్కువగా జరుగుతాయో ఆ ప్రదేశాన్నిగుర్తించి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైరా మండల సర్పంచులు వైరా కౌన్సిలర్లతోపాటు వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ వైరా ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం చేయాలి**

**వైరా ఏసిపి సాదుల సారంగపాణి**

**గ్రామంలో పూర్తిస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహిస్తాం**

**పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు**

**ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తాం**

**బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ**






**బోనకల్ , మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వైరా ఏసిపి సాదుల సారంగపాణి కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో తమ శక్తి మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా కృషి చేస్తామని పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు , గ్రామంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ అన్నారు. బోనకల్ పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాల పై ఎస్సై పొదిలి వెంకన్న అధ్యక్షతన అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వైరా ఏసిపి సాదుల సారంగపాణి, మధిర రూరల్ సీఐ దొంగరి మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎరైవ్ -- ఎలైవ్ నినాదం తో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 25 మంది మృతి చెందుతున్నారని, ఇందులో కేవలం యువకులు 18 మంది ఉంటున్నారన్నారు. నెలకు 350 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని తెలిపారు. గత ఏడాది బోనకల్ మండలంలో ఆరుగురు రోడ్డు ప్రమాదాల వలన మృతి చెందారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా నడపాలని, అదేవిధంగా ఎదుటివారు ఏ విధంగా వస్తున్నారో గమనించి ప్రయాణం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాల మీద ప్రయాణం చేసే వారందరూ తిరిగి ఇంటికి సుఖ సంతోషంగా రావాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యం అన్నారు. ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక నిబంధనలను అమలు చేస్తుందని, వీటిని పాటించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు వలన మృతి చెందిన కుటుంబాల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంటుందన్నారు.ఇటువంటి సంఘటనలు మనం ఎన్నో చూస్తూ వస్తున్నామన్నారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే ఆ కుటుంబం పరిస్థితి వీధిన పడవలసి వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కువమంది రోడ్డు ప్రమాదాల వల్లే మృతి చెందుతున్నారన్నారు. అందువల్లే వైరా సబ్ డివిజన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామానికి ప్రథమ, ద్వితీయ పౌరులు అన్నారు. గ్రామం వీరి చేతులనే ప్రధానంగా కేంద్రీకృతమై, నియంత్రణలో ఉంటుందని, అందువల్లనే సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ప్రత్యేకంగా ఈ అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి నట్లు తెలిపారు. గ్రామాలలో సర్పంచులే ఇటువంటి వాటిని నియంత్రణ చేయాలని సూచించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వాహనదారులను విడిపించాలని పోలీసులకు సర్పంచులు కోరవద్దని కోరారు. ఈ విధంగా విడిపించటం వలన వారిలో నిర్లక్ష్యం ఏర్పడుతుందన్నారు. ఈ నిర్లక్ష్యం చివరికి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కూడా పోవచ్చునన్నారు.ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయాలని సర్పంచులను కోరారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు, పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తమ గ్రామ పరిధిలో ప్రజలలో రోడ్డు భద్రత నియమాలపై పూర్తిస్థాయిలో అవగాహన సదస్సుల నిర్వహిస్తామని తెలిపారు. తమ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల మండల కేంద్రంలో గల ఆర్ఓబి బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మా గ్రామానికి చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని, నేటికీ ఆసుపత్రుల్లోనే వైద్య చికిత్స పొందుతున్నాడని తెలిపారు. పోలీస్ శాఖ సూచించిన విధంగా తాము అవసరమైన అన్ని చర్యలు గ్రామపంచాయతీ పరిధిలో తీసుకుంటామని తెలిపారు. చొప్పకట్ల పాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో కొంతమంది ఆగతాయిలో మద్యం సేవించి అక్కడే మద్యం సీసాలను పగలగొట్టి చిందరవందరగా పడేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. దీనివలన పాఠశాల ఆవరణ మొత్తం కలుషితం అవుతుందని తెలిపారు.

**బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ..**

బోనకల్ మండల కేంద్రంలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ముఖ్యంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో సినిమా హాల్ సెంటర్ వద్ద మూడు రోడ్లు కలిసే జంక్షన్ ఉండటంవల్ల ప్రమాదాలు జరిగే సూచనలు ఎక్కువగా ఉన్నాయని, ప్రతిరోజు దినదిన గండంగా వాహనాలు తిరిగే పరిస్థితి ఉన్నదని, అందువలన ప్రమాదాలు జరగకుండా రింగు ఏర్పాటుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఈ సందర్భంగా తెలియజేశారు.అదేవిధంగా తూటికుంట్ల సర్పంచ్ తుళ్లూరు లక్ష్మీనరసయ్య, గోవిందాపురం ఎల్ గ్రామ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, చొప్పకట్లపాలెం ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సమావేశంలో చింతకాని ఎస్ఐ వీరేందర్, రావినూతల, లక్ష్మీపురం, మోటమర్రి, రామాపురం, సర్పంచ్ లు భుక్యా బద్రు నాయక్, మర్రి సురేష్, మంద మంగమ్మ, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్

**మోరు శ్రీకాంత్ కు ఘణ సన్మానం...**

**సన్మానం నిర్వహించిన ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ బి సుశీల ఉపాధ్యాయులు ప్రసాద్ అంగన్వాడి స్కూల్ టీచర్ చింతపల్లి భాగ్యమ్మ....**





**వైరా మార్చి 30 ( ప్రజా ప్రతిభ)**

మున్సిపాలిటీ ఒకటో నెంబర్ కౌన్సిలర్ గా గెలిచినటువంటి మోరు శ్రీకాంత్ను ఆ వార్డులోని స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ప్రిన్సిపాల్ సుశీల మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఒకటో వార్డు ప్రజల నుంచి అవకాశం కల్పించి గెలిపించారని ఈ పదవికి ఒకటో వార్డు ప్రజలకు ఉపయోగకరంగా ఉండి వార్డులో సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు తీర్చాలని మంచి పనులు చేసి ఒకటవ వార్డుకి అభివృద్ధికి ముందుండాలని తెలియజేశారు అలాగే వార్డులో ఉన్న స్కూలు కూడా అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్లాలని అందరూ స్కూలుకు వచ్చి చదువుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దురిశెట్టి నరసింహారావు చింతపల్లి జయరాజు ముత్యాల కోటేశ్వరరావు దాసరి నాగరాజు గాజుల మహేష్ పుల్లూరి మహేష్ రాయపూడి కన్నయ్య కురిసెట్టి పద్మ సుగంధం పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆటోలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్..

**రిమాండ్‌కు తరలింపు**



**తిరుమలాయపాలెం, మార్చి 30 (ప్రజా ప్రతిభ)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సోమవారం ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సంత రోడ్డు వద్ద ఖమ్మం నుంచి మరిపెడ వైపు వెళ్తున్న ఒక ఆటోను ఆపి తనిఖీ చేయగా, అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను కిందకు దింపి ఆటోను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉన్న ఒక ప్యాకెట్ కనిపించగా, దాని గురించి అడిగితే వారు పొంతనలేని సమాధానాలు చెబుతూ పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి పేర్లు షేక్ సోహైల్, కట్టా వినయ్, మహ్మద్ ఖాజా మోహినుద్దీన్ అని, ముగ్గురూ ఖమ్మం పట్టణానికి చెందిన వారని వెల్లడించారు. ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి అధిక ధరకు విక్రయించేందుకు ఖమ్మం, తిరుమలాయపాలెం, మరిపెడ మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్న సమయంలో వారిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 1 కిలో 200 గ్రాముల ఎండు గంజాయి, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

## భద్రాచలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**చర్ల రోడ్డులో ట్రాఫిక్ తనిఖీలు ముమ్మరం హెల్మెట్ తప్పనిసరి**

**మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు**

**ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు**

**భద్రాచలం, మార్చి 30( ప్రజా ప్రతిభ):**



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో సోమవారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వాహన దారులను ఆపి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా అనే విషయాన్ని పరీక్షించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని, ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి కేసులలో నిందితుడిపై పీడీయాక్ట్ నమోదు

**బూర్గంపహాడ్, మార్చి 30, ప్రజా ప్రతిభ;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన షేక్.మున్వర్ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024,2025 సంవత్సరాలలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు,2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు, 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01)మ కేసు నమోదు చేయడం జరిగింది. చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఐదు కేసులలో షేక్.మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపై పిఐటి ఎన్డీపిఎస్ యాక్ట్ కొరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో సీఐ కె సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజిపి చారు సిన్హా ఐపిఎస్ ఫిబ్రవరి 16 వ తేదీన డిటెన్షన్ ఆర్డర్ (నిర్బంద ఉత్తర్వులు) ను జారీ చేయగా అదే నెల18 వి తేదీన డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్.మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది.ఈ నెల 17 వ తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్.మున్వర్ పై వచ్చిన నిర్భంద ఉత్తర్వులపై విచారణ జరిపిభౌతిక,సాంకేతిక ఆధారాలను పరిశీలించి, పీఐటి ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేశారు.సిఐ సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని,ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా,సరఫరా(రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలి

**-హామీలు అమలు చేయమంటే అరెస్టులు చేస్తారా**

**-ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల రాస్తారోకోలులి**

**-బూర్గంపహాడ్ లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించిన ఆశ వర్కర్లులి**

**బూర్గంపహాడ్, మార్చి 30, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రంలోరాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు 18 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి 28న హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించి వేలాది మంది ఆశా వర్కర్లను సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది ఈ అరెస్టులను ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు బూర్గంపాడు మండల కేంద్రంలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడారు... ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు చేయటం అన్యాయమని పేర్కొన్నారు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి ,మంత్రుల మీదనే పోలీసులు కేసులు నమోదు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది .ఎంత నిర్బంధాన్ని ప్రయోగించిన పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు ఆశా వర్కర్ల యూనియన్ పేర్కొన్నది ఓట్ల కోసం అధికారం కోసం హామీలు ఇచ్చి ఇప్పుడు విస్మరిస్తారని నాయకులు ప్రశ్నించారు పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్పష్టం చేశారు ఈ రాస్తారోకో
కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు తార, నాగమణి, కృష్ణవేణి, పద్మ ,విజయ, శ్రీలత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ కే అబిదా, బయ్యా రాము ,కెవిపిఎస్ రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పాటకి చావు లేదు ప్రజా ఉద్యమాలే లక్ష్యంగా

# మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రాన్ని సాధించింది. పాటే

**అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా 7వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి.**

**మహా సభలకు పాల్గొని ఉపన్యాసం ఇస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న**

**తిరుమలాయపాలెం మార్చి 30 (ప్రజా ప్రతిభ)**



తిరుమలాయపాలెం: నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం నుండి నేటి తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు పాటతో ప్రాణం పోసి ఉద్యమాన్ని బతికించినటువంటి చరిత్ర అరుణోదయ కళా రంగానికే ఉన్నది అని అసిస్టెంట్ ప్రొఫెసర్ మాగి వెంకన్న అన్నారు ఈరోజు తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలు జరిగాయి ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ నక్సల్బరి శ్రీకాకుళ సాయిద రైతాంగ పోరాటం వారసత్వంగా పునికిపుచ్చుకొని పాట ప్రయాణం చేసిందని సుబ్బారావు పాణిగ్రాయి జముడికా సంకనేసుకొని ప్రజలను చైతన్యం చేస్తూ ఒగ్గు కథలు బుర్రకథలు వీధి నాటకాలతో దొరల అహంకారాన్ని దెబ్బతీసే విధంగా పాటలతో బుర్రకథలతో సమాజాన్ని మేల్కొల్పి ఉద్యమాల్ని అనేక రకాలుగా రూపొందించిన దాంట్లో పాటే ప్రధాన పాత్ర పోషించిందని వారు అన్నారు 1974లో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (తాత) నేతృత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఏర్పడి నేటికీ 54 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ 54 సంవత్సరాల సుదీర్ఘ జీవితంలో ఎంతోమంది పాటకు పురుడు పోసి ఉద్యమాలను నిలబెట్టారని అందులో అరుణోదయ రామారావు, కానూరి వెంకటేశ్వరరావు, వై అన్వేషి మరెందరో తమ విలువైన ప్రాణాలను ఈ ఉద్యమానికిఅందించారని వారు అన్నారు. విప్లవోద్యమంలో అనేక ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పాటనే పునాదిగా చేసుకొని సాగిన ఉద్యమాలలో పాటను ముందుకు తీసుకువెళ్లారని వారు అన్నారు నేటి సమాజంలో కొనసాగుతున్న రుగ్మతలు నాటి సమాజంలో దొరలకు వ్యతిరేకంగా బండి వెనక బండి గట్టీ 16 బండ్లు కట్టి ఏ బండిలో పోతావు కొడకో నైజాం సర్కరోడాఅన్న పాట ప్రజలను రైతాంగాన్ని మేల్కొల్పిందని చైతన్యం చేసిందని అటువంటి పాటలు నేడు కనుమరుగైపోతున్న మాటను పాలకులు తమ ఆధిపత్యం లోకి తీసుకొని ప్రజలను చైతన్య పరిచే పాటలు కాకుండా పాలకులకు వత్తాసు పలికే విధంగా వేదికలను చేసుకొని నడుపుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ రాష్ట్ర నాయకురాలు పి లక్ష్మి జిల్లా నాయకులు వై ప్రకాష్ అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ కిషన్ పోలేప్పంగు నాగయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి అచ్చ ఉప్పలయ్య పోలపొంగ నాగయ్య మాగి విజయ్ గ్రామ కార్యదర్శి పాలవాయి నాగయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డి-8 ఉపకాల్వ పూర్తి చేయాలి: రైతుల డిమాండ్

**- ఆర్డీవోకి వినతి పత్రం అందజేత**



**గన్నేరువరం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో డి-8 ఉపకాల్వ పూర్తి చేయాలని మైలారం గ్రామ రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో మహేశ్వర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు, వెంటనే కాలువ నిర్మాణ పనులు పూర్తిచేసి సాగునీటిని అందించాలని కోరారు. రైతు తోట కోటేశ్వర్ మాట్లాడుతూ.... సర్వే నెంబర్ 312, 313 లలో 10 మీటర్ల దూరం కాలువ పనులు చేయక వదిలివేయడంతో 300 మంది రైతులకు, చివరి ఆయకట్టు వరకు వ్యవసాయానికి నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. “మమ్మల్ని పట్టించుకునే వారు లేరు. కాలువ పనులు పూర్తి చేయకపోతే, మేం ఏం చేయాలి?” అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ పనులు పూర్తయితే గ్రామంలో సాగు విస్తీర్ణం పెరిగి రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జక్కన్న, పెల్లి సత్తయ్య, వీరవేణి తిరుపతి, తోట పవన్ కుమార్, తోట పర్శయ్య, సుద్దాల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.ద

## సుబ్లేడు పిహెచ్సీకి 75 వసంతాలు

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**తిరుమలాయపాలెం, మార్చి 30 (ప్రజా ప్రతిభ)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వసుంధర నేతృత్వంలో మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, తండాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, షుగర్, బీపీ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. మహిళలకు ప్రత్యేకంగా గైనకాలజీ సేవలు కూడా అందుబాటులో ఉంచారు. ఆనాటి గవర్నర్ సతీమణి ఎల్లోడి కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడిన ఈ ఆసుపత్రికి 75 వసంతాలు పూర్తైన సందర్భంగా ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ వసుంధర తెలిపారు. ఖమ్మం పట్టణం నుండి వచ్చిన గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య, పీడియాట్రిక్ డాక్టర్ సీహెచ్ రాంబాబు, ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లిక్, డెంటల్ డాక్టర్ నరేష్, జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రశాంతి, కంటి వైద్యురాలు డాక్టర్ రవీనా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు తెలిపారు. మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంగభత్తుల స్వాతి, సుమన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్, బిఆర్ఎస్ నాయకులు వనవాసం నరసింహారెడ్డి, భూక్య రేఖ్యా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు.

## గన్నేరువరం ఏవో పై కలెక్టర్‌కి ఫిర్యాదు






**గన్నేరువరం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

గన్నేరువరం మండలంలోని పలు గ్రామాల రైతులు సోమవారం సుమారు 150 మంది రైతులతో కలిసి సంతకాలను సేకరణ చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఏవో, సమయపాలన పాటించకుండా రైతులకు అందుబాటులో ఉండడం లేదని, దీంతో తాము పంటలపై సూచనలు అందకుండా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లలలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఏవో వారానికి ఒకసారి కూడా కార్యాలయానికి రాదని, రైతుల బాధలు పాటించుకోవడంలేదని ఆరోపించారు. తమకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా కౌన్సిలర్ శ్రీలత క్రాంతి

**ప్రమాదానికి గురైన ఆకాష్ కుటుంబానికి ?21,000 ఆర్థిక సాయం**

**యువత, మిత్రుల సహకారంతో నగదు అందజేత.. హర్షం వ్యక్తం చేస్తున్న బోయినపేట వాసులు**

**మంథని ప్రతినిధి, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని మంథని మున్సిపాలిటీ 6వ వార్డు (బోయినపేట) కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి మరోసారి నిరూపించుకున్నారు. ఇటీవల ప్రమాదానికి గురై కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, కోలుకుని ఇంటికి తిరిగి వచ్చిన బోయినపేటకు చెందిన మూగ ఆకాష్‌ను సోమవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆకాష్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన మిత్రులు, బోయినపేట యువత సహకారంతో సేకరించిన ?21,000 నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ.. నిస్వార్థంగా సహాయం అందించిన అపెక్స్ హాస్పిటల్ డాక్టర్ భరత్ రెడ్డికి, అలాగే తమ పిలుపు అందుకోగానే స్పందించి ఆర్థిక సాయం అందించిన మిత్రులకు, బోయినపేట యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలోనూ వార్డులో ఎవరికి ఏ ఆపద వచ్చినా స్పందిస్తూ, తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీలత క్రాంతి దంపతులను బోయినపేట వాసులు అభినందిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబానికి కష్ట సుఖాల్లో తోడుగా నిలుస్తున్న ప్రజాప్రతినిధి దొరకడం సంతోషకరమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, యువత, బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## యశోద హాస్పిటల్‌లో

# చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ

**వైస్ ప్రెసిడెంట్ బాలరాజు ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్**

**రామగుండంరాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు**



**రామగుండం మార్చి 30 (ప్రజా ప్రతిభ)**

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బాలరాజు ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బాలరాజు అనారోగ్యంతో ఉండగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కి తన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యాన్ని కల్పించి హాస్పిటల్ మాట్లాడడం జరిగింది వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కౌశిక్ రెడ్డి ఇంటి పై కోడి గుడ్లు

# టమాటాల దాడి..దిష్టి బొమ్మ దగ్ధం

**హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో.**

**హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడులు.**

**అసెంబ్లీ సమావేశలలోదళిత శాసనసభ్యులు కడియం శ్రీహరి పైన మాట్లాడిన మాటలు.**

**వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి..లేదంటే నియోజకవర్గంలోతిరగనివ్వం.**

**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 30, ప్రజా ప్రతిభ:**

యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన కోడి గుడ్లు, టమాటాలతో దాడి చేసి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదలు చేసారు. అనంతరం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశలలో దళిత శాసనసభ్యులు కడియం శ్రీహరి పైన మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే హుజురాబాద్ నియోజకవర్గం లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఎమ్మెల్యే శాసనసభ సభ్యత్వం రద్దు అయ్యేవరకు మా యూత్ కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు. ఈకార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రవణ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్, శనిగరపు తరుణ్, చిట్యాల రేవంత్, మండల ఉప అధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణు వర్ధన్ ప్రధాన కార్యదర్శి, పంజాల రాజు గౌడ్, నాయకులు ఎండీ సాధిక్, జన్ను ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఇంటర్నేషనల్, పూలే అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



రాయికల్,మార్చి 30 (ప్రజా ప్రతిభ)

సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి లూసియాన యూనివర్సిటీ (అమెరికా) ఆధ్వర్యం లో గౌరవ డాక్టరేట్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు అలాగే పూలే ఇంటర్నేషనల్ అవార్డు మరియు ఇతర ఇంటర్నేషనల్ జనరల్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఎంపికైన అభ్యర్థులకు అవార్డులను ఏప్రిల్ 19 తేదిన (మహారాష్ట్ర) పూణేలో యూనివర్సిటీ అధికారులచే అందిస్తారని తెలిపారు. దరఖాస్తులు ఏప్రిల్ 10వ తేదీ వరకు స్వీకరించినట్లు తెలిపారు దరఖాస్తు చేసుకునేవారు 94913 22556 వాట్సాప్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## సిర్సపల్లిహుజురాబాద్ సరిహద్దులో డంప్ యార్డ్ నిర్మాణం వద్దు

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే నిర్ణయాలను అస్సలు సహించము.**

**ప్రజల ప్రాణాల మీద రాజీ లేదు..?డంప్ యార్డ్ నిర్మాణం అస్సలు ఒప్పుకోము.**

**హుజూరాబాద్ మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ గందె శ్రీనివాస్.**






హుజురాబాద్ ప్రతినిధి, మార్చ్ 30, ప్రజా ప్రతిభ:

సోమవారం రోజు జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో గందె శ్రీనివాస్ మూడో వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ, సిర్సపల్లి, హుజురాబాద్ సరిహద్దులో నిర్మిస్తున్న డంప్ యార్డ్‌ను తక్షణం నిలిపివేయాలని మొదటి కౌన్సిల్ సమావేశం లోనే మొదటి తీర్మానంగా ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ అందరూ ఏకగ్రీవంగా సహకరించి ఈ అంశాన్ని మొదటి తీర్మానంగా ఆమోదించడం జరిగింది. ఇది ప్రజాభిప్రాయానికి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా తీసుకున్న ఒక ముఖ్యమైన చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. హుజురాబాద్ ఈ ప్రాంత ప్రజల తరఫున ఈ తీర్మానానికి సహకరించిన చైర్మన్, వైస్ చైర్మన్ లకు, కౌన్సిలర్లందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ ప్రవేశం

**పురపాలక సంఘ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని-మనోజ్ రావు అధ్యక్షతన.**

**వైస్ చైర్మన్ గూడూరి అంజలి, పాలకవర్గ సభ్యులు, కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్.**




హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 30, ప్రజా ప్రతిభ:

సోమవారం రోజు హుజురాబాద్ పురపాలక సంఘ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని–మనోజ్ రావు అధ్యక్షతన జరిగిన 2026–2027 ఆర్థిక సం. బడ్జెట్ సమావేశం నందు పురపాలక సంఘ జూనియర్ అకౌంట్స్ అధికారి ఎస్.ఆరతి ఈ దిగువ తెలిపిన విధముగా హుజురాబాద్ పురపాలక సంఘం యొక్క వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగినది. మొదటి సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎజెండాగా మొత్తం(26) అంశములను ప్రవేశపెట్టగా మొత్తం(26) అంశములకు పాలకవర్గం వారు ఆమోదం తెలిపినారు. ఇట్టి కార్యక్రమము నందు పురపాలక సంఘ వైస్ చైర్మన్ గూడూరి అంజలి, పాలకవర్గ సభ్యులు, కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, టి.పి.ఎస్ అశ్విని గాంధీ, సీనియర్ సహాయకులు రమేష్, జూనియర్ అకౌంటెంట్ గోపాల్ రెడ్డి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ వినయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యూమన్ పాపిలోమా వైరస్.. వ్యాక్సిన్ ఉచితంగా అందజేత

**ముఖ్యమంత్రి ప్రస్తుతం ఎక్కువగా ఎదుర్కొంటున్న గర్భాశయ ముఖ్య క్యాన్సర్లు కేసులుకోసం.**

**చెల్పూర్ గ్రామలో పిఎస్ హాస్పిటల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో.**

**గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి-రఘు చేతుల మీదగా హెచ్పీవీ వ్యాక్సిన్ ఇనాగ్రేషన్.**

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 30, ప్రజా ప్రతిభ:





తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం మనము ఎక్కువగా ఎదుర్కొంటున్న గర్భాశయ ముఖ్య క్యాన్సర్లు కేసులు ఎక్కువ అవ్వడంతో ప్రజలందరి కొరకై హ్యూమన్ పాపిలోమా వైరస్ సంబంధించిన వ్యాక్సిన్ ఉచితంగా అందజేయాలని ఆదేశించడంతో సోమవారం రోజు చెల్పూర్ గ్రామలో పిఎస్ హాస్పిటల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి–రఘు చేతుల మీదగా హెచ్పీవీ వ్యాక్సిన్ ఇనాగ్రేషన్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ, మన పిల్లల్లో ముఖ్యంగా 14 సంవత్సరాల అమ్మాయిలలో ఈ హెచ్ పివి వ్యాక్సిన్ వేయించడం ఎంతగానో అవసరమని ఈ వయసులో వేసుకుంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాల నుంచి రక్షణ కలుగుతుందని కొంతమంది వ్యాక్సిన్ కు భయపడుతు న్నారు కానీ ఇది పూర్తి సురక్షితమైన వ్యాక్సిన్ పరీక్షించబడిందని ఇలాంటి వ్యాక్సిన్లు ప్రధమంగా వేయించుకోవడం వల్ల తదుపరి వచ్చే తీవ్రమైన వ్యాధుల నుండి సురక్షించు కోవచ్చు, కాబట్టి మన గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు తీసుకునే చిన్న నిర్ణయంరేపటి పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుందని పూర్తి విశ్లేషణతో ప్రజలందరికీ అవగాహన తీసుకురావడం జరిగింది. ఈ వ్యాక్సిన్ని ప్రజలందరికీ అందజేయడం లో పూర్తి సహకారంఉండాలని సర్పంచ్ వైద్య సిబ్బందిని ఆశ వర్కర్ల తెలియజేస్తూ, పూర్తి సహకారం ప్రజలకు అందాలంటూ తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య భాగంగా డాక్టర్ తులసీదాస్, ఇతర వైద్య సిబ్బంది, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం అనురాధ మేడం, ఉప సర్పంచ్, పలు వార్డుసభ్యులు, తల్లిదండ్రులు, పిల్లలు పూర్తి ఉత్సాహంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మైతాపూర్ గన్నేగుట్ట కనక దుర్గమ్మ (ఇంద్ర కిలాద్రీ) ఆలయానికి దారి చూపండి

### ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం

రాయికల్, మార్చి 30 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మండలములోని మైతాపూర్ గ్రామంలో ఉన్న గిరిగుట్ట (గన్నే గుట్ట )పైన ఉన్న విజయవాడ లో యున్న ఇంద్రాకిలాద్రీ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయం మరో ఇంద్రాకిలాద్రీ కనకదుర్గాదేవి ఆలయం అని పిలుచుకునే ఈ ఆలయాన్ని కి గత శతాబ్ది నుండీ (వంద సంవత్సరాల నుండి) నేటివరకు మరియు ప్రభుత్వ నక్ష ప్రకారం రహదారి యున్నది ఆలయానికి మరియు అక్కడ యున్న పట్టా భూములు కలిగి యున్న రైతులు వారి వారి పంట పండించే పంటలకు పొలాలకు మరియు ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున వస్తూ,వెళ్ళుతుం టారు. ఇట్టి ఆలయము నకు రాజ్యసభ సభ్యులు దినకోండ దామోదరరావు వారి నిధుల నుంచి పదిహేను లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది.భక్తులు దుర్గమ్మ దర్శనం చేసుకోవడం కొరకు సిమెంట్ రహదారి సౌకర్యం కొరకు నిధులు మంజూరు చేశారు . ఇట్టి మంజూరైన నిధులతో సిమెంట్ రహదారి పనులను ప్రారంభించుకొని పనులు నడుస్తున్న సమయంలో పక్కనే ఉన్న భూమి పట్టాదారు లు ఆలయము నకు రహదారి లేదని రహదారి పోయరాదని అట్టి నడుస్తున్న రహదారి పనులను ఆపడం జరిగింది. మళ్ళీ మీరు ఇక్కడ సిమెంట్ రహదారి వేసినట్లు అయితే మీ పేర్లు కాగితం లో రాసి కుటుంబ సభ్యులదరం కలిసి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని మీరూ వచ్చి అక్కడ యున్న పట్టాలు కలిగి యున్న పట్టా దారులు ను పిలిచి మరియు నక్ష ప్రకారం వెంటనే మాకు హద్దులు చూపాలని పలు మార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక నాయకులు వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగా మల్లయ్య లు తెలిపారు.ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్య ను పరిష్కరించాలని సోమవారం జగిత్యాల లోని ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఆలయానికి వచ్చిన నిధులు వెనక్కి మళ్ళీ పోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.మరల ఆలయానికి అభివృద్ధికి నిధులు రావడానికి ఇబ్బందులు అవుతుందని పలుమార్లు జగిత్యాల జిల్లా సర్వేయర్ మరియు జగిత్యాల కోరుట్ల డివిజన్ ల సర్వేయర్ రాయికల్,కోరుట్ల సర్వేయర్ లు నామమాత్రం గా వచ్చి వెళ్లడం వల్ల ఏమీ ఉపయోగం లేదని విమర్శించారు.ఈ సమావేశంలో వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగా మల్లయ్య, భూపల్లి పరమేశ్వరు, తోగీటి నవీన్ కుమార్ స్థానిక నాయకులు అనుమల్ల సత్యనారాయణ,మాదిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశం

రాయికల్, మార్చి 30 (ప్రజా ప్రతిభ)

30–03–2026 సోమవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి,. రాయికల్ సంఘ ఆవరణలో పర్సన్ ఇంచార్జీ శ్రీ ఎ.సాయికుమార్ గౌడ్ గారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సంఘం యొక్క 01.04.2025 నుండి 11.03.2026 వరకు జమ ఖర్చుల వివరాలు, 2026– 27 సం.నికి అంచనా బడ్జెట్, ఆదాయ వ్యయాలు ఆమోదించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ సభ్యుల వాటాదనముపై 10 % డివిడెండ్ సభ్యుల ఖాతా కి జమ చేయడం జరిగింది అని చెప్పారు.యస్ ఎ ఓ డ యల్ టి అప్పులు ఉన్న రైతు సోదరులు సహజ మరణం చెందినచో వారికి దహన సంస్కారాల నిమిత్తం 6 మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10000/– లు చొప్పున మొత్తం 60000/– వారి వారసులకు ఇవ్వడం జరిగింది.( యఫ్ పి ఓ ) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ వాటాదారులకు (షేర్ సర్టిఫికెట్ ) షేర్ సర్టిఫికెట్లు పర్సన్ ఇంచార్జీ సాయికుమార్ గారు అందజేశారు.

నానో యూరియా , ఎరువులు, పురుగు మందులు పిచికారి ( స్ప్రై ) చేయడానికి సంఘం నుండి డ్రోన్ కొనుగోలు చేసిన చేసింది.సంఘ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రామక్రిష్ణ, పాక్స్ మాజీ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, పడిగెల రవీందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, సీఈఓ ఎ. రవికుమార్ మరియు సంఘ సిబ్బంది, సభ్య రైతులు తదితులు పాల్గొన్నారు.





## ఉగాది పురస్కారం అందుకున్న జూపక శివమణి

**హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణి.**

**తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్.**

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 30, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణికి ఉగాది జాతీయ పురస్కారం తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక కళా పరిషత్ సంస్థల వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ పత్రికా రంగంలో యువ జర్నలిస్టుగా సేవలను గుర్తించి ఉగాది జాతీయ పురస్కారం అవార్డుకు ఎంపిక చేసి కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో ముఖ్య అతిథిలు ప్రపంచ వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీత డా.వంగల శాంతి కృష్ణ చార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద, సామాజికవేత్త



మల్లికార్జున్, నటి గుంటుక రాధిక, న్యాయవాది ఏ.కిరణ్ కుమార్, కరీంనగర్ భూమి తెలుగు దినపత్రిక ఎడిటర్ బిడ్డల ప్రశాంత్, ప్రజాకవిడాక్టర్ నాగుల సత్యం గౌడ్, కవి రచయిత వైరాగ్యం ప్రభాకర్ ల చేతుల మీదుగా జూపాక శివమణికి శాలువాతో సత్కరించి ఉగాది జాతీయ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజిక వేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియాలో

# డబ్బులు డిపాజిట్ చేసిన...

**ఖాతాదారులకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వాలి**

**డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికీ ఎలాంటి నిబంధనలు (షరతులు) లేకుండా డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలి:కోడం రమణ..**





**వేములవాడ, ప్రతినిధి మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సహారా ఇండియా గ్రూప్ కంపెనీని నమ్మి వేలాదిమంది ప్రజలు డబ్బులు డిపాజిట్ చేశారు. గత మూడు సంవత్సరముల క్రితం సహారా ఇండియా గ్రూప్ అధినేత శుభ్రత రాయి మరణించడంతో కంపెనీ మూతపడింది డబ్బులు డిపాజిట్ చేసిన ఖాతాదారులకు డబ్బులు చెల్లించడం లేదు. కంపెనీ ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసుకొని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు (సి.ఆర్.సి.ఎస్) సహారా రిఫండ్ పోర్టల్ ద్వారా చిన్న మొత్తంలో పదివేల రూపాయల నుండి 50 వేల లోపు డిపాజిట్ చేసిన వారికి 2023 మార్చి 31 లోపు ఉన్న వారికి మాత్రమే నిబంధనలు పెట్టి డబ్బులు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేసిన వారికి డబ్బులు ఇవ్వడం లేదని తెలిపారు. డబ్బులు రావని తెలిసి మనోవేదన చెందిన,ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఖాతాదారులు అందరికీ ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని, ఈరోజు ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వానికి తెలిసి ప్రజలకు న్యాయం జరగాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కోడం రమణ, గోవిందు లక్ష్మణ్, మోసం శంకర్, సందుపట్ల పోచమల్లు, కోడం వేణు, బాధితులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి హనుమాన్ జంక్షన్

# మూలలో రోడ్‌కు అడ్డుగా ఫ్లెక్సీలు

**ఇల్లందకుంట మూలలో రోడ్ సూచికకు ఫ్లెక్సీలు తొలగించా లని ప్రజల డిమాండ్.**

**ఆర్ అండ్ బి రోడ్ సూచిక బోర్డు స్పష్టంగా కనిపించ కుండా అడ్డంగా ఫ్లెక్సీలు.**

**సూచిక బోర్డు కనిపించకుండా ఉండటంవల్ల వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు.**




**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 30, ప్రజా ప్రతిభ:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి– ఇల్లంతకుంట మూల వద్ద ఉన్న ఆర్ అండ్ బి రోడ్ సూచిక బోర్డు స్పష్టంగా కనిపించకుండా దానికిఅడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రయాణ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన సూచిక బోర్డు కనిపించకుండా ఉండటం వల్ల వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు దారి తెలియక గందరగోళానికిగురవుతున్నారని, ఇది ప్రమాదాలకు కూడా దారి తీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి భద్రతకు కీలకమైన సూచికలను ఈ విధంగా మూసివేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తూ, వెంటనే స్పందించి ఫ్లెక్సీలను తొలగించి రోడ్ సూచిక బోర్డు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకో వాలని కొత్తపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు.

# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్

**జిల్లాలోని కేజీబీవీలు, టి జి ఎం ఎస్ రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు 20 ఫ్రీజర్ల పంపిణీ..**

**వేములవాడ, ప్రతినిధి మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లాలోని 13 కేజీబీవీలు, 7 టి జి ఎం ఎస్ హాస్టల్ లకు, కలిపి 20 ఫ్రీజర్లు కలెక్టర్ గరీమ అగర్వాల్ ప్రత్యేక చొరవతో సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సోమవారం ఆయా విద్యాలయాల బాధ్యులకు కలెక్టర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తుందని వివరించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని విద్యాలయాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు గత చలికాలంలో విద్యార్థులకు వేడి నీళ్లు అందించేందుకు ఇప్పటికే గీజర్లు అందించామని గుర్తు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించేందుకు ఫ్రీజర్లు ఈరోజు ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు హాస్టల్లో బాధ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ఫ్రీజర్ల ద్వారా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, కూరగాయలు పాడైపోకుండా నిలువ చేసుకోవచ్చని పాలు, ఆకుకూరలు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలు స్వచ్ఛంగా అందించే అవకాశం ఉందని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో శుభ్రమైన ఆహార పదార్థాలు అందించడం వ్యర్థాల నివారణ వసతి గృహాలలో మెరుగైన జీవన వాతావరణం కల్పించడానికి ఇన్సీనరేటర్ వంట పాత్రలు కూడా గతంలో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జి సి డి ఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిపేట, దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనఖీ: జిల్లా కలెక్టర్.





**వేములవాడ, ప్రతినిధి మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డి పేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ.ఎం.ఆర్ .ఎస్) విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ స్టోర్ రూమ్ లో ఆహార సామాగ్రి కోడిగుడ్లు కూరగాయలు విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు తరగతి వసతి గదులను పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్ మటన్ కోడిగుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతుండగా కలెక్టర్ వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు విద్యార్థులు అందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్నా ఉద్యోగాలు ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆకాంక్షించారు.

## 14వ వార్డు అంగన్వాడి కేంద్రం

# 1లో పిల్లలకు అన్న ప్రసన కార్యక్రమం

**కౌన్సిలర్ తుమ్ మధు..**

**వేములవాడ, ప్రతినిధి మార్చి 30 (ప్రజా ప్రతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ 14 వ వార్డు అంగన్వాడి కేంద్రం 1 లో పిల్లలకు అన్నప్రసాన కార్యక్రమం కౌన్సిలర్ తుమ్ మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధూమ్ మధు మాట్లాడుతూ అంగన్వాడీల లక్ష్యం తల్లి బిడ్డల ఆరోగ్య సంక్షేమమే అని అంగన్వాడి కార్యకర్తలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషక ఆహార పదార్థాలు ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు టీకాలు ఆరోగ్యపరీక్షలు అందించడం ద్వారా మాత శిశు సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వీరు గృహ సందర్శనలు, పర్యవేక్షణ మరియు పోషకాహార లోపం తగ్గించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తారని గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు ఆరు ఏళ్లలోపు పిల్లలకు పౌష్టిక ఆహారం (సప్లమెంటరీ న్యూట్రిషన్) అందించడం 3-6 ఏళ్ల పిల్లలకు పాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధిస్తున్నారని టీకాలు వేయించడం బరువు, ఎత్తు కొలవడం ద్వారా పిల్లల ఎదుగుదలను పర్యవేక్షిస్తున్నారని అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గర్భిణీల, చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తారని, పోషక ఆహార పరిశుభ్రత మరియు ఆరోగ్య అలవాట్లపై మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తీవ్రమైన పోషక ఆహార లోపం ఉన్న పిల్లలకు లేదా అనారోగ్యంతో ఉన్న తల్లులకు ఆసుపత్రులకు పంపించే ఏర్పాట్లు చేస్తారని అంగన్వాడి కార్యకర్తల సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో శిశు మరణాల రేటును తగ్గించడానికి మరియు తల్లుల ఆరోగ్య సంరక్షణకు ఎంతో దోహద పడతాయని స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు లిక్కిడి మంజుల, వార్డు ఇన్చార్జి పరశురాం, ప్రధానోపాధ్యాయుడు వికృతి లక్ష్మీనారాయణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి ఉత్తమ సేవా అవార్డ్ పురస్కారం

**అందుకున్న స్వచ్ఛంద యువజన సంఘాల రాష్ట్ర నాయకులు గుండేటి రాజేశ్**

**9 వార్షికోత్సవ వేడుకల్లో ఉగాది జాతీయ అవార్డు కార్యక్రమం**

**రామగుండం మార్చి 30 (ప్రజా ప్రతిభ)**



గోదావరిఖని లో ఆర్ కె గార్డెన్ లో రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముక్య అతిధి గారి చేతుల మీదుగా జాతీయ స్థాయి ఉత్తమ సేవా అవార్డ్ పురస్కారం అందుకున్న స్వచ్ఛంద యువజన సంఘాల రాష్ట్ర నాయకులు గుండేటి రాజేశ్ తార ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సుంక రాజేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేశారు 9 వార్షికోత్సవ వేడుకల్లో ఉగాది జాతీయ అవార్డు కార్యక్రమంలో గత 29 సంవత్సల నుండి నాగార్జున యువ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు బాద్యత గా సేవా చేస్తున్న రాజేష్ ను జాతీయ ఉత్తమ సేవా అవార్డ్. ముందుగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ గుండేటి రాజేష్ చేస్తున్నా సేవలు గుర్తింపు గా ఈ అవార్డ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మున్ముందు మరిన్ని సేవలు అందించాలని కోరారు

# అసెంబ్లీలోనే రేషన్ బియ్యం భోజనం

**- ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**- పేదలకు అందిస్తున్న బియ్యం నాణ్యతపై ప్రత్యక్ష సందేశం**

**- మంత్రులు, సలహాదారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే**

**- ప్రభుత్వ పారదర్శకతకు కొత్త ఉదాహరణ**

**- రామగుండం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

హైదరాబాదులోని అసెంబ్లీ వేదికగా ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ప్రతీకగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా అందజేస్తున్న సన్నబియ్యం నాణ్యతపై విశ్వాసాన్ని వ్యక్తం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులతో కలిసి అదే రేషన్ బియ్యంతో సిద్ధం



చేసిన భోజనాన్ని అసెంబ్లీలోనే స్వీకరించారు. ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పారదర్శకత మరియు ప్రభుత్వ నిబద్ధతను ప్రత్యక్షంగా చూపించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వహించారు. పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ చర్య ద్వారా స్పష్టమవుతోంది. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది.

## కాలభైరవ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన



**పెన్ పహాడ్, మార్చి 30(ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయ ఆవరణలో ఆలయ అర్చక స్వామి ఇరువంటి మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వారి కుమారుడు ఇరువంటి విజయకృష్ణశర్మ దంపతులు విగ్రహ దాతలుగా అర్చకులు వంశీ వేదమంత్రోచ్చారణల నడుమ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళీకృష్ణ శర్మ మాట్లాడుతూ ఏప్రిల్ 18, 19, 20 వ తేదీలలో కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగినేని లక్ష్మీకాంతరావు, పేరాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మద్యపాన నిషేధం
## నిర్ణయాన్ని ప్రశంసించిన కలెక్టర్

### త్వరలో గ్రామాన్ని సందర్శిస్తానని హామీ



**పెన్ పహాడ్, మార్చి 30(ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు తీసుకున్న సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు నిర్ణయంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ ప్రశంసించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్ కలెక్టర్ ను కలిసి గ్రామస్తులందరూ తీసుకున్న సంపూర్ణ మద్యపానం నిషేధం నిర్ణయాన్ని తెలియజేసి అమలుకు సహకరించవలసిందిగా కోరగా గ్రామస్తుల నిర్ణయాన్ని అభినందిస్తూ ఈ నిర్ణయం పట్ల వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అదేవిధంగా నిషేధం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిందిగా సర్పంచ్ చేసిన విజ్ఞప్తికి త్వరలోనే గ్రామానికి స్వయంగా సందర్శిస్తానని, అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ 4వ వార్డు సభ్యుడు సూరపల్లి సైదులు, గ్రామ యువజన నాయకులు సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పట్టణ
## ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి

### అడిగిందే తడువుగా బోర్ వేయించిన సర్పంచ్
### పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

కొండమల్లేపల్లి పట్టణంలో వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తానని స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు 8 10 వార్డులలో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు వార్డు మెంబర్లు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు దీంతో స్పందించిన సర్పంచ్ సోమవారం బోరు వేయించి వార్డు ప్రజల మన్ననలు పొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు ప్రస్తుతం కృష్ణా జలాల సమస్య కూడా ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు పాలకవర్గంతో కలిసి ప్రతి వార్డును అభివృద్ధి చేస్తానన్నారు ఈ సందర్భంగా ఎనిమిది పది వార్డు సభ్యులు ప్రజలు సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ ఉపసర్పంచ్ కోడిదాల పద్మా వెంకటయ్య వార్డు సభ్యులు బిజిలి లింగం తదితరులు పాల్గొన్నారు

## టీఎస్ మెస క్యాలెండర్‌ను
## ఆవిష్కరించిన కలెక్టర్ చంద్రశేఖర్

**నల్గొండ ప్రతినిధి మార్చి 30 ప్రజా ప్రతిభ**



టీ ఎస్ మెస -2026 క్యాలెండర్ ను నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వారి కార్యాలయంలో సోమవారం మెస 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ రెవెన్యూ, వై. అశోక్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పూ.అ.భా. శ్రీదేవి, రాజస్వ మండలాధికారి, చండూర్ మరియు వై. శేఖర్ రెడ్డి, డిఆర్‌డిఓ టీ ఎస్ మేస జిల్లా అధ్యక్షులు డా ఏ.ఏ ఖాన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ మోయిజ్, ప్రొ . సయ్యద్ అలీ, జనరల్ సెక్రటరీ మహ్మద్ మహమూద్, అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వరుద్దీన్, యం. డి. అతీక్ అహ్మద్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. అఫ్జల్ బాబా, అబ్దుల్ హఫీజ్, ఎం.ఏ. గఫార్, ఎం.డి. నజీర్ అలీ, ఎం.డి. అన్వర్ పాషా, యం.డి. ఖాసీం , యండి . బషీర్, యస్.కె. హనీఫ్, యం.డి. శాకీర్ అలీ, పర్వీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వెల్లోడి మహిళా క్లబ్
# భవనం అక్రమణకు తగదు

### . 65 సంవత్సరాలనుండి మహిళలకు ఎన్నో సేవలు
### . స్వయం ఉపాధి, మహిళా అభివృద్ధి, పై కార్యక్రమాలు

**నల్గొండ ప్రతినిధి మార్చ్ 30 ప్రజా ప్రతిభ**

నల్గొండ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కలెక్టర్ బంగాళా ఎదురుగ ఉన్న వెలోడి మహిళ సమాజ్ భవనాన్ని మున్సిపాలిటీ ఆక్రమించుకోవడంపై వెల్లోడీ మహిళా నాయకులు సోమవారం ప్రజావాణి గ్రీవెన్స్ డే లో నల్గొండ జిల్లా కలెక్టర్ కు,వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గత 67 సంవత్సరాలుగా వెలోడీ భవనంలో మహిళలకు సంబంధించిన ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్వయం ఉపాధి మహిళల అభివృద్ధి అంశాలపై నిత్యం వెలోడీ పని చేసిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భవనం శిథిలావస్థలో ఉండటంతో కార్యక్రమాలు నిర్వహించడం లేదని అన్నారు. కనీస సౌకర్యాలు లేక ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని అన్నారు. ఇదే క్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అట్టి భవన ల్యాండ్ ను, ఆక్రమించుకొని బోర్డులు పాతుకోవడం జరిగిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, ఈ క్రమంలోని ఆక్రమణకు గురవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి న్యాయం చేయాలని అన్నారు. కలెక్టర్ నీ కలిసిన వారిలో, పుష్పగిరి శారద,జేల్లా డానియల్, బండారు పుష్ప, కంభంపాటి విజయలక్ష్మి, సింగం లక్ష్మి,జెల్ల ఇందిరా,యాస సరళ,చంద్రావతి తదితరులు ఉన్నారు.



## నల్గొండలో నేచర్ సిటీ వెంచర్ ప్రారంభం
# పాల్గొన్న ప్రముఖులు బుల్లితెర నటులు

### . స్మార్ట్ సిటీలో నల్లగొండ మరింత అభివృద్ధి
### . సరసమైన ధరలోనే ప్లాట్ల విక్రయం
### .ఎండి మహమ్మద్ బలిక్ అహ్మద్ వెల్లడి

**నల్గొండ ప్రతినిధి మార్చి 30 ప్రజా ప్రతిభ**

నల్గొండ పట్టణ కేంద్రం డీవీకే రోడ్ ఎం దుప్పలపల్లి రోడ్డులో ఆదివారం నేచర్ సిటీ వెంచర్ ఎండి బలిక్ అహ్మద్ ప్రారంభించి మాట్లాడారు. విలాసవంతమైన జీవనానికి సరికొత్త నిర్వచనం ఇవ్వనున్న ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్‌నల్గొండ, మార్చి 29, 2026 -- రియల్ ఎస్టేట్ రంగంలో తమ శ్రేష్ఠమైన వారసత్వాన్ని కొనసాగిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ బలీఖ్ అహ్మద్ నేతృత్వంలోని ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్‌తో కలిసి తమ సరికొత్త ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ అయిన 'నేచర్ సిటీ'ని అధికారికంగా ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటిస్తోందన్నారు . మాస్టర్-ప్లాన్‌తో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, పర్యావరణహితమైన ప్రశాంతత మరియు ఆధునిక విలాసాల సమ్మేళనాన్ని అందిస్తూ, ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన





మైలురాయిగా నిలుస్తుంది. నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, బండారు ప్రసాద్, వెంచర్ మేనేజింగ్ డైరెక్టర్లు వెంకన్న, సతీష్, మరియు బుల్లితెర నటులు బుల్లెట్ భాస్కర్,ఫైమా, నరేష్ పాల్గొని సందడి చేశారు.

# పౌర హక్కులపై అవగాహన

**నడిగూడెం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని రామపురం గ్రామంలో సోమవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల చివరి రోజు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, వాటి ప్రాముఖ్యత, సమాజంలో వాటి పాత్ర గురించి వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు, న్యాయం పొందే హక్కు వంటి అంశాలపై అవగాహన పెంపొందించేలా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ పౌర హక్కులను తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని సమర్థంగా వినియోగించుకోవడం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ నడుచుకోవాలని సూచించారు. హక్కులను దుర్వినియోగం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం వల్ల ప్రజల్లో చట్టాలపై స్పష్టత పెరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా



గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఇతర అధికారులు పాల్గొని పౌర హక్కులపై అవగాహన పొందారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
### ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ

**చౌటుప్పల్, మార్చి 30 (ప్రజా ప్రతిభ)**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ధర్మోజి గూడెం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నరసింహ అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడు తూ... గత ప్రభుత్వం హయాంలో గ్రామం లో అభివృద్ధి నిలిచిపోయిందని కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో గ్రామాల్లో అభివృద్ధి పుంజుకుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాన్ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామి రెడ్డి సంధ్య, ఐత రాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గుణగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ భక్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, గ్రామస్తులు ఊదరి లింగయ్య, దాసర్ల లింగయ్య, అఖిల అమర్నాథరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలి

- తీదేడు గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన

## - ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

## - తీదేడు గ్రామ సర్పంచ్

చింతపల్లి మార్చ్ 30:(ప్రజా ప్రతిభ )

మహిళాల సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణించాలని ఆమె అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆమె గుర్తు చేశారు.ఆడబిడ్డ పెళ్లికి సహాయం పుట్టిన బిడ్డ నుండి ఇంటికీ చేర్చేవరకు దేశంలో మహిళలకు ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో పథకాలు అమలయ్యని ఆమె అన్నారు.మహిళలూ తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు...నేలమీద నుండి అంతరిక్షంలోకి వెళ్ళేదాకా మహిళాలదే ఆధిపత్యం నడుస్తుందని ఆమె అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,గ్రామ పాలక వర్గం సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,సందె లక్ష్మయ్య,మర్ల యాదగిరి, శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మర్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,జూలురి శ్రీధర్,దాసరి తిరుపతయ్య,శివర్ల రాములు,వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల సత్తయ్య,గంటెల ఆంజనేయులు,సందె శంకర్,ఉడుత చిన్న వెంకటయ్య,పంబాల చెన్నయ్య, కొర్రెడ్డి వడ్డయ్య,సందె బిక్షం,కాటెపాక వెంకటయ్య,పి.ఆర్.టెన్నికల్ అసిస్టెంట్ మల్లేష్,పంచాయతీ కార్యదర్శి బాదిని అశోక్,పీల్డ్ అసిస్టెంట్ పంబాల చంద్రయ్య,వి.బి.కే లు గంటెల ఇందిరా,పంబాల అరుంధతి,సంఘబంధం అధ్యక్షురాలు ఆమనూరి మనీష కుమార్,తదితరులున్నారు.





# తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ

(టి వి ఏ ఈ జె ఏ సి) పిలుపు మేరకు చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు డిమాండ్ల సాధన కోసం డివిజన్ ఆఫీస్ ఆవరణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.

చౌటుప్పల్, మార్చి 30 (ప్రజా ప్రతిభ)




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఈ కార్యాలయం జాబ్ చైర్మన్ ఎస్ విజయ్ వారు కన్వీనర్ ఈ పవన్ కుమార్ వారు నాయకత్వం వహించగా, డివిజన్ ఆర్టిజన్ కార్మికులు భారీగా పాల్గొన్నారు. ప్రధాన డిమాండ్లు: ఆర్టిజన్ లందరికీ రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వర్తింపజేయాలి ఆర్టిజన్ లుగా గుర్తించబడని 136 మంది సొసైటీ ఉద్యోగులు వెంటనే ఆర్టిజన్ గా గుర్తించాలి ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న ప్రైవేట్ బిల్ కలెక్టర్లు, పీఏసీలు, కంప్యూటర్ ఆపరేటర్లు (పిఏఎలు), ఎస్ పి యం ఎల్ లో పనిచేస్తున్న కార్మికులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కార్మిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉద్దీతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖలోని అన్ని యూనియన్లు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి సంఘీభావం తెలిపినారు; 1104 యూనియన్ నుండి మీర్జా షకీల్ బిగ్ వారు, టి ఆర్ వి కే ఎస్ యూనియన్ నుండి వి వెంకన్న వారు, బీసీ అసోసియేషన్ నుండి జె. వెంకటేశం వారు ఎస్సీ/ఎస్టి అసోసియేషన్ తరపున బోయ మల్లేశం వారు, సత్యనారాయణ వారు, బిక్షపతి వారు, మైనారిటీ అసోసియేషన్ నుండి ఎండి జహంగీర్ వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ ఆర్టిజన్ లు వెంకటేశ్వర, మహేష్, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, అంజయ్య, ధనంజయ్, దేవేందర్, విజయ్, కృష్ణవేణి, అనిత చరిత్ర ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# హెచ్‌పివి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు నివారణ

## ముని్సపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

## హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## --మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు.

చండూరు, మార్చి 30( ప్రజా ప్రతిభ):

మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వీ వ్యాక్సిన్ కేంద్రాన్ని సోమవారం నాడు చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్‌కు వేల రూపాయలు ఖర్చవుతుండగా, ప్రభుత్వ ఆసుపత్రులలో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాస రాజు మాట్లాడుతూ, 14 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు ఫోటోకాపీని సమర్పించి, అన్ని పనిదినాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా బ్లెస్సి, సూపర్వైజర్ ఝాన్సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రజిని, మెహబూబి, మంగమ్మ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# దోసపహాడ్ గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం

పెన్ పహాడ్, మార్చి 30(ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గ్రామ ప్రజలకు సోమవారం పౌర హక్కులు, బాధ్యతలపై ఎస్సై గోపికృష్ణ విస్తృత అవగాహన కల్పించారు. గ్రామస్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తనకు కలిగిన హక్కులను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, వాటిని చట్టబద్ధంగా వినియోగించడం అంతే అవసరమని వివరించారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని, వాటిని కాపాడుకోవడం కూడా ప్రజల బాధ్యత అని తెలిపారు. సమాజంలో శాంతి, సమానత్వం, న్యాయం నెలకొనాలంటే ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని, హక్కులను దుర్వినియోగం చేయకుండా బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు. అవగాహన ఉన్న పౌరులు ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వలపట్ల సైదమ్మ లింగయ్య, పంచాయతీ కార్యదర్శి జానీ, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

## ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి

## కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై ఘటన



కొండమల్లేపల్లి మార్చి 30 (ప్రజా ప్రతిభ):

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై సాగర్ రోడ్డు కొండమల్లేపల్లి సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ పంపు వద్ద త్రిపురారం నుండి కొండమల్లేపల్లికి వస్తున్న మారుతి డిజైర్ టీ ఎస్ 07 ఎఫ్ యు 7315 నెంబర్ గల కారు అంగడిపేట నుండి కొండమల్లేపల్లికి వస్తున్న మారుపాకుల చెన్నకేశవులు గౌడ్ మార్గమధ్యంలో భారత్ పెట్రోల్ పంపు వద్ద ఆగి మాట్లాడుతుండగా వెనుక నుండి వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం వలన ద్విచక్ర వాహనదారుడు సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అజ్మాపురం గ్రామానికి చెందిన మారుపాకుల చెన్నకేశవులు గౌడ్ గా స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయగా మృతుడి భార్య ఇద్దరు కుమారులు సంఘటన స్థలానికి చేరుకొని విషాదంలో మునిగిపోయారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# ప్రయోగాత్మక పరిజ్ఞానం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదం

## ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి

## గడ్డి పల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు స్టైఫండ్, సర్టిఫికెట్ల పంపిణీ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):

ప్రయోగాత్మక పరిజ్ఞానం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తుందని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ వృత్తి విద్యలో భాగంగా అగ్రికల్చర్ రంగంలో పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ఆమె సోమవారం స్టైఫండ్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, వృత్తి విద్యలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని సంపాదించి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని పేర్కొన్నారు. అగ్రికల్చర్ రంగంలో పొందిన అనుభవం విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో సహాయపడుతుందని, స్వయం ఉపాధి దిశగా కూడా దోహదపడుతుందని వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో ఇలాంటి ప్రాయోగిక శిక్షణ ఎంతో అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ టి. శ్రీను, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులపై అక్రమ అరెస్టులు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు



నడిగూడెం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించడం లేదని, అలాగే ఆరు గ్యారెంటీల అమలు జరగడం లేదని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను సోమవారం ఉదయం మార్గమధ్యంలో నడిగూడెం పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ఎన్ని చేసినా ప్రజల తరఫున ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, మండల ఉద్యమ నాయకుడు యండి రఫీ, మండల మైనార్టీ నాయకుడు ఎస్కే జలీల్, బీఆర్ఎస్ నాయకులు శ్రీరాముల శేషు, పాలబోయిన నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్‌కు కూడా గత పాలకుల గతి తప్పదు: సీపీఎం హెచ్చరిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజా ప్రతిభ):**

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట పట్టణం నుండి కలెక్టరేట్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఎర్రటి ఎండలో పాదయాత్ర చేపట్టి అనంతరం కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి వచ్చిన పరిణామాలే కాంగ్రెస్‌కు కూడా తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలో కొనసాగించాలనీ, ఫోటో క్యాప్చర్ విధానం రద్దు చేసి మాస్టర్ రోల్ హాజరు అమలు చేయాలనీ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచాలని చూస్తోందని, రోజుకు రూ.600 కూలి, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, గ్యాస్ ధరలను తగ్గించాలని, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలనీ, అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు కేటాయించాలని , డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరమ్మతులు చేసి పంపిణీ చేయాలనీ డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సహాయం తగ్గించారని విమర్శించారు. పేదలకు ఇళ్లు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. గేట్లు ఎక్కి నిరసన తెలిపే ప్రయత్నం చేయగా, పోలీసులు -- సీపీఎం నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం సీపీఎం నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఆందోళనలు చేపడతామని సీపీఎం నేతలు హెచ్చరించారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, కందాల శంకర్ రెడ్డి, మేకన బోయిన శేఖర్, దండ వెంకటరెడ్డి, బుర్ర శ్రీనివాస్, కొప్పుల రజిత, ఎల్గూరి గోవింద్, పల్లె వెంకటరెడ్డి, షేక్ యాకుబ్, పాండు నాయక్, షేక్ సైదా, వట్టెపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు, విజయలక్ష్మి, సాయికుమార్, వజ్జ శ్రీనివాస్, సిరికొండ శ్రీను, పోసనబోయిన హుస్సేన్, అవిరే అప్పయ్య, గుంజ వెంకటేశ్వర్లు, ఇట్టమల్ల స్టాలిన్, మేరెడ్డి కృష్ణారెడ్డి, చెట్లంకి యాదగిరి, పిండిగా నాగమణి, జంపాల స్వరాజ్యం, మేకన బోయిన సైదమ్మ, షేక్ కతీ జాబి, సుందరయ్య, జహంగీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## కీర్తిశేషులు సుధాకర్ రెడ్డి రిటైర్మెంట్ డి ఈ దశదిన కర్మలో పాల్గొనే ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ మార్చి 30 ప్రతినిధి ( ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కేంద్రంలో కీర్తిశేషులు సుధాకర్ రెడ్డి డి ఈ రిటైర్మెంట్ ఆఫీసర్ ఆయన దశదినకర్మలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మీడియా ద్వారా ఆయన చేసిన పనులను ఎమ్మెల్యే కొనియాడినారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దినేష్ రెడ్డి దిలీప్ రెడ్డి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో తామైన ముద్ర వేస్తున్న... సహన సంస్థ....



**కొల్చారం, మార్చి 30(ప్రజాప్రతిభ):-**

కొల్చారం మండలం లోని కొంగోడ్ గ్రామం లో సహన సంస్థ జిల్లాలో బాలల హక్కుల పైన బాల్యవివాహాల పైన బాల కార్మికులు లేని గ్రామాలుగా, గ్రామాలలో అంతరించిపోతున్న కలలు భజన కోలాటం తబలా వీణా వాయించడం ఈ కళలు పిల్లలకు నేర్పించాలనే సంకల్పం సహన సంస్థ తీసుకుంది. అలాగే ప్రతి కుటుంబంలో మంచి జీవితం కొనసాగాలంటే ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు. ఆరోగ్యమే మహాభాగ్యం దీనికి మించిన సంపద లేదని గ్రామాలలో గ్రామసభ సమావేశాల్లో సహన సంస్థ తీసుకున్న అంశాల పట్ల ప్రజలకు అవేర్నెస్ కల్పించే కార్యక్రమాలు. మరియు ప్రభుత్వ రంగ సంస్థ కేంద్ర ప్రభుత్వ రంగం ప్రవేశపెడుతున్న పథకాల పట్ల అవేర్నెస్ కల్పిస్తున్న విషయాలు విదితమే అన్నారు. అందులో భాగంగా ఈరోజు సహన సంస్థ ఛైర్మెన్ సత్యనారాయణ గ్రామంలో మ్యాకల పోచయ్య అనే వ్యక్తికి కొంత కాలం క్రితం బైక్ యాక్సిడెంట్ లో కుడి కాలు విరిగిపోయి ఇంటి దగ్గరే ఉంటూ కాలు లేకుండా ఒకే ఒక కాలుతో కట్టే సహాయం తో నడుస్తున్న పోచయ్య ను సంస్థ ప్రతినిధి గమనించి మాట్లాడి వెంటనే మరోక జీవోదయ సంస్థ కో ఆర్డినేటర్ మంజుల ను కలిసి అతని పరిస్థితి వివరించగా కోఆర్డినేటర్ మంజుల సానుకూలంగా స్పందించి. ఎడమ కాలు పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాకల పోచయ్య మాట్లాడుతూ నాకు సహాయం అందించిన సహన సంస్థ ప్రతినిధులకు జీవోదయ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని సంస్థలను కలుపుకొని ముందుకు వెళ్తూ కొన్ని మావంతు గా ఎప్పుడు చిన్న చిన్న అవసరాలను ప్రజలకు అందించడం ముఖ్యాంశంగా సంస్థ తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బగాళ్ల స్వామి, వార్డ్ మెంబెర్ యాన్నారం యాదగిరి, మాజి వార్డ్ మెంబర్ స్వామి, దుర్గయ్య, వంజరి ఏగొండ, గణేష్, ఎడ్ల మల్లేశం దుర్గయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన

**దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.**



**మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజాప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )**

మెదక్ జిల్లా లోని జిల్లా కలెక్టర్ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 81 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య,డి. ఆర్.డి. ఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోకారం గ్రామం దగ్గర చింతపు బండ పైన

**శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ రథోత్సవంలో మంచినీళ్లు ఏర్పాటు చేసిన.**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కసిర బోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు.**

**వలిగొండ మార్చి 30 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న చింతపు బండ మీద శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శుక్రవారం రోజున గోకారం గ్రామ సర్పంచ్ నూతి రమేష్ దంపతుల సమక్షంలో నిర్వహించినారు. ఆదివారం సాయంత్రం స్వామి వారి రథోత్సవం ఉన్నందున ఎక్కువ సంఖ్యలో వచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కసిరబోయిన లింగ యాదవ్ కుటుంబ సభ్యులు కూల్ వాటర్ మంచినీళ్లు 100 క్యాన్లు ఏర్పాటు చేసి భక్తులకు సరఫరా చేసినారు.మీడియా ద్వారా జాలు కాలువ సర్పంచ్ సందీప్ గౌడ్, గోకారం సర్పంచ్ నూతి రమేష్ రాజు మీడియా ద్వారా మాట్లాడుతూ. గత నాలుగు సంవత్సరాల నుండి భక్తులకు మంచినీళ్లు వాటరు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమము అని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కసిరబోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులను అభినందించినారు. కసిరిబోయిన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి వలిగొండ మండల కేంద్రంలో అరూరు చౌరస్తాలో ప్రతి శీతాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయిస్తున్నానని, ఇక్కడ గత నాలుగు సంవత్సరాల నుండి భక్తులకు మంచినీళ్లు కూల్ వాటర్ ఏర్పాటు చేయిస్తున్నానని,మీడియా ద్వారా తెలిపినారు, ఈ కార్యక్రమంలో కసిరబోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి భగవంతుని ఆశీస్సులు తీసుకున్నారు.



# పాడిపశువు రైతులకు అందుబాటులో ఫీడ్ బజార్

**పశువుల దాన దుకాణం ప్రారంభం**

**వలిగొండ మార్చి 30 ప్రతినిధి ( ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆరూరు ఎక్స్ రోడ్డు ప్రక్కన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పశువుల దాన దుకాణం మరియు ఫీడ్ బజార్ హోల్ సేల్ రిటైల్ షాపు ప్రారంభోత్సవం జరిగింది మీడియా ద్వారా ఫీడ్ బజార్ మేనేజర్ షాప్ ఓనర్ మాస్కు నరసింహ అండాలు సేల్స్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు సిబ్బంది రాచర్ల వేణు మీడియాతో మాట్లాడుతూ.వలిగొండ మండల కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ షాపు ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ షాపులో మేకలకు గొర్రెలకు పశువులకు కోళ్లకు మందులు అందుబాటులో ఉండే ధరకు లభించునని.ఒక్కసారి వచ్చి షాపును సందర్శించి రైతులు అవగాహన తీసుకొని మా షాప్ లో ఉండే మందులు వాడాలని మీడియా ద్వారా మాట్లాడినారు. వచ్చిన ఫీడ్ బజార్ కంపెనీ యజమాన్యాన్ని శాలువాతో సన్మానించిన మాస్కు నరసింహ అండాలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాడి పశువు రైతులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న రైతులకు కంపెనీ తరఫున ఉచిత ఫీడుబజార్ కంపెనీ ఫీడు అందజేయడం జరిగింది.




## వలిగొండ గ్రంధాలయ శాఖకు ధార్మిక ఆధ్యాత్మిక శతకము పుస్తకాలు బహుకరించిన కవి రచయిత పారుపల్లి నరసింహ

**వలిగొండ మార్చి 30 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గ్రంధాలయశాఖ దగ్గర గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఆధ్వర్యంలో.వలిగొండ పట్టణానికి చెందిన రచయిత గాయకులు శ్రీ పారుపల్లి నరసింహ వారు రచించిన ధార్మిక, ఆధ్యాత్మిక, శతకములు కొన్ని పుస్తకాలు గ్రంధాలయ శాఖకు బహుమతిగా సర్పంచి కుంభం వెంకట పాపి రెడ్డి సమక్షంలో అందజేసినారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాల్గా మాధవి మండల నాయకులు కాసుల వెంకన్న బత్తిని లింగయ్య గ్రంథాలయం సిబ్బంది పిట్టల ఆంజనేయులు పాల్గొన్నారు. సర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ శ్రీ పారుపల్లి నరసింహ రచించిన ఆధ్యాత్మిక ధార్మిక శతకములు గ్రంధాలయానికి బహుకరించడం చాలా సంతోషంగా ఉన్నదని పద్మశ్రీ అవార్డు పొందిన పారుపల్లి నరసింహ ను అభినందిస్తూ మీడియా ద్వారా అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా రచయిత పారుపల్లి నరసింహ మీడియా ద్వారా జానపద గేయం పాడినారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు 2-4-2026 ,గురువారం రోజున మెదక్ ప్రైవేట్ ఐటిఐ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా లో. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ నందు పనిచేయుటకు అర్హతలు ఉన్నవారు హాజరు కావాలన్నారు.18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల వయసు గలవారు, బి ఫార్మసీ, డి ఫార్మసీ, ఏం ఫార్మసీ అర్హత, రూపాయలు 19,726 జీతంతో 25 ఫార్మసిస్ట్ ఉద్యోగాలు,18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి ,డి ఫార్మసీ ,బి ఫార్మసీ ,ఏం ఫార్మసీ అర్హత, రూపాయలు 16,947 జీతంతో 20 ట్రైనీ ఫార్మసిస్ట్ ఉద్యోగాలు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి 10, ఇంటర్ ,డిగ్రీ అర్హత కలిగిన రూపాయలు 16,383 జీతం తో 25 ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాలు 18 నుంచి 208 సంవత్సరాల వయస్సు ఉండి బి బి ఏ ,బి ఎస్ సి కెమిస్ట్రీ, న్యూట్రీషియన్, ఫుడ్ సైన్స్అర్హత కలిగి, రూపాయలు 18,640 జీతంతో 5 ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాలు 18 సంవత్సరాల వయసు నుండి 26 సంవత్సరాల మధ్య ఉండి,పదవ తరగతి ,ఇంటర్, డిగ్రీ రూపాయలు 12,500 జీతంతో 25 రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలు ఉన్నాయని అర్హత ,ఆసక్తిగల మెదక్ జిల్లాలో నిరుద్యోగ అభ్యర్థులు జాబ్ మేళాకు పూర్తి సమాచారంతో , అనుభవం ఉన్నవారు, ఫ్రెషర్స్ పాల్గొనవచ్చని సోమవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8247656356 నంబర్ను సంప్రదించాలన్నారు.

## 2027 జనగణన నిర్వహణపై

# ఎన్యుమ మరే టర్లు, సూపర్వైజర్స్‌కు శిక్షణ

## జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )





2027 జనగణన సి ఇ ఎన్ ఎస్ యు ఎస్ 2027 నిర్వహణకు సంబంధించి అధికారులు సమర్థంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఎనీమరేటర్లకు సూపర్వైజర్లకు జన గణన ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ఉంటుందని తెలిపారు. ఈ దశలో సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు సేకరిస్తారని స్పష్టం చేశారు. వాటిలో గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, కుటుంబాల ఆస్తుల సమాచారం నమోదు చేస్తారని అన్నారు. ఈ వివరాలు రెండో దశ జనగణనకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడతాయన్నారు. ఈ దశలో ఫీల్డ్ వర్క్‌తో పాటు 15 రోజుల స్వీయ నమోదు అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. రెండోదశలో జనాభా గణన ఉంటుందని, ఎన్యూమ రేటర్లు ప్రతి ఇంటి నుండి ప్రజల వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారన్నారు. ఇందులో జనాభా గణాంకాలు, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక వివరాలు, వలసలు, జననాల వివరాలు తదితర సమాచారం సేకరిస్తారని సూచించారు. ఫీల్డ్ వర్క్ అనంతరం 5 రోజుల రివిజన్ రౌండ్ నిర్వహించి వివరాలను ధృవీకరించాలని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సర్వేను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నందున అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లేకుండా సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సర్వే చేసి ఎఫిషియెన్సీ మరియు అక్యురసీతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఈఓ విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

## ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన

## అదనపు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్.

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ
(ఆకుల పెంటయ్య. వరిగుంతం )



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీకి నేరుగా వివరించారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో అదనపు ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.

# గంగాపూర్ చెరువు వద్ద ఘోర ప్రమాదం

## వెంటనే స్పందించిన

## ఎస్పీ క్షతగాత్రులకు సహాయం





మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా రామాయంపేట వెళ్లే మార్గంలో గంగాపూర్ చెరువు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డీసీఎం వాహనం, ఆటో ఢీకొనడంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు అయింది.సోమవారం నాడు ఆ రోడ్డు వెంటc వెళ్తున్న జిల్లా ఎస్ పి.ప్రమాదం జరిగిన వారిని దగ్గర ఉండి సేవలు అందిచడం అభినందని యం.అప్పటికే ఆ మార్గంలో వస్తున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. తన వెంట ఉన్న క్యూ ఆర్ టీ సిబ్బందిని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సిబ్బంది అక్బర్, హరీష్, యాదగిరి చాకచక్యంగా వ్యవహరించి క్షతగాత్రులను బయటకు తీసారు. అక్కడ ఒక్క స్ట్రెచర్ మాత్రమే ఉండగా, కాలు విరిగిన మహిళను కానిస్టేబుల్ యాదగిరి స్వయంగా చేతులపై ఎత్తుకుని అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని రోడ్డుపక్కకు జరిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్లియర్ చేశారు.త్వరగా స్పందించి సహాయక చర్యలు చేపట్టిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# వేసవి కాలంలో పరిశ్రమలలో అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

## ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక

## జిల్లాలో పటిష్టంగా అమలు కావాలి.

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.






మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు ను పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. జిల్లాస్థాయి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. వేసవి కాలంలో పరిశ్రమలు ఎటువంటి అగ్నిప్రమాదాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కర్మాగార శాఖ అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో అమలు కావాలని మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కర్మగారా అధికారులు పాల్గొన్నారు.

# రంగంపేట రైతు వేదికలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు.....

కొల్చారం, మార్చి30(ప్రజా ప్రతిభ):-




మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట్ రైతువేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (ట్రవీక్ ) జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త మరియు కే.రాహుల్ విశ్వకర్మ ఆధ్వర్యంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంట మార్పిడి (క్రాప్ రొటేషన్ ) అంటే ఒకే పొలంలో ప్రతి ఏటా లేదా ప్రతి సీజన్‌లో ఒకే పంటను కాకుండా, వేర్వేరు రకాల పంటలను వరుస క్రమంలో పండించే విధానం. ఇది వ్యవసాయంలో నేల సారాన్ని పెంచడానికి మరియు తెగుళ్లను తగ్గించడానికి ఉపయోగించే సాంప్రదాయ పద్ధతి పంట మార్పిడి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు ప్రయోజనాలు ఏమనగా నేల సారాన్ని పెంచడం, ఒకే రకమైన పంటను మళ్లీ మళ్లీ వేస్తే నేలలోని పోషకాలు తగ్గిపోతాయి. పంట మార్పిడి వల్ల నేల సారవంతమవుతుంది, దిగుబడి పెరుగుతుంది మరియు నత్రజని స్థిరీకరణ అనగా మొక్కజొన్న వంటి పంటలు వేసిన తర్వాత, పప్పుధాన్యాల (పెసర, మినుము, వేరుశనగ) పంటలను వేయడం ద్వారా నేలలోని నత్రజని (నైట్రోజెన్ ) తిరిగి సమకూరుతుంది. తెగుళ్ళ, కీటకాల నియంత్రణ జరుగుతుంది.

# సీతారాం తాండలో విషాదం...

## - చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి....



కొల్చారం మార్చి 30 (ప్రజా ప్రతిభ ):-

మెదక జిల్లా కొల్చారం మండల పరిధిలోని సీతారాం తాండకు చెందిన శివరాం అనే ఒక వ్యక్తి చేపల వేటకు వెళ్లి మృతి చెందిన విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది.సీతారాం తాండకు చెందిన శివరాం అనే వ్యక్తి తన భార్యతో కలిసి సమీపంలోని రాయకుంటకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ సమయంలో భార్య ఒడ్డుపై ఉండగా, శివరాం కుంటలోకి దిగి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ నీటిలో జారి లోతులోకి వెళ్లి మునిగిపోయాడు.ఈ విషయం తెలుసుకున్న సీతారాం తండా నివాసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినా, ఫలితం లేకపోయింది. అప్పటికే అతను మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుని భార్య విస్లావత్ కమ్లి ఫిర్యాదు ఇవ్వగా తెలిసింది. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి ఏఎస్ఐ సుధాకర్, సిబ్బంది జోగయ్య, చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య విస్లావత్ కమ్లి ఫిర్యాదు మేరకు ఎస్సై హైమద్ మహిముద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామన్నారు.ఈ ఆకస్మిక ఘటనతో సీతారాం తాండలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

## డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీ గేరి







మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ )((వరిగుంతం ఆకుల పెంటయ్య )

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోలీకేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు.దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750--800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ , డీఎఫ్ఓ జో.జి జెడ్పి సీఈవో ఎల్లయ్య , , ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్ బాబు మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

## గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 30( ప్రజా ప్రతిభ )

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ముద్దుబిడ్డ గొప్ప వీరయ్య జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## ఆదివాసి ప్రజా సంఘాలు జేఏసీ మంగపేట మండల అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ

మంగపేట మార్చి 30(ప్రజా ప్రతిభ):

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు విలేకర్లతో ఆదివాసి ప్రజా సంఘాలు జేఏసీ మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతు 5త్ షెడ్యూల్డ్ ప్రాంతమైన మంగపేట మంగపేట మండలంలో ఆదివాసీ హక్కుల కోసం ఏజెన్సీ చట్టాల కోసం నిరంతరం పోరాడుతున్న మాన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య. ఆదివాసీ చట్టాలకు కొంతమంది ఆదివాసులు కొంతమంది గిరిజనేతర్లతో కలసిపోయి ఆదివాసీ చట్టాలకు విరుదంగా పనిచేస్తున్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడిన 1359 పస్లీ ఆదివాసీ గిరిజన చట్టాలు ప్రకారం గిరిజనేతర్లు నిషేధిపబడ్డారు, అలాంటి వారు ఆదివాసీ గిరిజనుల మీద పెత్తనం చేసుడు మానుకోవాలి. మాన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మీద లేని పోనీ నిందేలు వేస్తే ఊరుకునేది లేదు. గొప్ప వీరయ్య మా ఆదివాసీ గిరిజన చట్టాలా కొరకు గిరిజనుల పట్టా భూములకొరకు మాట్లాడుతున్నారు అని గిరిజనేతరులు మాట్లాడుడు సభాబు కాదు అంబెడ్కర్ అందరికి వాడు కానీ కొందరి వాడు కాదు కొంతమంది అంబేద్కర్ సంఘం అని చెప్పి కొంతమంది నాయకులు తెలిసి తెలియని మాటలు మాట్లాడుట మానుకోవాలి లేకుంటే వారికీ తగిన గుణపాఠం చెప్పుతాము భూమి లేకున్న పట్టాలు చేసుకున్నారు ఆ పట్టాల పేరుమీద బోర్లు శాంక్షన్ చేపించుకున్నారు అన్ని మాకు తెలుసు. గొప్ప వీరయ్య 1/59,1/70 షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనులకు ఉన్న చట్టాల గురించి మాట్లాడుతే గిరిజనేతర్లకు నచ్చట్టడం లేదు. మా హక్కులు మా చట్టాల గురించి మా గిరిజనుల గురించి మాకు జరిగిన అన్యాయాల గురించి తెలిసిన వ్యక్తి గొప్ప వీరయ్య ఒకరు . గిరిజనేతరులు కొంతమంది గొప్ప వీరయ్య ఉద్యోగం చేసుకుంటూ ఎల్ టి ఆర్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని కొంతమంది గిరిజనేతరులు అది నిజ నిజాలు ఏమిటో రుజువు చేయాలి అంటే"" అవినీతి నిరోధ శాఖ ""తరుపున రుజువు నీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించాలి. చెయ్యకపోతే వారికి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంది. కొమరం భీమ్ బిర్సముండా సమ్మక్క సారక్కల పోరాట ఫలితమే ఆదివాసి గిరిజన చట్టాలు అమలు అయినాయి. ఆ చట్టాల ప్రకారం మేము మాట్లాడుతున్నాం. గొప్ప వీరయ్య ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు తీసుకున్నాడు అని మాట్లాడుతున్నటువంటి కొంతమంది గిరిజనేతరులు చర్చకు రావాలి నిరూపించాలి. ఆదివాసి గిరిజనులు చర్చకు సిద్ధం. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల కోసం అప్పుడు పోరాడినటువంటి కుమురం భీం ఇప్పుడు ఆదివాసి గిరిజన చట్టాల కోసం గిరిజన హక్కుల కోసం పోరాడుతున్నటువంటి గొప్ప వీరయ్య మీద లేని పోనీ ఆరోపణలు వేస్తే ఒక్కొక్కరికి తగిన గుణపాఠం చెప్పడం. మా ఆదివాసీ ప్రజా సంఘాలు తరుపున హెచ్చరిక జారీ చేస్తున్నా.పత్రిక ప్రకటన



# అక్రమ అరెస్టులతో తుడుం దెబ్బ ఉద్యమాన్ని ఆపలేరు

## ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర

మంగపేట మార్చి 30(ప్రజా ప్రతిభ):



ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నల్లెబోయిన లక్ష్మణ్ దొర భద్రాద్రి జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లా లో గూడూరు వస్తున్నా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ గారు దారం రమేష్ ముక్తిరాజు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళ్తున్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తాయి.ఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి. అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం

ప్రజా ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా.......

పాకిస్తాన్ లో ఉన్నామా.........

-- లిలి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర. అధికార ప్రతి నిది.కోరెం మొగిలి. కార్యదర్శి బడిశా ఆదినారాయణ. వెంకటాపురం తుడుందెబ్బ అధ్యక్షులు తూర్స చంటి దొర. మారబోయిన గోవర్ధన్ తదితరులు పాలొగొన్నారు

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



వెంకటాపురం నూగురు మార్చి 30 ప్రజా ప్రతిభ

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయిన సందర్భంగా, సోమవారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. వెంకటాపురం మండలం పాత్రాపురంలో ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సతీ సమేతంగా హాజరై,రిబ్బన్ కట్ చేసి ఇంటి యజమానుల చేత గృహప్రవేశం చేయించారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆయన సతీమణి ముంతాజ్ చేతుల మీదుగా గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,పాత్రాపురం సర్పంచ్ బొగ్గుల పుష్ప, పార్టీ నాయకులు శ్రీరాముల రమేష్,గుండమల్ల కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రయాణ నియమ నిభందలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలి

## పి ఎస్ ఐ తిరుపతిరెడ్డి.

వెంకటాపురం నూగూరు మార్చి 30 ప్రజా ప్రతిభ



రోడ్డు ప్రయాణ భద్రతలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలని వెంకటాపురం పోలీస్ స్టేషన్ శిక్షణ ఎస్ఐ తిరుపతి రెడ్డి వాహనదారులను కోరారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఎరైవ్ ఎ ల్ వ్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంధన శకట చోధకులకు, వాహనదారులకు, రోడ్డు ప్రయాణ భద్రతాపరమైన అనేక అంశాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఓవర్ లోడ్ తో ప్రయాణికుల ను ఎక్కించుకో రాదని, వాహనానికి సంబంధించిన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా పరమైన జాగ్రత్తలు పాటిస్తూ,ఇంధన శకట వాహనదారులు, క్షేమంగా ఇంటికి చేరాలని, ఈ సందర్భంగా అనేక భద్రతతో కూడిన ప్రయాణం పై, అనేక అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజు, మరియు, సివిల్, మరియు సిఆర్పిఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు..

# అక్రమ అరెస్టులతో ఆదివాసుల ఉద్యమాన్ని ఆపలేరు

## మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు

మంగపేట మార్చి 30(ప్రజా ప్రతి):

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి ప్రజా సంఘాలు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి మహబూబాబాద్ జిల్లా లో గూడూరు వస్తున్నా క్రమంలోఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ దారం రమేష్ ముక్తిరాజు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళ్తున్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు ఆదివాసి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు



కలిగిస్తాయి.ఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి. అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం ప్రజా ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా పాకిస్తాన్ లో ఉన్నామా అంటున్న తాటి నాగరాజు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ అధికార ప్రతినిధి కోరెం మొగిలి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, సలహాదారులు చాద హరిబాబు,పున్నెం రాములు, జిల్లా కార్యదర్శి పెద్దల రాంబాబు, జిల్లా నాయకులు తాటి సునీల్, తుడుం దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు పున్నెం ప్రశాంత్, తుడుం దెబ్బ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ తోలేం రామకృష్ణ, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి

# జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

## కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




ములుగు జిల్లా బ్యూరో, మార్చి 30, (ప్రజా ప్రతిభ )

ప్రజలు గ్యాస్ సరఫరా పై ఎలాంటి అపోహలు పడవద్దని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.సోమవారం ములుగు లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలోని ఎల్ పి జి లక్ష్మీ హెచ్ పి గ్యాస్ గోదాం ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోదాం లో నిల్వ ఉన్న ఎల్పిజి హెచ్ పి గ్యాస్ సిలిండర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు స్టాక్ నిలువలు రిజిస్టర్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడిన ప్రజల నుంచి అధిక రుసుము వసూలు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ప్రజలు ఎలాంటి ఆందోళనలకు,అపోహలకు గురికావద్దని,గ్యాస్ కొరత ఉందంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని స్పష్టం చేశారు.సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పౌర సరఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ కన్వీనర్, సివిల్ సప్లై అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఏటూర్ నాగారం ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్.

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 30( ప్రజా ప్రతిభ )



ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.స్వీకరించారు. ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01,ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను



నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి ఓ డి లు, ఎంపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ

## ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు

## పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

## 500 మందికి సేవలు,

## 300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ

## ములుగు డీఎస్పీ కిషోర్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 30(ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా, పసర లో సోమవారం.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది.పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలుచేయించుకున్నారు.వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కారకానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ సార్. పసర సిఐ దయాకర్ సార్ ఎస్ ఐ తాజుద్దీన్ సార్ లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సి ఐ. దయాకర్. ఎస్ ఐ లు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పస్రా నార్లాపూర్ తాడువాయి పిఎస్ఐలు. ఆంజనేయులు. సతీష్.శరత్. సిబ్బంది.స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్. వైద్యులు కల్పన . శ్రీజ. వైద్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# వాజేడు మండలం లో ఎఫ్ ఎల్ ఎస్ సర్వే



వెంకటాపురం నూగూరు మార్చి 30 ప్రజా ప్రతిభ...

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థుల్లో, అభ్యాసన సామర్థ్యం పరీక్షించేందుకు ఈనెల 30 31న, ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని, ఎంపీ యుపిఎస్ జగన్నాధపురం మరియు ఎంపీపీఎస్ చెరుకూరు పాఠశాలల్లోసోమవారం మూడవ తరగతి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించడానికి, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ బృందం వచ్చి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది.
మూడవ తరగతి విద్యార్థులకు సామర్థ్యాలను పరీక్షిస్తున్న సమయంలో, ములుగు జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర్ల కృష్ణబాబు మరియు వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర్లు, పర్యవేక్షించారు. ఎఫ్ ఎల్ ఎస్ ఫీల్డ్ ఇన్వెస్టర్లుగా డిఈడీ విద్యార్థులు అయినా, వైష్ణవి మరియు అంజలి ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల కార్మిక నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

## - జిల్లాలో ప్రత్యేక బృందాల పర్యటన



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 30(ప్రజా ప్రతిభ )



మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయు), చైల్డ్ హెల్ప్ లైన్ (సి ఏచ్ ఏల్ ), ఉమెన్ హబ్ (ఉమెన్స్ హబ్ ) సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఈ రోజు కన్నయ్యగూడెం, ఏటూరునాగారం మరియు మంగపేట మండలాలలో విస్తృతంగా పర్యటించాయి.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య సిబ్బంది వ్యవసాయ క్షేత్రాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు నోటీసులు జారీ చేస్తూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో నియమించరాదని స్పష్టం చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా సుమారు 100 మంది రైతులకు నోటీసులు అందజేసి, బాలల హక్కులు, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థను కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.అదేవిధంగా, పిల్లలను విద్యలో కొనసాగించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు బాలల భద్రత, సంక్షేమం, విద్యా ప్రాముఖ్యతపై స్పష్టమైన సందేశం చేరింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బృందాలు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు బాలల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ చర్యలు బాల కార్మిక నిర్మూలనకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్‌లో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్

నిజామాబాద్ బ్యూరో మార్చ్ 30 (ప్రజా ప్రతిభ)



నిజామాబాద్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ప్రారంభించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు వీలుగా తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓ ప్రతినిధులు కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ప్రజావాణికి 106 ఫిర్యాదులు





**నిజామాబాద్ బ్యూరో మార్చ్ 30 (ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఏ.సీ.పీ మస్తాన్ అలీలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా




**సంగారెడ్డి, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

రోటరీ క్లబ్ సదాశివపేట ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా, డీజీ విసిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ రాంప్రసాద్ ముఖ్య అతిథిగా, మొయినాబాద్ లేక్ డిస్టిక్ అధ్యక్షులు ఓదెల రాజ శేఖర్, ఏజి రవీంద్ర ముంపల, మహీంద్రా అండ్ మహీంద్రా జహీరాబాద్ ప్లాంట్ ఇన్చార్జి అనిల్ మహేందర్ పాల్గొన్నారు. ఈ సంవత్సర కాలంలో రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, వ్యక్తిగత వికాస నిపుణులచే కాలేజీ విద్యార్థులకు జరిగిన మోటివేషనల్ క్యాంప్, ఈఎన్టి వైద్యులేచి జరిగిన స్క్రీనింగ్ క్యాంప్ మరియు ఇతర సేవా కార్యక్రమాల రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన జాబ్ మేళాలో 78 మంది అభ్యర్థులు హాజరు కాగా, 27 మంది అభ్యర్థులు ఉద్యోగాలకి ఎంపిక కాబడ్డారు. ఈ ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాంప్రసాద్ మరియు సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు, మొయినాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్, మహీంద్రా ప్లాంట్ ఇన్చార్జి అనిల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సదాశివపేట చేస్తున్న కార్యక్రమాలను గురించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ క్లబ్ రాబోవు కాలంలో సదాశివపేట పరిసర ప్రాంతాలకు అవసరమైన ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ కుమార్, కార్యదర్శి ఎలక్టెడ్ మఠం రాచన్న స్వామి, కోశాధికారి వేణు ముద్ర, ఉపాధ్యక్షులు చీల మల్లన్న, దిడ్డికే వినోద్, డాక్టర్ చంద్రశేఖర్, సుధీర్, డైరెక్టర్లు గడిల అన్నపూర్ణ, పురం రజనీ, పురం కృపాకర్, మా శెట్టి ప్రవీణ్, బచ్చు సత్యనారాయణ, చిలుకూరు నరేందర్, బలరాం రాజు, ముద్ర రాజకుమారి, తంగడపల్లి లక్ష్మణ్, ఎస్బి శరత్ మరియు మహీంద్రా కంపెనీ సంబంధించిన నిర్వాహకులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షోరూమ్ ప్రారంభం

**- పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**




**సంగారెడ్డి, మార్చి 30 (ప్రజా ప్రతిభ):**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రముఖ జ్యువెలరీ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నూతన షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచంలోనే ఆరవ అతిపెద్ద జ్యువెలరీ సంస్థగా గుర్తింపు పొందిన ఈ సంస్థ తన విస్తరణలో భాగంగా సంగారెడ్డిలో కొత్త స్టోర్ ను ప్రారంభించింది. ఈ షోరూమ్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. సంగారెడ్డిలో ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ యజమాన్యాన్ని అభినందిస్తూ, ప్రాంతీయ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజు గౌడ్, కౌన్సిలర్లు కొత్తపల్లి నాని, జలంధర్, జాఫర్, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, నక్క నాగరాజ్ గౌడ్, లాడేబాలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఇలా త్రిపాఠి







**నిజామాబాద్ బ్యూరో మార్చ్ 30(ప్రజా ప్రతిభ)**

నిజామాబాద్, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 02వ తేదీన గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్న గ్రామ సభలు, మున్సిపాలిటీలలో నిర్వహించనున్న వార్డు సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి అనంతరం అధికారులకు పలు అంశాలపై కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ముందస్తుగానే గ్రామ/వార్డు సభల వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 7.30 నుండి 10.30 గంటల లోపు సభలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా గ్రామ/వార్డు సభల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఇదిలాఉండగా, పదవ తరగతి పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లకు కలెక్టర్ సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాఫీగా జరిగేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శాంతినికేతన్ విద్యాలయ వార్షికోత్సవం

**- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి**







**సంగారెడ్డి, మార్చి 30(ప్రజా ప్రతిభ):**

సదాశివపేట పట్టణంలో ఆదివారం రాత్రి శాంతినికేతన్ విద్యాలయంలో 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు ఓగ్గ శ్రీనివాస్, ఈశ్వర మార్కండేయ మందిరం అధ్యక్షుడు వెంకన్న బాబు, వెంకటాపూర్ ఉప సర్పంచ్ మహేందర్, ఎంకేపల్లి వార్డ్ మెంబర్ అక్షయ్ కుమార్ లు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ శాంతినికేతన్ విద్యాలయం 28 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదినందుకు యాజమాన్యని అభినందిస్తూ అదేవిధంగా విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి అని అన్నారు. వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో దీటుగా బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్నాయి. స్టేటస్ కోసం మాత్రమే కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు అని సాధారణ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా శాంతినికేతన విద్యాలయం 49 మంది విద్యార్థులు ప్రారంభమై అని రంగాల్లో శాంతినికేతన్ విద్యార్థులు ఉత్తమ స్థానంలో ఉన్నారు అని అన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకరించిన పుర ప్రముఖులకు మరియు మోషకులకు శాంతినికేతన్ విద్యాలయం ఎప్పుడు రుణపడి ఉంటుందని ఇకముందు పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరవింద మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించేలా చక్కగా ప్రదర్శించడం జరిగిందన్నారు. ఇంత చక్కటి ప్రదర్శన కు కృషిచేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ పాఠశాల ఉపాధ్యాయులు పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి

**గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన**

**సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ**



**పటాన్చెరు, మార్చ్ 30(ప్రజా ప్రతిభ ):**

సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్ క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.

బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.ఱఅ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్ వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈ-మెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్పార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.



# ‘మైనింగ్’ ప్రజాభిప్రాయ సేకరణ అంతా తుస్సే..

- “డబ్బు”లతో నాయకుల ప్రసన్నం
- లంచాలతో అధికారుల అండదండ.
- ఎన్జీఓ సంస్థల బ్లాక్ మెయిలింగ్.
- బహుమతులతో మూగబోతున్న"ప్రశ్నించే గొంతులు"
- చోట నాయకులకు"ట్రాన్స్ పోర్ట్"కాంట్రాక్టులు.
- మద్యం మత్తులో"యువత".
- సర్కారు"ఖజానా"కు గండి.
- అందరికీ రక్షణ కల్పిస్తున్న “ఖాకి”.
- వంద తప్పులున్నా “నిరభ్యంతర పత్రం” ఖాయం.











అమీన్పూర్ ప్రతినిధి, మార్చ్ 30 (ప్రజా ప్రతిభ):

ఓ ప్రాంతంలో మైనింగ్ వ్యాపారం చేయాలనుకునే వ్యాపారులు మైనింగ్ శాఖలో అర్జీ పెట్టుకుంటే నిబంధనలకు అనుగుణంగా ఆ వ్యాపార సంస్థకు మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం క్వారీ నిమిత్తం ఎన్ని హెక్టార్లు కావాలో స్థలాన్ని నిర్దేశిస్తుంది. దానికి ప్రభుత్వ అనుమతితో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధిత శాఖ పత్రికా ప్రకటన, ప్రతిపాదిత గ్రామ సరిహద్దుల్లో గల ఏ సర్వే నెంబర్ లో క్వారీ నిమిత్తం స్థలం కేటాయిస్తారో దానికి సంబంధించిన ముందస్తు నోటీసు సమాచారాన్ని ప్రతిపాదిత గ్రామ పంచాయతీ కార్యాల యంలో నోటీసు జారీ చేసి ఆ గ్రామస్తులకు సమాచారం ఇస్తారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించి, ఆ కార్యక్రమాన్నీ అధికారికంగా వీడియో తీసి ఆ వీడియోను మైనింగ్ శాఖ ప్రధాన కార్యాలయం ఢిల్లీకి తరలిస్తారు. ఇది ఇక్కడ క్వారీలు ఏర్పాటు చేయడంలో జరిగే ప్రధాన తంతు. ఇందులో ఒకవేళ గ్రామస్తులకు ఆ క్వారీ ఆ గ్రామ పరిసరాలలో ఏర్పాటు చేయడం ఇష్టం లేకపోతే వ్యతిరేకించవచ్చు. ఆ సమాచారం ఆధారంగా సంబంధిత మైనింగ్ వ్యాపార సంస్థకు క్వారీ కేటాయించాలా.? రద్దు చేయాలా.? అనే విషయాన్ని నిర్ధారిస్తారు. అయితే ఇంతవరకు ఇది బాగున్నా మైనింగ్ వ్యాపారులు అసలు చక్రం ఇక్కడే తిప్పుతున్నట్లు తెలుస్తుంది.

మైనింగ్ వ్యాపారుల కను సైగల్లో.. భారీ కేడ్ల బంధనాల మధ్య ప్రజాభిప్రాయ సేకరణలా.?

ప్రజాభిప్రాయ సేకరణలకు ముందు రోజు క్వారీ ఏర్పాటు ప్రతిపాదిత గ్రామాలలో కొందరు ప్రజాప్రతినిధులు ప్రశ్నించే యువతకు ప్రలోభాపర్వం సాగించి ఉదయం జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి వ్యతిరేకత రాకుండా సదరు మైనింగ్ సంస్థల వ్యాపారులు ముందస్తు గా జాగ్రత్త పడుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. గతంలో, ఈ మధ్య జరిగిన కొన్ని ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు చేతులు మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు నాయకులు ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా వ్యతిరేకత తెలియజేసిన వారి అభిప్రాయం పై వరకు వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ఉదాహరణ ఈమధ్య జరిగిన కొన్ని ప్రజాభిప్రాయ సేకరణల్లో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు కార్యక్రమం ఏమిటి.? కేవలం ప్రజల అభిప్రాయం సేకరించడమే కదా. మరి ఇంత పెద్ద ఎత్తున పోలీసులను రంగ ప్రవేశం చేపించే ఉద్దేశం ఏమిటి.? అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇందులో మైనింగ్, కాలుష్యంత్రణ శాఖలకు సంబంధించిన కొందరు అవినీతి అధికారులు మైనింగ్ వ్యాపారులకు ఉచిత సలహాలు ఇస్తూ క్వారీ ఏర్పాటు ప్రతిపాదిత గ్రామాల్లో ఎవరెవరినీ ప్రసన్నం చేసుకోవాలో మైనింగ్ వ్యాపారులకు సమాచారం ఇచ్చి అవినీతికి ఆజ్యం పోస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకు ఉదాహరణ ఈమధ్య లక్దారం గ్రామంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కన్నీటి పర్యంతమైనా సదరు క్వారీ యదేచ్చగా అనుమతులు పొందడమే అందుకు నిదర్శనం.

**ఆ నేతకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు.**

గత కొన్ని రోజుల క్రితం మాదారం గ్రామం లో సుమారు 60 ఎకరాల్లో క్వారీ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఎన్జీవోలు తమ అభిప్రాయాలను సైతం పరిగణించాలంటూ ఆందోళన చేయడంతో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నుండి అర్ధాంతరంగా నిష్క్రమించిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఇదే క్వారీ అనుమతుల నిమిత్తం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించే ఒకరోజు ముందు ప్రతిపాదిత గ్రామ పరిధి లోని చాలామంది నాయకులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు, అంతే కాకుండా ఓ ప్రధాన పార్టీ నాయకుడికి సుమారు 50 లక్షలు ముట్టినట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇది ఈ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సదరు వ్యాపార సంస్థలు సాగిస్తున్న ప్రలోభాలపర్వం. ఇకనైనా క్వారీలకు అనుమతులు ఇచ్చే క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణల ప్రతిపాదిత ప్రాంతాల్లో నిష్పక్షపాతంగా ప్రజల అభీష్టం మేరకే సాగాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎంజిఐటిలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు



రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 30,(ప్రజా ప్రతిభ)

గండిపేటలోని మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి)లో ఐఐసి విభాగం ఆధ్వర్యంలో “ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీల నేపథ్యంలో ప్రస్తుత డిజిటల్ పరిస్థితుల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్కు చెందిన ‘సైబర్వాల్ నెట్ సీఈఓ ప్రసాద్ పాలెపు హాజరైయ్యారు. అంతర్జాతీయ ఐటీ రంగంలో 27 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన, “అన్లాక్ సైబర్ పొటెన్షియల్”అనే అంశంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈసదస్సులో ప్రధానంగా ప్రాక్టికల్ డెమోలైన సి.ఎస్.ఇ, ఐటి, ఇ.టి, మరియు ఇ.సి.ఇ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులకు సైబర్ సెక్యూరిటీ సాధనాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. ఈసందర్భంగా వ్యక్తిగత డేటాను ఎలా రక్షించుకోవాలి, సాఫ్ట్వేర్ రంగంలో సైబర్ సెక్యూరిటీ కెరీర్ అవకాశాలు మరియు ఉద్యోగ బాధ్యతలపై ఆయన వివరించారు. ప్యాకెట్ అనాలసిస్ కోసం వైర్ షార్క్, పాస్వర్డ్ బ్రూట్ ఫోర్సింగ్ కోసం హైడ్రా వంటి టూల్స్ను ఎలా ఉపయోగిస్తారో సాంకేతిక ప్రదర్శన ద్వారా చూపించారు. అలాగే ఎస్క్యూఎల్ ఎటాక్స్, ఫిషింగ్, ప్రిడిక్టబుల్ ఓటిపి ఎటాక్స్ వంటి సైబర్ దాడుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రయోజనం కోసం ఒక నెల ఉచిత కోర్సు మరియు బూట్ క్యాంప్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ సెక్యూరిటీ అనేది ప్రతి ఒక్కరికీ అత్యవసరమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఐటి-ఐఐసి టీమ్ సభ్యులు డాక్టర్ టి.వి. రాజినీకాంత్,సబిత మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డును తల్లిదండ్రులకు అంకితమిచ్చిన

**. అపర రామభక్తుడు రామకోటి రామరాజు**





గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 30 (ప్రజా ప్రతిభ):

భద్రాచల దేవస్థానం అపర రామభక్తుడిగా కీరించిన భక్తుడు రామకోటి రామరాజు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన గత 30యేండ్ల నుండి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన తెలుగు వెలుగు జాతీయ సంస్థ వారు జాతీయ ఉగాది పురస్కారం అందించింది. ఈ అవార్డు పొందడం నా అదృష్టం అని నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులకు ఈ జాతీయ అవార్డు అంకితం ఇస్తునానన్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ నేను ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలకు ఎదిగానంటే దానికి మూల కారణం నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులే అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన రామ నామాన్ని వదలకని ఉపదేశించిన నా మొదటి దైవాలు నా తల్లిదండ్రులే అన్నారు. అందుకే ఈ జాతీయ ఉగాది పురస్కారాన్ని తల్లిదంతులకు అంకితం ఇస్తున్నానన్నారు. తన కుటుంభం సభ్యులతో అవార్డు వచ్చిన సందర్భంగా ఆనందాన్ని పంచుకున్నారు. ప్రొద్దున లేవగానే నా తల్లిదండ్రులకు నమస్కరించి పనులు ప్రారంభిస్తానన్నారు. తల్లిదండ్రుల ఆశీస్సులు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నారు. కనిపించే ప్రత్యక్ష దైవాలు కన్న తల్లిదండ్రులే అన్నారు

# వైభవంగా మాదారం మల్లన్న జాతర

**ముఖ్యఅతిథులుగా పెండల మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డ్ సభ్యులు కుమ్మరి కుమార్**



అమీన్పూర్,మార్చి 30(ప్రజా ప్రతిభ ):

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున జాతర మహోత్సవానికి పెండల మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు కుమ్మరి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సభ్యులు వారిని ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వామివారి కృప కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీతారాం యాదవ్, టి నరసింహ ముదిరాజ్, దుర్గయ్య యాదవ్, ప్రభాకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, పాండు యాదవ్, లింగ, రామకృష్ణ, చందు, శీను, రాజు, యాదవ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో (143) ఫిర్యాదులు



మేడ్చల్ ప్రతినిధి , ఎర్ర శ్రీహరి, మార్చి 30 ( ప్రజా ప్రతిభ)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (143) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు సూర్యప్రభ సేవలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్, భీమిడి జైపాల్ రెడ్డి**

మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, మార్చి 30 (ప్రజా ప్రతిభ)

మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్పేట్ డివిజన్ దేవరయాంజాల్ గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సూర్యప్రభ సేవను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవోవీరేశంపర్యవేక్షణలో,దాతల సహకారంతో కార్యక్రమం నిర్వహించబడింది. అర్చకులు కందాళ సీతారామ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం స్వామివారిని సూర్యప్రభ వాహనంపై అలంకరించి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు హారతులు పట్టి,భజనలు చేస్తూ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,దేవస్థానం మాజీ ఛైర్మన్లు పేండం లక్ష్మినారాయణ,దాసరి గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,బీజేపీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి,మాజీ ధర్మకర్త ఎల్లెంకి భారతి,భక్తులు పేండం యాదగిరి,సింగం రామరావు,బర్ల అనంత రెడ్డి,బెంబడి జంగారెడ్డి,నాళ్ళచెరువు శంకరప్ప,మిర్యాలకర్ సాయి కుమార్,బర్ల నరేందర్ రెడ్డి,కౌడే కుమార్,బంగరిగళ్ళ నవీన్,మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## 6వ వార్డులో సిసి రోడ్ల పనులు చేపట్టిన సర్పంచ్ ఎలవర్తి దీపిక దశరథ్



**వికారాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ ):-**

ఉప సర్పంచ్ సాకలి శ్రీనివాస్ నారగూడ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో ప్రతి వార్డులో సీసీ రోడ్లకు పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. మాసనుల్ల పెంటయ్య ఇంటి నుండి భూచన్పల్లి వెంకటయ్య ఇంటి వరకు అక్కడి నుండి కెనరా బ్యాంక్ వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయని గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్ వేగవంతంగా పూర్తి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అదేవిధంగా భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని పేర్కొన్నారు గ్రామంలో మిగిలి ఉన్న 100 డ్రైనేజీలు కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ప్రభుత్వపరంగా వచ్చిన నిధులతో గ్రామంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ అన్నారు గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి దేవకుమార్ నాగిరెడ్డి అన్నమయ్య పరమయ్య, అనంత్ ఈశ్వర్ రాజు రత్నం జాంగిర్ శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుద

## పూలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తా

**గ్రామంలో సిసి రోడ్ల పనులు ముమ్మరంగా ప్రారంభించారు.**

**గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి మహేందర్ రెడ్డి.**





**వికారాబాద్ మర్చి 30 (ప్రజా ప్రతిభ):-**

నవాబుపేట్ మండల పరిధిలోని పూలపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కష్టపడి పని చేస్తామని గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి మహేందర్ రెడ్డి తెలిపారు గ్రామంలో. ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఎంపీ ఫన్ కింద 20 లక్షలు తో సీసీ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు అదేవిధంగా డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల నిధులు తో పనులు చేస్తున్నామని దానితోపాటు స్కూల్ కాంపౌండ్ వాల్ ఆరు లక్షల 30000 తో కాంపౌండ్ వాల్ వర్క్ మొదలుపెట్టామని గ్రామంలో బోర్లు మూడు సాంక్షన్ ఇవ్వడంతో ఐదు లక్షలతో వాటర్ బోర్లు పైపులైన్ వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ తెలిపారు గ్రామంలో అండర్ డ్రైనేజ్ వీధి దీపాలు అదేవిధంగా స్కూల్ ఆవరణంలోని శుభ్రతను ప్రతి వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు.మీనా అనంత్ రాములు గౌడ్, అనసూయ నారాయణరెడ్డి, ప్రశాంత్ గౌడ్, హరిజన్ కృష్ణ గౌడ్, హరిజన్ రాజు, గుడిసె శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ సత్యనారాయణ పది వేల ఆర్థిక సహాయం

**మద్దూరు మార్చి30, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం ముస్తాల ఎల్లవ్వ అనే మహిళా మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ మృతురాలికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మృతురాలి కుటుంబ సభ్యులను మద్దూరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తవుటి యాదగిరి,మాజీ వార్డు సభ్యులు ముస్తాల శ్రీనివాస్, తలారి కనకయ్య,ముత్యాల మహేందర్, కిష్టయ్య, ఎలిషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## వనస్థలిపురంలో ఇమ్మిట్రిక్స్ స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ ఘనంగా ప్రారంభోత్సవం

**విద్య,ఉద్యోగం,వ్యాపార వంటి వాటికి ఇమ్మిట్రిక్స్ అద్భుత సేవలందిస్తుంది**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**పేద విద్యార్థిని విద్యార్థులకు 10 లక్షలకే విదేశాల్లో విద్య మా యొక్క ముఖ్య ఉద్దేశం**

**ఇమ్మిట్రిక్స్ కన్సల్టెన్సీ ఎండి జయంత్ రెడ్డి**







**వనస్థలిపురం, మార్చి30(ప్రజా ప్రతిభ )**

వనస్థలిపురంలోని పనామా గోడౌన్స్ దగ్గరలో జీవన్ సాయి హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇమ్మిట్రిక్స్ స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై యజమాని జయంత్ రెడ్డి, నిర్వాహకులు నవీన్ తో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ..విదేశీ విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారికి, వ్యాపారాలు చేసుకునే వారికి ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అద్భుత సేవలందిస్తుందని కొనియాడారు. పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో విదేశాలకు వెళ్లే వెసులుబాటు కల్పించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు జయంత్ రెడ్డి నవీన్ లు మాట్లాడుతూ.. తమ ఇమ్మిట్రిక్స్ స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ 6వ బ్రాంచ్ ని వనస్థలిపురంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. విదేశాల్లో చదువు, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారు చాలా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలని ఎవరెవరినో నమ్మి వీసాల కోసం డబ్బులు వెచ్చించి మోసపోవద్దని తమ లాంటి గుర్తింపు ఉన్న కన్సల్టెన్సీలను మాత్రమే సంప్రదించాలని సూచించారు. బీటెక్ విద్యార్థులు వై యాక్సిస్ కన్సల్టెంట్ ద్వారా శిక్షణ పొందితే భవిష్యత్తులో ఎక్కడకు వెళ్లాలన్న దగ్గరుండి సహకరిస్తామని తెలిపారు. తమ కన్సల్టెన్సీ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు 10 లక్షలకే విదేశీ విద్యను అభ్యసించవచ్చుని అంతేకాకుండా విదేశాల్లో చదువుకునేటప్పుడు పార్ట్ టైం జాబ్, అకామిడేషన్ ని కూడా ఏర్పాటు చేస్తామని విదేశీ విద్యకు అవసరమైన లోని కూడా తామే సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు రమేష్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ బిజీలతో సతమతమవుతున్న వాహానదారులు

**చేతులు ఎత్తేసిన అధికారులు**

**పట్టించుకోని ఉన్నతాధికారులు**


**దళారులకు డబ్బులిచ్చిన వినియోగదారులకు తప్పని తిప్పలు**

**రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 30,(ప్రజా ప్రతిభ)**











అధికారుల అలసత్వం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిత్యం మణికొండలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి పలు సేవల కోసం వచ్చే వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదు. వారంలో ఒకటి రెండు రోజులు సర్వర్ డౌన్ లతో వివిధ సేవల కోసం ఇక్కడి కార్యాలయానికి వచ్చే వినియోగదారులు నరకం చవితి చేస్తున్నారు. అనునిత్యం సర్వర్ డౌన్ కారణంగా కార్యాలయంలో సర్వర్ ఎప్పుడు వస్తుందోనని అటు కార్యాలయ సిబ్బంది, వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. వివిధ రకాల సేవలు కోసం కార్యాలయానికి వచ్చే వినియోగదారులు ప్రధాన ఉద్యోగులు, వ్యాపారులు పనులన్నింటిని పక్కనపెట్టి కార్యాలయానికి వచ్చి పడిగాపులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వర్ కోసం అడిగాపులు గాసిన ఫలితం ఉండటం లేదని పలువురు వినియోగదారులు ఇక్కడి ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఇక్కడి కార్యాలయంలో ఉన్నతాధికారిగా వ్యవహరిస్తున్న రవాణా శాఖ అధికారి(డీటీసీ)గాని, అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగాని తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వినియోగదారులు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్కరోజు కాదని రెగ్యులర్ గా ఈ సర్వర్ బిజీలతో నిత్యం సతమతమవుతున్నమని, సర్వర్ సమస్య రాకుండా అధికారులు వెంటనే తమ చర్యలు చేపట్టాలని ఓ వినియోగదారుడు డిమాండ్ చేశారు. అధికారులుగాని, సిబ్బందిగాని తమకేమి పట్టనట్లు చేతులు ఎత్తేసినట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వివిధ రకాల సేవలు కోసం ఇక్కడి కార్యాలయానికి వచ్చే వినియోగదారులు సేవల కోసం దళారులకు డబ్బులిచ్చిన ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు తప్పడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా రవాణ శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఇక్కడి కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతి అక్రమాలకు, దళారులకు అడ్డుకట్ట వేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## గ్రామం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషి ఎంతో అవసరం

### గ్రామ ఉప సర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు

**వికారాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ ):-**

మండల పరిధిలోని ముబారక్ పూర్ లో పలు అభివృద్ధి పనులు జరగాలంటే ఊరి అభివృద్ధి పథంలో నడవాలి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలోనే అభివృద్ధి చెందుతుందని గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు పేర్కొన్నారు నీలగిరి వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ముబారక్ పూర్ లో సీసీ రోడ్లు గాని అండర్ డ్రైనేజీ గాని ఎల్ఈడి వీధి దీపాలు కానీ అదేవిధంగా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగాలన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు పనులు కనిపించాలంటే గుడిమరక్కపూర్ లో ఉన్న మార్కెట్లు అజిత్ నగర్ లో కి తీసుకువస్తే ఎందరో బీద కుటుంబాలకు పని కల్పించే వారమైతామని దాన్ని దృష్టిలో పెట్టుకొని మార్కెట్లు అజీజ్ నగర్ కు తీసుకురావాలని స్పీకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవించుకోవడం ఎంత గర్వకారణం అని అసెంబ్లీలో మాట్లాడడం జరగడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న సిసి రోడ్లు మరింత అభివృద్ధి చెంది ఎక్కువ నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాలంటే కాలే యాదయ్య ఎమ్మెల్యే తోనే సాధ్యమన్నారు త్వరలో ముబారక్ పూర్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఎక్కువ అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడతామని గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు పేర్కొన్నారు ఇప్పటికే గ్రామ అభివృద్ధికి చేవెళ్ల శాసనసభ్యులు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామానికి భారీ నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ సర్పంచ్ తో పాటు కార్యవర్గం పనిచేస్తాం అన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి తీసుకువెళ్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.





## 4,లేబర్ కోడ్స్ రూల్స్

# ప్రతులు దగ్ధం చేసిన టి యు సి ఐ

### తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు





**తొర్రూర్, రూరల్, మార్చి 30, (ప్రజా ప్రతిభ):**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను తొర్రూర్ బస్టాండ్ ఎదురుగా ఎదురుగా తగలబెట్టారు. అనంతరం టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను తెచ్చి ఏప్రిల్ ఒకటవ తారీకు అమలుకు పూనుకున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దనీ డిమాండ్ చేశారు. జరుగుతున్న శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానంచేయాలన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతన కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు లేబర్ కోడ్స్కార్మికులకు , తీవ్రమైన నష్టదాయకమనీ అన్నారు. 4, లేబర్ కోడ్ లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును లేకుండా చేస్తుందన్నారు.మహిళలను రాత్రి వేళలో పనిచేసుకునేందుకుఅవకాశం కలిపిస్తుందన్నారు. భవన నిర్మాణంలో ఎక్కువమంది మహిళాలే ఉన్నందున వారి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది.ఇన్ఫోసిస్ అధినేతనారాయణ లాంటి కార్పొరేట్ సంస్థ ఆధిపతులు72 నుంచి 90 గంటలు అంటే 12 నుంచి 14 గంటలపాటుపనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలు ఇస్తున్నారు.ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో పనిగంటలు పెరిగే ప్రమాదమున్నదని వారన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు.2020 లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను, రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తేవడాన్నీ దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ ఏరియా అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, కార్యదర్శి ఎండీ షరీఫ్ నాయకులు అర్వపల్లి వెంకన్న, మురళి, సోమ నర్సయ్య,యాకయ్య,వెంకన్న, వెంకన్న, యకమ్మ, లక్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

### - ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ

**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ న్యూస్:**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు.



ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## గ్రామసభల నిర్వహణకు

# సమగ్ర ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్

**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ న్యూస్:**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో దరఖాస్తుల

# పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్

**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ న్యూస్:**

ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు 3ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1న

# అయ్యప్ప స్వామి మహాపడిపూజ

**అయ్యప్ప స్వామి**
**ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త**



**చేర్యాల: మార్చి 30 ప్రజా ప్రతిభ**

అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 1న చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి భక్తమహాశయులు సతీ సమేతముగా పెద్ద ఎత్తున రావాలని పేర్కొన్నారు. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని అన్నారు. పడిపూజ కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్

# పోటీలకు ధూళిమిట్ట విద్యార్థి ఎంపిక




**మద్దూరు మార్చి30, ప్రజా ప్రతిభ/జాకబ్,**

ధూళిమిట్ట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి బి. విగ్నేష్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై పాఠశాలకే కాకుండా గ్రామానికి గర్వకారణంగా నిలిచాడనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు.

మార్చిలో మహబూబాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తరఫున పాల్గొన్న విగ్నేష్, తన ప్రతిభతో మూడో స్థానాన్ని సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాడు.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విగ్నేష్‌ను వ్యాయామ ఉపాధ్యాయులు వేగ్గలం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందినట్టు తెలిపారు.అతని విజయాన్ని పురస్కరించుకుని ధూళిమిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్మోహన్ రెడ్డి, తోర్నాల గ్రామ సర్పంచ్ చొప్పరి రాము,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సీనియర్ టీచర్ వెంకయ్య, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.విద్యార్థి సాధించిన ఈ ఘనత పట్ల ప్రజాప్రతినిధులు ,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 16 నుండి ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున విగ్నేష్ పాల్గొంటాడని తెలిపారు.

## శిక్షణ పూర్తి చేసి మర్యాదపూర్వకంగా

# ఎస్పీని కలిసిన పోలీస్ సిబ్బంది





**జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ న్యూస్:**

కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ మరియు ఏ ఆర్ ఎస్ ఐ నుండి ఆర్ఎస్ఐ శిక్షణలను విజయవంతంగా పూర్తి చేసుకుని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందిని అభినందిస్తూ, తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని తెలిపారు.

భవిష్యత్తులో మరింత కృషితో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# 4,లేబర్ కోడ్స్ రూల్స్ ప్రతులు దగ్ధం చేసిన టియుసిఐ

## తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు.

మహబూబాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ)

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కోర్టు ఎదురుగా తగలబెట్టారు. అనంతరం టియుసిఐరాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను తెచ్చి ఏప్రిల్ ఒకటవ తారీకు అమలుకు పూనుకున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దనీ డిమాండ్ చేశారు.జరుగుతున్న శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానంచేయాలన్నారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ వేతన కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు లేబర్ కోడ్స్కార్మికులకు , తీవ్రమైన నష్టదాయకమనీ అన్నారు. 4, లేబర్ కోడ్ లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కునులేకుండా చేస్తుందన్నారు.మహిళలను రాత్రి వేళలో పనిచేసుకునేందుకుఅవకాశం కలిపిస్తుందన్నారు.భవన నిర్మాణంలో ఎక్కువమంది మహిళాలే ఉన్నందున వారి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది.ఇన్ఫోసిస్ అధినేత నారాయణ లాంటి కార్పొరేట్ సంస్థ ఆధిపతులు72 నుంచి 90 గంటలు అంటే 12 నుంచి 14గంటల పాటుపనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలు ఇస్తున్నారు.ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో పనిగంటలు పెరిగే ప్రమాదమున్నదని వారన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమలుచేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు.2020 లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను, రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను




రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తేవడాన్నీ దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం జిల్లా నాయకులు శ్రీరాంపుల్లయ్య పూజలలచ్చయ్య నేరెళ్ల బలరాం వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం తో పాటు బోయిని ఉప్పలయ్య సూరన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## ఏప్రిల్ 1న బ్లాక్డేను విజయవంతం చేయండి.

## కార్మిక సంఘాల డిమాండ్.

మహబూబాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు హలవత్ లింగన్న బిల్లా కంటి సూరి లు పిలుపునిచ్చారు.
సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని పెరుమళ్ళ జగన్నాథం సిఐటియు కార్యాలయంలో ఐక్య కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు



.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న పూజారి లచ్చయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

మహబూబాబాద్ మార్చి 30( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ లోసోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు తొర్రూరు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ భోజనం డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టీలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని,అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టీలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ



ఇల్లు మంజూరు కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు.సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ అందనాల పాడు కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవట్లేవని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు జడ్పీ సీఈవో పురుషోత్తం అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి

## కుమ్మరి కుంట్ల

## నాగన్న జిల్లా ఉపాధ్యక్షులు

మహబూబాబాద్ మార్చి 30( ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు కంబాలపెల్లి పిహెచ్సి సెంటర్ ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని అమలు చేయకుండా రెండున్నర సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుంది ప్రతినెల ఒకటవ తారీఖు నాడు వేతనం ఇవ్వాలని పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని పని భారం తగ్గించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వ్యక్తిగత బీమా సౌకర్యం అర్హులైన ఆశలును ఏఎన్ఎంలుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మట్టి ఖర్చుల కింద లక్ష రూపాయలు ఇవ్వాలని ఆశలను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబ లో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని గత 15 రోజుల నుండి ఆశలు నిర్వహిస్తున్నారు తక్షణమే ఆశలకు తీపి కబురు చెప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కరుణ సునీత రజిని సరిత సుకన్య సావిత్రి రమ్య విజయ సులోచన సైదమ్మ పద్మ సరస్వతి యాకమ్మ యాక లక్ష్మి సునీత తదితరులు పాల్గొన్నారు.




## హెల్మెట్ ప్రాముఖ్యతపై కురవి

# పోలీసుల ప్రత్యేక ప్రచారం

## రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న అవగాహన కార్యక్రమం.



మహబూబాబాద్ /కురవి మార్చి 30 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కురవి పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, రోడ్డు నిబంధనలు పాటించడం వల్ల జరిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించేందుకు ఆటోకు మైక్ ఏర్పాటు చేసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రజలకు తెలియజేశారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కురవి మండలాన్ని రోడ్డు ప్రమాదాలు లేని సురక్షిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న కురవి పోలీసులు ఈ తరహా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసిస్తున్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు చూపుతున్న చొరవ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో ఎస్ఐ జయకుమార్ ఏఎస్ఐ వెంకన్న హెచ్సీ రేగ్య నాయక్ డబ్ల్యూపీసీ అనిత డబ్ల్యూపీసీ పుష్ప పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్

# అదాలత్‌లో 353 కేసుల రాజీ

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్



జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ న్యూస్:

జాతీయ మెగా లోక్-అదాలత్ కార్యక్రమంలో భాగంగా, భూపాలపల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన కేసులను పరిష్కరించడం జరిగింది.
మొత్తం 353 కేసులు ఈ కేసుల్లో ఇరు వర్గాలను సమన్వయం చేసి రాజీ కుదిర్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. ముఖ్యంగా, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం చేయడం లోక్-అదాలత్ ముఖ్య ఫలితంగా నిలిచింది. 24 సైబర్ క్రైమ్ కేసుల్లో రూ. 1,61,441/- మొత్తాన్ని బాధితుల ఖాతాల్లో జమ చేయుటకు సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపడం జరిగింది. ఇది బాధితులకు గొప్ప ఉపశమనంగా మారింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ,లోక్-అదాలత్ అనేది క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునే అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు. చిన్న చిన్న గొడవలు, వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల పాటు కొనసాగకుండా, ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. “రాజీ మార్గమే రాజమార్గం” అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు.ఈ లోక్-అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.లోక్-అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి, సామరస్యాలను నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# సదరం శిబిర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

## నూతన సదరం క్యాంపు

## కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 30 ప్రజా ప్రతిభ:

జిల్లాలోని దిగ్వాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి నూతన సదరం /యు డి ఐ డి కార్యాలయాన్ని జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... సదరం శిబిరాలకు వచ్చే దిగ్వాంగుల కోసం ఆసుపత్రిలో మెరుగైన సేవలను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సులభంగా సదరం/ యు డి ఐ డి సర్టిఫికెట్లను పొంది వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ,డిపిఎం రవి, సదరం ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
మంగళవారం
31 మార్చి 2026

## ఘనంగా ఎండి అబ్దుల్ రహమాన్ ఉద్యోగ విరమణ



తొర్రూర్, రూరల్, మార్చి 30, (ప్రజా ప్రతిభ):

ఎంపీ యూపీఎస్ చీకటాయపాలెం హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న ఎండి అబ్దుల్ రహమాన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్దుల్ రహమాన్ 30 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎం. బుచ్చయ్య, మరియు గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తిగారు, విద్యా కమిటీ చైర్మన్ సరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... గ్రామ పాఠశాల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరినీ జాయిన్ అయ్యే విధంగా చూడాలని, ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలను పిల్లలకు కల్పిస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, కొలుపుల శ్రీనివాస్, కన్న రాములు, పి వెంకటేశ్వర్లు, బి కృష్ణమూర్తి, ఎస్ రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

# రథోత్సవం...రమణీయం...

## ఘనంగా స్వామివారి రథోత్సవం



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30, ( ప్రజా ప్రతిభ )

దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి సప్తవ మహోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవం. సోమవారం తెల్లవారుజామున కన్నుల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వెలసిన శ్రీ ఈశ్వర వీరప్పయ్య సామి మహోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు స్వామివారి విగ్రహాన్ని స్వామి వారి రథంపై కూర్చోబెట్టి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా గోవిందా గోవిందా అంటూ ప్రత్యేక భజనలు చేస్తూ సన్నాయి మేళాల మధ్య భక్తులు ప్రజలు, మహిళలు యువకులు స్వామి వారి రథాన్ని తాడుతో లాగుతూ ఊరేగింపు చేశారు. అనంతరం భక్తులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు, మరి కొంతమంది భక్తులు గండ దీపం, ఈ ప్రత్యేక పూజలను చేసి తమ కోరికలను కోరారు, అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు భజన పరులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..

## కౌన్సిలర్ భీమయ్య

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30 (ప్రజా ప్రతిభ )



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఉన్న రెండో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని రెండో వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి భీమయ్య. అన్నారు. రెండో వార్డులో తాగునీటి ఎద్దడి ఉన్నందున ఈ విషయాన్నికాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి. త్రాగునీటి బోరు మరమ్మతులు చేసి వాటర్ ట్యాంక్ ను శుభ్రంగా చేసి అక్కడ విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటుచేసి తాగునీటిని ఏర్పాటుచేసి నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు దీంతో ఆ వార్డులో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. రెండో వార్డులో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరి స్తున్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న

# మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి

కోయిలకొండ మార్చ్ 30 ప్రజా ప్రతిభ

కోయిలకొండ మండలం నల్లవల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కావలి వెంకటయ్య నూతన గృహప్రవేశానికి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి సోమవారం హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి వెంకటయ్య కుటుంబ సభ్యులతో కాసేపు గడిపి నూతన గృహంలో కలియ తిరిగారు. నూతన గృహప్రవేశానికి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లు నల్ల రిబ్బన్‌లతో నిరసన

## ఉద్యోగ భద్రత కల్పించాలి.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన.

మహబూబాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ)





మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోమవారం హనుమంతరావు నగర్ కాలనీ యూపీ హెచ్ సీ ముందు ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం 18000 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నల్ల రిబ్బన్ లతో నిరసన కార్యక్రమం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ జిల్లా కన్వీనర్ పుచ్చకాయల రజని కోకన్వీనర్లు గార జ్యోతి వంగూరి రేణుక మాట్లాడుతూ మా ఆశలకు రెండు నెలల నుండి పారితోషకాలు రాక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నామని పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 వేలు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గత 15 రోజుల నుండి ఆశా వర్కర్లు ధర్నాలు వినతి పత్రాలు నిరసనలు తెలియచేసి ఈనెల 28వ తారీఖున చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లిన ఆశా వర్కర్లను అక్రమంగా ఎక్కడికి అక్కడ నిర్బంధించి అరెస్టు చేసి హైదరాబా ద్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మా ఆశ కార్యకర్తలను అరెస్టులు చేసిన మాపై ఎన్ని కేసులు పెట్టిన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు . ఇప్పటివరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను మాత్రమే అడుగుచున్నాము తప్ప మావేమి గొంతెమ్మ కోరికలు కాదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆశ వర్కర్ల పూసే ఎత్తడం లేదని అన్నారు అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల కు బడ్జెట్ కేటాయించాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ప్రతినెల 1వ తారీకు వేతనాలు చెల్లించి ఏఎన్సి టార్గెట్ ను ఎత్తివేయాలని ఎల్సిడిసి బకాయిలు చెల్లించాలని పని భారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని చనిపోయిన ఆశా వర్కర్ల దహన ఖర్చులకు 50,000 ఇవ్వాలని ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమంతరావు నగర్ కాలనీ యూపీ హెచ్ సీ ముందు ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం 18000 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నల్ల రిబ్బన్ లతో నిరసన కార్యక్రమం ఏఐటియుసీ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ జిల్లా కన్వీనర్ పుచ్చకాయల రజని కో కన్వీనర్లు గార జ్యోతి వంగూరి రేణుక మాట్లాడుతూ మా ఆశలకు రెండు నెలల నుండి పారితోషకాలు రాక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నామని పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 వేలు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గత 15 రోజుల నుండి ఆశా వర్కర్లు ధర్నాలు వినతి పత్రాలు నిరసనలు తెలియచేసి ఈనెల 28వ తారీఖున చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లిన ఆశా వర్కర్లను అక్రమంగా ఎక్కడికి అక్కడ నిర్బంధించి అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాద్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మా ఆశ కార్యకర్తలను అరెస్టులు చేసిన మాపై ఎన్ని కేసులు పెట్టిన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు అయిన ఇప్పటివరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను మాత్రమే అడుగుచున్నాము తప్ప మావేమి గొంతెమ్మ కోరికలు కాదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆశ వర్కర్ల పూసే ఎత్తడం లేదని అన్నారు అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల కు బడ్జెట్ కేటాయించాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ప్రతినెల 1వ తారీకు వేతనాలు చెల్లించి ఏఎన్సి టార్గెట్ ను ఎత్తివేయాలని ఎల్సిడిసి బకాయిలు చెల్లించాలని పని భారాన్ని తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని చనిపోయిన ఆశా వర్కర్ల దహన ఖర్చులకు 50,000 ఇవ్వాలని ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ నాయకులు మంద శంకర్ వెలుగు శ్రావణ్ ఉమా రమా కే రేణుక చంద్రకళ విజయ లక్ష్మి రాధా మమత మహేశ్వరి సరిత పుష్ప ఉపేంద్ర రేణుక మాధవి జనని కల సిహెచ్ ఉపేంద్ర శారద జ్యోతి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తొర్రూర్, రూరల్, మార్చి 30, (ప్రజా ప్రతిభ):



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫతేపురం గ్రామానికి చెందిన పూజారి సాయిలు(76) అనారోగ్య సమస్యల వల్ల ఇటీవల మరణించారు.. విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి గ్రామ మాజి ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి 25కేజీల బియ్యం మరియు 3000 రూపాయల నగదుని బాధిత కుటుంబానికి అందజేశారు.. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఫతేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, ఉప సర్పంచ్ కొండా సతీష్,ఫతేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇట్టే ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గూడెల్లి రూపావతి యుగంధర్, పల్లె సాయిలు, జమ్మల యాకన్న, ఠాకూర్ రాంసింగ్, సీనియర్ నాయకులు ఇట్టే నాగిరెడ్డి, నలమాస సమ్మయ్య, ఇట్టే మహేందర్ రెడ్డి, ఏనుగంటి రమేష్, జూకంటి వెంకన్న, పసునూరి వెంకటరెడ్డి, ఇట్టే మాసిరెడ్డి, చల్లగొల్ల అశోక్ ,యాకూబ్ రెడ్డి, ఎర్ర గొర్ల సుమంత్, కొండా శ్రీను.. వారితో పాటు మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, వల్లంల వెంకటేశ్వర్లు, జక్క రామ్ రెడ్డి, వేర్పుల హరీష్, చీరబోయిన కృష్ణ యాదవ్, అబ్బనపురి వెంకట చారి, యర్రం రాజు, నడిగడ్డ మధు, తదితరులు పాల్గొన్నారు.

## సాధన సురుల మంత్ర తంత్ర

# మాయ ఇంద్రజాల విద్యలతో చూపరుల ఆకర్షణ



మహబూబాబాద్ మార్చి 30 (ప్రజా ప్రతిభ)







మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామంలో సాధన శూరులు పద్మశాలీ కుల బంధువులను సాధన సురులు మంత్ర తంత్ర మాయ ఇంద్రజాల విద్యలతో చూపరులను ఆకర్షించుటలో దిట్ట సాధన శూరులు ముఖ్యంగా పద్మశాలీ కులస్తులను ఆశ్రయించి,ప్రదర్శించే జానపద కళాకారులు నేరడ గ్రామంలో బొడ్రాయి వద్ద గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరు ఇంద్రజాలం,మంత్ర తంత్రాలు మరియు కనికట్టు విద్యలను ప్రదర్శిస్తూ, పద్మశాలీల అనుమతితో మూడు గంటల పాటు ప్రదర్శనలు సాధన శూరుల విద్యలు - ప్రత్యేకతలు జల దిగ్బంధం విద్యతో మొదట గాముక్కులో పైపు పెట్టుకొని ఒక ముక్కు నాళం నుండి మరో నాళం నుండి నీరు తీశారు.పసుపు,కుంకుమ,పిండి నీటిలో కలిపి మరల వారి విద్యతో పొడిపొడిగా చూపించారు.గాజు ఒక్కలను నమలడం,పిండి పసుపు కుంకుమ కలిపి బిందెలో పోసి ముద్దలు ముద్దలుగా తీయడం కాక గుంజకు తాడుతో బిగించి ఒక గుంజ నుంచి ఇంకో గుంజ మంత్రం విద్యతో మంత్రముగ్ధులను చేశారు.నెత్తిపై అప్పలు చేయడం,చిలకతో కర్ర మీద కావడిని మోపిసస్తు,వేములవాడ రాజన్న,లక్ష్మీ నరసింహా స్వామి,ధర్మపురి లక్ష్మీ నరసింహ,బెజవాడ కనకదుర్గ రాతి ప్రతిమలను పంపించి మంత్ర శక్తితో దేవతా విగ్రహం రప్పించి ఆట ప్రాంగణంలో చూపించి ప్రజలను మంత్రముగ్ధులను చేశారు.మాయా విద్యలు జల దిగ్బంధం నీటిలో కనికట్టు విద్య,చక్క చిలక ప్రదర్శన కర్ర మీద కావడిని మోపుతూ చిలకతో మాయాజాలం చేశారు.రాతి విగ్రహాల కదలిక దేవుడి విగ్రహాలను మంత్రశక్తితో కదిలిస్తున్నట్లు భ్రమింపజేస్తారు.పళ్ళెం ప్రదర్శన చేతులకు పసరు పూసుకుని,దూరంగా ఉండి పళ్ళేములను గాలిలో కదిలిస్తారు.నిష్ఠ,తంత్రం వీరి విద్యలకు అత్యంత నిష్ఠ,మంత్ర బలం అవసరమని నమ్ముతారు.కుల సాంప్రదాయం వీరు ప్రత్యేకంగా పద్మశాలీ కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి,వారిని ఆశీర్వదించి,సాంప్రదాయకమైన కనికట్టు విద్యలను ప్రదర్శించారు.ఆఖరికి సొప్ప బెండ్లపై ఊరేగారు.జనం పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు.ప్రస్తుత సంస్కృతిలో ఒక అద్భుతమైన జానపద ఇంద్రజాల కళగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చింతకింది .ప్రవీణ్,మధు, రాజేందర్,గంజిసాయి,సమ్మయ్య,శశి,ఆడెపు శివ,వెంకటేష్ లు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకుల మధ్య ఆనందాన్ని పొందేలా చేశారు.



# డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు...

## హైదరాబాద్ డి.ఎస్.పి రమేష్ కుమార్





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30 (ప్రజా ప్రతిభ )

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థుల కు హైదరాబాద్ డి.ఎస్.పి రమేష్ కుమార్ సూచించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రం లోని శ్రీనివాస గార్డెన్లో డ్రస్సుపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల వాటి వల్ల శారీరక మానసిక మరియు సామాజిక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. డ్రగ్స్ అలవాటు భవిష్యత్తును నాశనం చేస్తుందని, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. వాటి వల్ల జరిగే అనర్ధాలు తదితర అంశాలపై వివరించారు ఎవరైనా విగ్రహించిన లేకుంటే విద్యార్థులకు ప్రోత్సహించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు విద్యార్థులు నిరంతరం చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి తాము అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు కృషి చేయాలన్నారు చెడువాళ్లు హక్కులకు దూరం ఉన్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి, మండల విద్యాధికారి బలరాం,ఫారెస్ట్ స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ ఆజాజుల్లా, దేవరకద్ర ఎస్ఐ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లను రెవిన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలి

### బైక్ ర్యాలీ జడ్చర్ల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ
### బిజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టరు
### కొంగళి శ్రీకాంత్ అడ్వకేట్





జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 30, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జగదీష్ బీజేపీ టౌన్ నాయకులు జడ్చర్ల యువత తో కలసి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని మెమోరాండం ఇచ్చారు.డాక్టర్ కొంగళి శ్రీకాంత్ అడ్వొకేట్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జడ్చర్ల ను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ విషయంపై అసెంబ్లీ లో మాట్లాడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేయడం జరుగుతుంది.ఈ ప్రోగ్రాం కి జడ్చర్ల బిజెపి సీనియర్ నాయకులు ముచ్చర్ల కృష్ణ అన్న బిజెపి సీనియర్ నాయకులు సమూల నర్సిములు బిజెపి ఎస్సీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ జగదీష్ బిజెపి బీసీ మోర్చా రవి జడ్చర్ల యూత్ లీడర్స్ శివ శంకర్ రెడ్డి నరేష్,బిజెపి రాజు,శివ,యువత పాల్గొన్నారు.డాక్టర్ కొంగళి శ్రీకాంత్ అడ్వకేట్ బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ జడ్చర్ల నియోజకవర్గం

# ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 30, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ఖైరంపల్లి, అయ్యవారిపల్లి,మసీగుండ్లపల్లీ ,కాంచనపల్లి గ్రామాలలో పశు వైద్య సిబ్బందిచే పాడి పశువులకి,దుక్కి దున్నే పశువులకి,మూడు నెలలు నిండిన ప్రతి పశువుకి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుంది. 234 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.

### వ్యాధి లక్షణాలు

1) ఈ వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం,పని సామర్థ్యం తగ్గడం వల్ల అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుంది.
2) నోరు,గిట్టల మధ్యలో బొబ్బలు ఏర్పడి పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకండి నిరసించి చనిపోతాయి.

### నివారణ

కావున మూడు నెలల వయసు దాటిన దూడలకు మరియు పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి.
టీకాలు వేసిన ప్రతి పశువుకి గుర్తింపు చెవిపోగు వేసి వాటి వివరాలు, పశుపోశకుల వివరాలు భారత్ పశుధన్ యాపులో నమోదు చేయించండి.ఈ కార్యకమం లో సర్పంచ్ బోడ గోపాల్ ముదిరాజ్,ఉప సర్పంచ్ కృష్ణ ప్రసాద్,పాడి రైతులు వెంకటయ్య గౌడ్,భీరయ్య,పరుశు రాములు,వెంకటయ్య,పశువైద్య సిబ్బంది నర్సింలు,పాండు,గోపాలమిత్రలు మల్లేష్, యాదగిరి,వేణు గోపాల్ ,రామకృష్ణ పాల్గొనడం జరిగింది.ఇట్లు డాక్టర్ అనుప శివరాజ్మండల పశువైద్యాధికారి మిడ్జిల్



# వనపర్తి ప్రైవేట్ పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### ప్రైవేటు పాఠశాల సిబ్బంది విద్యాఅర్హతలు బయటపెట్టాలి
### నరకం అనుభవిస్తున్న విద్యార్థులు
### అరకొర వసతులు పబ్లిక్ ఏరియా లో ప్రైవేటు పాఠశాలలు
### పట్టించుకోని విద్యాశాఖ
### జిల్లాలో ప్రవేట్ పాఠశాలలపై నిఘా పెట్టాలి



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 28 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లాలో వివిధ ప్రైవేటు పాఠశాలలో కళాశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. నిన్న గాక మొన్న వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఒక మైనర్ బాలిక పై జరిగిన దుర్మార్గమైన చర్యను దృష్టిలో పెట్టుకొని ప్రతి పాఠశాలలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్పు ఉందని ముఖ్యంగా మైనర్ బాలికలను కూడా వదలకుండా కొంతమంది కామాంధులు కామపిచ్చుతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలికలపై అత్యాచారాలు వేధింపులు జరుగుతున్న కూడా ఆ పూటకు రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఆరాటం ఆర్భాటాలు చేయడం తర్వాత చేతులు దులుపుకోవడం వంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని ముఖ్యంగా విద్యార్థి సంఘాల నాయకులు ఈ మధ్యకాలంలో కొంతమంది విద్యార్థి సంఘాల ముసుగులో అక్రమంగా లక్షల రూపాయల వసూళ్లు చేసుకొని విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమాలు చేయవలసిన విద్యార్థి సంఘాలు కొంతమంది చేస్తున్న దోపిడీ విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విద్యార్థి సంఘాల దుశ్చర్యల వల్ల విద్యార్థులకు రక్షణ కరువైపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో చర్చలవిడిగా కొంతమంది ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసుకొని రాజకీయాలు చేస్తున్నారని రాజకీయాల ముసుగులో విద్యార్థి సంఘాల నాయకులను గుప్పిట్లో పెట్టుకొని విద్యారంగ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపణ వస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు వనపర్తి జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత, తదితర ప్రాంతాలలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా కేవలం విద్యా వ్యవస్థను ఒక వ్యాపార వ్యవస్థగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారని గత కొన్ని సంవత్సరాల నుంచి ఆరోపణలు వచ్చినా కూడా సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలతో కుమ్మక్కై మామూళ్ల మత్తులో చిక్కుకొని ప్రైవేట్ పాఠశాలల లో జరుగుతున్న దోపిడీని అరికట్టలేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటస్థలం లేకపోవడం రోడ్ల పైన నిత్యం ట్రాఫిక్ ప్రాంతాలలో వాహనాలు తిరుగుతున్న ప్రాంతాలలో ప్రధాన రోడ్ల పైన పాఠశాలలను ఏర్పాటు చేసుకొని ఇరుకు గదిలో గాలి వాతావరణం లేకుండా వెలుతురు లేకుండా నిర్బంధంగా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక వనపర్తి జిల్లా కేంద్రంలో అనేక పాఠశాలల్లో చదువురాని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ఆయా పాఠశాలలో విద్యను బోధిస్తున్న సిబ్బంది యొక్క వివరాలను విద్యా అర్హతలను నోటిస్ బోర్డ్ పై ప్రకటించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పైన విద్యార్థి సంఘాల నాయకులు ఎందుకు మౌనం పోయిస్తున్నారని ప్రశ్నలు వస్తున్నాయి. ఒకపక్క జిల్లా విద్యాశాఖ అధికారులు మరోపక్క విద్యార్థి సంఘాల నాయకుల వల్లనే ప్రైవేట్ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అంతేకాక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను తరలించడానికి ఏర్పాటు చేసిన స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేక విద్యార్థులు ప్రాణాలు పరీక్షలో పెట్టుకొని ప్రతినిత్యం దూర ప్రాంతం స్కూల్ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని సమస్య వచ్చినప్పుడు అందరూ బయటికి వచ్చి ఆందోళన చేయడం కంటే ముందుగానే ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల పైన కఠిన చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ చేయాలని ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అయినప్పటికీ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు కఠినమైన ఆదేశాలు జారీచేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రతినిత్యం పాఠశాలకు రావడం పోవడం జరిగినప్పుడు స్కూల్ బస్సుల్లో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నిన్న వనపర్తి సంఘటన రేపు మరో సంఘటన జరిగే ప్రమాదం లేకపోలేదని ఈ విషయం పైన ఇలా కలెక్టర్ తక్షణమే చర్య తీసుకోవాలని విద్యాశాఖ అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు గమనించాలని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ కార్యాలయం పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### అక్రమంగా మట్టిని తరలిస్తున్న

# వారిపై చర్యలు తీసుకోవాలి

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30 (ప్రజా ప్రతిభ

ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అధికారులకు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నాగారం గ్రామ సమీపంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 177లో గత ప్రభుత్వం ఆరెకరాల భూమిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. దీంతో కొంతమంది మట్టి మాఫియా నాయకులు గత కొన్ని రోజుల నుంచి ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ఈ విషయంపై తహసిల్దార్ కు స్వయంగా ఫోన్ ద్వారా సమాజం ఇచ్చిన రెవిన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. దీంతో ప్రతిరోజు ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు మట్టి తరలించిన వారిపై తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ సంపాదనను కాపాడాలని ఆయన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# డ్రగ్స్కు దూరంగా ఉండాలి....

### ఈగల్ టీం సిఐ ప్రవీణ్ కుమార్



అడ్డాకుల, మార్చి 30 (ప్రజా ప్రతిభ)

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఈగల్ టీం సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. అడ్డాకుల పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం సిఐ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. పోలీసులు సమాజంలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నారని, యువత సహకారం కూడా చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, అడ్డాకుల ఎస్ఐ శ్రీనివాస్, సర్పంచ్ దశరథ్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయి సాగర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, ఈగల్ టీం సభ్యులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 30, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారణ్య సంఘం శాఖ పిలుపు మేరకు హైదరాబాదులో అసెంబ్లీ ముట్టడికి తలపెట్టిన నేపథ్యంలో జడ్చర్ల ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ హాఫీజ్ ఉర్ రెహమాన్ తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులను ఎస్సై మల్లేష్ ఎండి ఫాదర్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా మాజీ మూడ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ఖాన్,కౌన్సిలర్ దేవా, శ్రీశైలం యాదవ్, మాజీ ఎ,ఎం,సి డైరెక్టర్ సుభాన్, బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు నవీన్ చంద్ర రెడ్డి,కెసిఆర్ సేవాదళ్ అధ్యక్షుడు అబ్దుల్ అలీం, తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

### నేడు కళ్యాణ లక్ష్మి షాది

# ముబారక్ చెక్కుల పంపిణీ

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30 (ప్రజా ప్రతిభ )



నియోజకవర్గ కేంద్రం నుండి తాసిల్దార్ కార్యాలయం దగ్గర దేవరకద్ర కౌకుంట్ల మండలం చెందిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజిల్ రెడ్డి తెలిపారు. మంగళవారంమధ్యాహ్నం 1:30 గంటలకు దేవరకద్ర మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర దేవరకద్ర, కౌకుంట్ల మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. కావున కార్యక్రమాలలో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంర్ఫ్ లబ్ధిదారులు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ ఛైర్మెన్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
మంగళవారం
31 మార్చి 2026

# భూమి లేకుండా దళితులకు విముక్తి లేదు

## ఏసీబీ వలలో తిమ్మాజిపేట ఎస్సై..




**నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 30 (ప్రజా ప్రతిభ) :**

తిమ్మాజిపేట ఎస్సై ఏసీబీకి చిక్కాడురూ.20 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణకేసు వ్యవహారంలో రూ.30 వేలు డిమాండ్ చేసిన ఎస్సైబాధితుడి నుంచి రూ.20 వేలు తీసుకుంటూ అదుపులోకిఇసుక కేసులో ట్రాక్టర్, జేసీబీ పట్టుకున్న పోలీసులు మైనింగ్ అధికారులు రూ.60 వేల ఫైన్ విధింపుఫైన్ చెల్లించిన తర్వాత వాహనాల విడుదలకు లంచం డిమాండ్రూ.30 వేలు ఇస్తేనే వాహనాలు రిలీజ్ చేస్తానని ఎస్సైవాయిస్ రికార్డింగ్స్‌తో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడుసోమవారం పోలీస్ స్టేషన్‌లో ట్రాప్ వేసిన ఏసీబీ అధికారులుఎస్సై హరిప్రసాద్ రెడ్డి అదుపులోకికేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న ఏసీబీ అధికారులు..

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 30 (ప్రజా ప్రతిభ) :**

ప్రజావాణిలో కలెక్టర్‌కు సిటిజన్ ఫోరం వినతి పత్రం ఇచ్చారుసభ్యులు వి. రాజశేఖర్ శర్మ, వెంకటయ్య పాల్గొన్నారు పెండింగ్‌లో స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తిఆరేళ్లుగా బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులుఫీజులు చెల్లించకపోతే సర్టిఫికేట్లు ఇవ్వలేమంటున్న కళాశాలలుప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచినా నిధులపై స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఫీజుల సమస్యతో తరగతుల బహిష్కరణ చేస్తున్న కళాశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువులు మానేస్తున్న పరిస్థితి నెలకొంది కొందరు విద్యార్థులు పార్ట్ టైమ్ ఉద్యోగాల వైపు మళ్లింపు వెంటనే స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## ఎంజీయూలో మెగాజాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన

### ఉప కులపతి-ఖాజాఅల్తాఫ్ హుస్సేన్



**నల్గొండ మార్చి 30**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగంతో పాటు ఎంఎస్ఎన్ లేబరేటరీస్, హైదరాబాద్ ఆధ్వ ర్యంలో "రీసెంట్ అడ్వా న్సెస్ ఇన్ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ--2026" అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ అహ్మద్ కమాల్ హైదరా బాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి.బి. రామచారి విద్యార్థులను ప రిశోధకులను ఉద్దేశించి ప్రసంగిం చారు.ఈ సందర్భంగా ఆచార్య ఖాజా అ ల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ రసా యన శాస్త్ర విభాగంలో ఉన్న ఆ ధు నిక ప్రయోగశాలలు, గ్రంథాలయ సదుపాయాలను విద్యార్థులు అ వకాశంగా వినియోగించుకొని ప రిశోధనలపై దృష్టి సారించాలన్నా రు. విశ్వ వేదికపై ఫార్మా రంగంలో అనేక అద్భుత ప్రయోగాలకు కేం ద్రంగా హైదరాబాద్ రూపాంతరం చెందడం అవకాశంగా భావించాల న్నారు.ప్రొఫెసర్ అహ్మద్ కమాల్ మాట్లా డుతూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ లో ఉన్న అవకాశాలను వివరించి, హైదరాబాద్ నగరం ఔషధ పరిశ్ర మలకు ప్రధాన కేంద్రంగా అభి వృద్ధి చెందిందని తెలిపారు.అలాగే ఔష ధ ఆవిష్కరణ, అభివృద్ధి ప్రాచీన కాలం నుంచి ఆధునిక దశవరకు ఔషధ రంగంలో ప్రయోగాలు విజ యాలను వివరించారు. ప్రొఫెసర్ డి.బి.రామచారి భారతీయ శాస్త్ర వే త్తల పేర్లతో ప్రసిద్ధి చెందిన రసాయ నిక ప్రతిక్రియలపై వివరించి, వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు.క ళాశాల ప్రిన్సిపాల్, ఎంఎస్ఎన్ లే బరేటరీస్ చైర్,చైర్ పర్సన్ ఆచా ర్య వసంత అధ్యక్షతన జరిగిన కా ర్యక్రమంలో డాక్టర్ వై.ప్రశాంతి, డా. జ్యోతి, డా.డి. రమేష్, డా. ఆర్. రూపా, డా. ఎస్. కళ్యాణి,డా. ఏ. శ్రీధర్ రావు, డా. ఏ. తిరుపతయ్య, డా. జె. శంకరాచారి, డా. కె. అమ రేందర్, పరిమళ మహతి, ఆయే షాబేగం తదితరులు పాల్గొన్నారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో తలపెట్టిన జాబ్ మేళా పోస్టర్ ను ఉపకులపతి ఆచార్య ఖాజా అ ల్తాఫ్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొనన్నుట్లు ప్లేస్మెంట్ సెల్ డై రెక్టర్ డా హరీష్ కుమార్ తెలిపా రు. ఐటీ,ఫార్మా,అగ్రికల్చర్ బ్యాం కింగ్ రంగాలలోసుమారు 1500 ఉ ద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వ హించనున్నట్లు ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమో, ఇంజనీరింగ్ బీఎస్సీ అగ్రికల్చర్, బీకాం, బీఫార్మ, ఎంబీఏ, ఎంసీఏ ఎం ఎస్ సి, డిగ్రీ చివరి సంవత్సరం అభ్యర్థులు సై తం పోస్టర్లు పొందుపరిచిన క్యూ ఆర్ కోడ్ తో రిజిస్ట్రేషన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజ రు కావచ్చని ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు 7095922360, 9989260671, 9502771776, 9642676777, 9704810880 సంప్రదించాలని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, మే నే జ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచా ర్య శ్రీదేవి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా హరీష్ కుమార్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య రేఖ,ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, డా నీలకంఠం శేఖర్, నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, వెంకట్, వేణుగోపాల్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

### కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేయాలి.

### - మారుపాక అనిల్ కుమార్ డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 30 (ప్రజా ప్రతిభ) :**




నాగర్ కర్నూలు: దళితులకు నిజమైన సామాజిక న్యాయం భూమి పంపిణీ ద్వారానే సాధ్యమని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ స్పష్టం చేశారు. "భూమి లేకుండా దళితులకు విముక్తి లేదు" అని ఆయన పేర్కొన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) నాగర్ కర్నూల్ జిల్లా రెండో మహాసభ మేకల లక్ష్మీనారాయణ, తప్పెట కిరణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైన డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటికీ వేలాది దళిత కుటుంబాలు భూమిలేకుండా కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తున్న దుర్భర పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. భూమి లేకపోవడం వల్ల దళితులు ఆర్థికంగా మాత్రమే కాదు, సామాజికంగా కూడా వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసైన్డ్ భూములు పెద్దల చేతుల్లో అక్రమంగా ఉండటం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేదలకు అందకపోవడం తీవ్రంగా విమర్శించారు. భూమి పంపిణీ కార్యక్రమాలు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దళితుల జీవితాల్లో మార్పు రావడం లేదని అన్నారు.ఈ నేపథ్యంలో కోనేరు రంగారావు కమిటీ ఇచ్చిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆ కమిటీ స్పష్టంగా భూమి సమస్యను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.అలాగే, ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, భూ పంపిణీ వంటి పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమైపోయాయని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండటం వల్ల దళితులకు అవకాశాలు దూరమవుతున్నాయని తెలిపారు..దళితులకు నిజమైన స్వావలంబన, గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే ప్రతి భూమిలేని దళిత కుటుంబానికి సాగుభూమి ఇవ్వాలని, అసైన్డ్ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.భూమి సమస్యను పరిష్కరించకుండా దళిత సంక్షేమం గురించి మాట్లాడటం మోసపూరిత రాజకీయమని తీవ్రంగా విమర్శిస్తూ, ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండో మహా సభలు ఏప్రిల్ 17 ,18 వరంగల్ నగరంలో జరగనున్నాయి. ఈ మహాసభకు 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభల జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి రైతు సంఘం నాయకులు సూర్యశంకర్ గౌడ్ బిజ్జా శ్రీనివాసులు రవీందర్ చంద్రమౌళి కొత్త రామస్వామి చిన్నపాక శ్రీను బాల పేరు నరసింహ గిరి ప్రసాద్ కుమార్ కృష్ణ సురేష్ బండి శ్రీను పర్వతాలు చందు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో అరైవ్ అలైవ్

### -రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### --నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







**నల్గొండ మార్చి 30**

నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల ని వారణకు ప్ర జల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "అరైవ్ అలై వ్" కార్యక్రమం భా గం గా నల్లగొండ పట్టణ కేంద్రంలో రో డ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్య క్రమం ఘనంగా.నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్యఅ తిథిగా హాజరై ప్రజలు, వాహనదారులను ఉ ద్దేశించి మాట్లా డారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతి వేగం, ట్రా ఫిక్ నియమాలను పట్టిం చుకోకపోవడం వంటికారణాల వ ల్ల జరుగుతున్నాయని ఆయన తెలి పారు. ప్రతి వాహనదా రు ట్రాఫిక్ ని యమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బా ధ్యత కలిగి ఉన్నారని స్పష్టంచేశారు.ఈ సందర్భంగా హెల్మెట్ వినియో గం ప్రాముఖ్యతను ప్రజల కు వివరించేందుకు పోలీస్ కళాబృందం మరియు చిన్నారు ల నృత్యం ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన ని ర్వహిం చారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధ రించకపోవడం వల్ల ప్రమా దాల సమయంలో ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎ క్కువగా ఉంటాయని తెలియజేశారు.వాహనం నడిపే సమ యంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని సందేశాన్ని ప్రజ లకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పంద న లభించింది.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమా దాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రో డ్డు భద్రతపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించా రు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హ మని, అలాంటి చ ర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసు కుంటారని హెచ్చరించారు.అదేవిధంగా వాహనదారులు తమ వాహన పత్రాలు సక్ర మంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయ రాదని, మొ బైల్ ఫోన్ ఉపయో గి స్తూ డ్రైవింగ్ చేయకూడదని సూ చిం చారు. రాబోయే రోజుల్లో పాఠ శాలలు, కళాశాలలు మరి యు గ్రా మీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భ ద్రతపై మరిన్ని అవగాహన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్ .పి శివరాం రెడ్డి, ఎస్‌బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజ శే ఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ కళాబృందం సభ్యులు, వి ద్యార్థిని విద్యార్థులు, ఇతర వా హనదారులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన

### - ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి30**

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం హోలీ ట్రినిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కాలేజ్, భోగారం, కీసర లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో +.లింగయ్య, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ (ూజూ) గారు పాల్గొని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు మరియు కొంతమంది విద్యార్థులు ప్రసంగించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీరు, శ్రీ బి రాజేందర్ గారు , శ్రీ జి. లింగయ్య (ూజూ), పాల్గొన్నారు.



## ఆర్థిక సంవత్సరం చివరి రోజున... కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



**ముంబై:** ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి.

సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,635.67 పాయింట్లు నష్టపోయి 71,947.55 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 488.20 పాయింట్లు పతనమై 22,331.40 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన 22,500 మద్దతు స్థాయిని కోల్పోవడం మార్కెట్‌లో మరింత బలహీనతకు సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. 22,500–22,600 స్థాయి నిఫ్టీకి తక్షణ నిరోధకంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు.

ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి. సెన్సెక్స్ ప్యాక్‌లో టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ మాత్రమే లాభపడగా.. బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి.

లార్జ్‌క్యాప్ షేర్లతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.68 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.66 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్ దాడులు విస్తరించడం, ఘర్షణల్లోకి హౌతీలు ప్రవేశించడం, అమెరికా బలగాల మోహరింపు వంటి పరిణామాలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయని, దీంతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రూపాయి భారీ పతనం..

### డాలర్ మారకంతో 95 స్థాయికి పడిపోయిన రూపాయి



**న్యూఢిల్లీ:** భారత కరెన్సీ రూపాయి సోమవారం నాడు డాలర్ మారకంతో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ పరిణామాలతో రూపాయి రోజురోజు నష్టపోతోంది. ఈరోజు డాలర్ మారకంతో 95.14 వద్ద కనిష్ఠస్థాయికి పడిపోయింది. రూపాయి 95 స్థాయికి పడిపోవడం ఇది మొదటిసారి. గతవారం కనిష్ఠస్థాయికి పడిపోయిన రూపాయి ఈరోజు ఉదయం కాస్త కోలుకుంది. ఈరోజు ప్రారంభంలో 130 పైసలు లాభపడి 93.59 వద్ద ప్రారంభమైంది. కానీ సెషన్ ముగిసేసరికి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది.

రూపాయి బలహీనతకు ఎన్నో కారణాలు ఉన్నాయి. పశ్చిమాసియా యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 109 డాలర్లకు పైన ఉంది. దీనితో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు.

ఈ నెలలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ మార్కెట్ల నుంచి సుమారు 11.5 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. గత శుక్రవారం సుమారు రూ.850 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విదేశీ పెట్టుబడిదారులు విక్రయించారు. ఇలా వివిధ కారణాలతో రూపాయి అత్యంత బలహీనమవుతోంది.

## 'సిమ్ బైండింగ్'పై వెనక్కి తగ్గిన కేంద్రం...

### డిసెంబర్ వరకు గడువు పొడిగింపు!



**న్యూఢిల్లీ:** వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌లకు, వాటి వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక ఊరట కల్పించింది. భద్రతా కారణాలతో తప్పనిసరి చేసిన 'సిమ్ బైండింగ్' నిబంధన అమలు గడువును ఈ ఏడాది డిసెంబర్ వరకు పొడిగించాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టెక్ కంపెనీలు ఎదుర్కొంటున్న సాంకేతిక సవాళ్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఒక యాప్ పనిచేయాలంటే, అది ఇన్‌స్టాల్ అయిన ఫోన్‌లోని సిమ్ కార్డుతో తప్పనిసరిగా అనుసంధానం కావడాన్నే 'సిమ్ బైండింగ్' అంటారు. గత ఏడాది నవంబర్‌లో కేంద్రం ఈ నిబంధనను తీసుకొచ్చి, 90 రోజుల్లో అమలు చేయాలని ఆదేశించింది. అయితే, దీన్ని అమలు చేయడంలో టెస్టింగ్, ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్) అప్‌డేట్స్ వంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తమకు మరింత సమయం కావాలని టెక్ కంపెనీలు కేంద్రాన్ని కోరాయి.

కంపెనీల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించిన కేంద్రం, గడువును డిసెంబర్ వరకు పొడిగించేందుకు సిద్ధమైనట్లు టెలికాం శాఖ ఉన్నతాధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ గడువు పొడిగింపుతో సిమ్ బైండింగ్ నిబంధనలను పక్కాగా అమలు చేయడానికి టెక్ కంపెనీలకు తగినంత సమయం లభిస్తుంది. అదే సమయంలో కోట్లాది మంది యూజర్లకు తక్షణమే ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంటుంది.



# సూర్యవంశీ వీరబాదుడు...

### సీఎస్కేపై రాజస్థాన్ రాయల్స్ ఘనవిజయం



**చెన్నై:** ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (52; 17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో, చెన్నై సూపర్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం 12.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సూర్యవంశీ ఆడిన తీరు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

ఛేజింగ్ లో రాజస్థాన్‌కు, చెన్నై బౌలర్లను ఎదుర్కోవడం పెద్ద కష్టంగా అనిపించలేదు. ముఖ్యంగా ఓపెనర్‌గా వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే బాదుడు మొదలుపెట్టాడు. క్రీజులోకి వచ్చిన కాసేపటికే బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 17 బంతుల్లోనే 305.88 స్ట్రైక్ రేట్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసి చెన్నై శిబిరాన్ని నిరాశకు గురిచేశాడు. పవర్‌ప్లే ముగిసేసరికి రాజస్థాన్ స్కోరు 74 పరుగులకు చేరిందంటే వైభవ్ విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. తొలి వికెట్‌కు యశస్వి జైస్వాల్‌తో కలిసి కేవలం 38 బంతుల్లోనే 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశాడు. సూర్యవంశీ ఔటైన తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ (18; 9 బంతుల్లో) కూడా వేగంగా ఆడాడు. మరో ఎండ్‌లో యశస్వి జైస్వాల్ (38 నాటౌట్; 36 బంతుల్లో) నిలకడగా ఆడి, కెప్టెన్ రియాన్ పరాగ్ (14 నాటౌట్)తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు.

అంతకుముందు, రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. రాజస్థాన్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శనతో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు చేతులెత్తేశారు. నిర్ణీత 20 ఓవర్లు కూడా ఆడకుండా 19.4 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది. సంజూ శాంసన్ (6), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (6) సహా టాపార్డర్ పూర్తిగా విఫలమైంది. ఒక దశలో 57 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో జేమీ ఓవర్టన్ (43; 36 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒంటరి పోరాటం చేయడంతో చెన్నై ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, నండ్రే బర్గర్, రవీంద్ర జడేజా తలో రెండు వికెట్లు పడగొట్టి చెన్నై పతనాన్ని శాసించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాజస్థాన్ ఈ సీజన్‌లో తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది.

## ఈసారి రోహిత్ చాలా ప్రమాదకారి.. అన్ని జట్లకు ముప్పే: అనిల్ కుంబ్లే



**ముంబై:** ముంబై ఇండియన్స్ ఓపెనర్ రోహిత్ శర్మ ఈ ఐపీఎల్ సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించడంపై భారత మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే ప్రశంసల వర్షం కురిపించాడు. రోహిత్ తన '2.0 అవతార్'లోకి వచ్చేశాడని, అతని ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ సీజన్‌లో ప్రత్యర్థి జట్లకు ముప్పేనని హెచ్చరించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో రోహిత్ కేవలం 38 బంతుల్లో 78 పరుగులు చేసి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

ఈ ఇన్నింగ్స్‌పై స్టార్ స్పోర్ట్స్ కార్యక్రమంలో కుంబ్లే మాట్లాడుతూ.. "రోహిత్ శర్మ సరికొత్త 2.0 అవతార్‌లో వచ్చినట్లు కనిపిస్తోంది. మళ్లీ ఆధిపత్యం చెలాయించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఈ ఇన్నింగ్స్‌తో నిరూపించాడు. అతను మైదానం నలువైపులా బంతిని బాదిన తీరు, అతని పాత రోజులను గుర్తుకు తెచ్చింది" అని అన్నాడు. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి వంటి నాణ్యమైన స్పిన్నర్లపై సిక్సర్లు కొట్టడం అంత సులభం కాదని, కానీ రోహిత్ దానిని చాలా తేలికగా చేసి చూపించాడని కొనియాడాడు.

"రోహిత్ తన ఫిట్‌నెస్‌పై చాలా శ్రమించాడు. ఒక చిన్న విరామం తర్వాత తిరిగి వచ్చినప్పుడు, లయను అందుకోవడానికి ఐదు నుంచి ఏడు రోజులు పడుతుంది. కానీ, రోహిత్ అద్భుతంగా ఆడాడు. బౌండరీలు చిన్నవిగా ఉన్నప్పటికీ, అతను కొట్టిన షాట్లు నేరుగా స్టాండ్స్‌లోకి వెళ్లాయి. ఈ ఇన్నింగ్స్ చూస్తుంటే రోహిత్ ఈసారి చాలా పక్కాగా ఉన్నాడని తెలుస్తోంది. అతని ఈ వెర్షన్ మిగతా ఐపీఎల్ జట్లను కచ్చితంగా ఆందోళనకు గురిచేస్తుంది" అని కుంబ్లే అభిప్రాయపడ్డాడు.


### కేకేఆర్ వ్యూహాలను కుంబ్లే తప్పుబట్టిన కుంబ్లే

ఇదే సమయంలో కోల్‌కతా నైట్ రైడర్స్ వ్యూహాలను కుంబ్లే తప్పుబట్టాడు. కేకేఆర్ తమ స్పిన్నర్లయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తిలపై ఎక్కువగా ఆధారపడిందని, కానీ వారిని సరిగ్గా ఉపయోగించుకోలేదని విమర్శించాడు. "రోహిత్, రికెల్టన్ దూకుడుగా ఆడుతున్నప్పుడు పవర్‌ప్లేలో కెప్టెన్ అజింక్య రహానే.. నరైన్‌ను బౌలింగ్‌కు తీసుకురాకపోవడం ఆశ్చర్యం కలిగించింది. నరైన్ బౌలింగ్‌కు వచ్చేసరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

## రూ. 25 కోట్లు పెట్టినా బౌలింగ్ చేయట్లేదు.. ఫ్రాంచైజీలను ముంచుతున్న ఆసీస్ స్టార్లు!

**ముంబై:** ఐపీఎల్ సీజన్ ఆరంభంలోనే ఫ్రాంచైజీలకు కొత్త తలనొప్పి మొదలైంది. వేలంలో కోట్లాది రూపాయలు కుమ్మరించి కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆటగాళ్లు గాయాలు, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రూ. 25.20 కోట్లు వెచ్చించి తీసుకున్న కామెరాన్ గ్రీన్ బౌలింగ్ చేయకపోవడం ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. సీజన్ తొలి మ్యాచ్‌లోనే గ్రీన్ కేవలం బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగి 18 పరుగులు మాత్రమే చేశాడు. వెన్నునొప్పి సర్జరీ నుంచి కోలుకుంటున్నందున అతను బౌలింగ్ చేయలేడని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే స్వయంగా వెల్లడించాడు. "మా బౌలర్లు గాయపడ్డారు. గ్రీన్ బౌలింగ్ చేయలేకపోవడం సవాలుగా మారింది. అతను బౌలింగ్ మొదలుపెడితే జట్టు కూర్పు భిన్నంగా ఉంటుంది" అని రహానే పేర్కొన్నాడు. గ్రీన్ బౌలింగ్ గురించి ప్రశ్నించగా.. 'ఆ ప్రశ్న మీరు క్రికెట్ ఆస్ట్రేలియాను అడగాలి' అంటూ చమత్కరించడం పరిస్థితికి నిదర్శనం.

ఈ సమస్య కేవలం కేకేఆర్‌కే పరిమితం కాలేదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాడు జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ కారణంగా తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్, ఢిల్లీ



క్యాపిటల్స్ ఆటగాడు మిచెల్ స్టార్క్ కూడా గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. ఆటగాళ్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పేరుతో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) వారిపై నియంత్రణ విధించడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. రాబోయే రెండేళ్లలో 20 టెస్టులు ఆడాల్సి ఉన్నందున, సీఏ తమ ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తోంది.

ఈ పరిణామాలతో ఫ్రాంచైజీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కోట్లు ఖర్చు చేసినా ఆటగాళ్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నాయి. గాయపడిన ఆటగాళ్ల విషయంలో బీసీసీఐ నుంచి ఎలాంటి నష్టపరిహారం లేకపోవడంతో ఆర్థిక భారం మొత్తం ఫ్రాంచైజీలపైనే పడుతోంది. వేలానికి ముందే ఆటగాళ్ల లభ్యతపై స్పష్టత ఉండాలని, అవసరమైతే మధ్యలో ప్రత్యామ్నాయ ఆటగాళ్లను అనుమతించే నిబంధనలు తీసుకురావాలని, క్రికెట్ ఆస్ట్రేలియా వంటి బోర్డులు ఫ్రాంచైజీలకు నష్టపరిహారం చెల్లించాలా అనే డిమాండ్లు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి.

## రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్స్ ఛాంపియన్‌షిప్..

### పవర్ హౌస్ తైక్వాండో అకాడమీకి 16 పతకాలు..!

**న్యూఢిల్లీ:** 14వ తెలంగాణ ఓపెన్ రాష్ట్రస్థాయి ఇంటర్–స్కూల్స్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2026లో పవర్ హౌస్ తైక్వాండో అకాడమీ లిటిల్ ఛాంప్స్ అద్భుత ప్రతిభ కనబరిచారు. క్రమశిక్షణ, పట్టుదలకు తోడు నైపుణ్యాన్ని ప్రదర్శించిన యువ క్రీడాకారులు 9 బంగారు పతకాలు, 1 వెండి పతకం, 6 కాంస్య పతకాలు గెలుపొందారు. ఒక టోర్నమెంట్‌లో ఇన్నేసి పతకాలు సాధించడం పవర్ హౌస్ అకాడమీ చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శన అని నిర్వాహకులు తెలిపారు. మొత్తం 19 మంది పాల్గొనగా వీరిలో 16 మంది పోడియం మీద సగర్వంగా పతకాలు అందుకోవడం సంతోషకరమైన విషయమని వారు వెల్లడించారు.


తెలంగాణ ఓపెన్ స్టేట్ లెవల్ ఇంటర్–స్కూల్స్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2026లో రాష్ట్రం నలుమూలల నుంచి కఠిన పోటీ ఎదురైనప్పటికీ, పవర్ హౌస్ జట్టు క్యోరుగు, పూమ్సే విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. ఈ గర్వకారణమైన సందర్భంలో వరల్డ్ తైక్వాండో గ్లోబల్ సభ్యులు, నేషనల్ పూమ్సే, క్యోరుగు రిఫరీలు అరవింద్ నంద్యాల సురేష్ బోయా (గ్రూప్ స్థాపకులు) విజేతలను అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని వారు ప్రశంసించారు. ప్రతి విద్యార్థి పడిన కష్టం ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని వారు తెలిపారు.రాష్ట్ర వార్తలు

జాతీయ స్థాయి ఛాంపియన్లను తయారు చేయడమే లక్ష్యంగా పవర్ హౌస్ తైక్వాండో అకాడమీ క్రమశిక్షణ అందిస్తోందని, నిరంతర సాధన.. ప్రతిభాభివృద్ధిపై దృష్టి




సారిస్తూ ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. యువతరంలోని ప్రతిభను ప్రోత్సహిస్తూ మరిన్ని గొప్ప విజయాలను సాధించేందుకు అకాడమీ కట్టుబడి ఉందని తెలిపారు. ఇటీవలి ఈ విజయాన్ని పురస్కరించుకుని త్వరలోనే ఒక చిన్న విజయోత్సవ సమావేశం (సక్సెస్ మీట్) నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ అద్భుత విజయంతో పవర్ హౌస్ తైక్వాండో మరోసారి ప్రముఖ శిక్షణ కేంద్రంగా తన స్థానాన్ని బలపరచుకుందని, సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేసింది అకాడమీ యాజమాన్యం.

## సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్




**టాకీస్:** చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

## సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ



**టాకీస్:** బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తోవంశీ పైడిపల్లి సినిమా చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది రానున్నట్లు తెలుపుతూ ఓ ఫొటో షేర్ చేసింది. ఏప్రిల్ నుంచి దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే నటీనటుల వివరాలు పంచుకోనున్నారు. 2027లో దీన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటిస్తున్నారు. దీనితోపాటే వంశీ సినిమాను కూడా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారీస్థాయిలో దీన్ని తెరకెక్కించనున్నారు. నిజానికి సల్మాన్‌కు మంచి హిట్ పడి చాలాకాలం అయింది. మరోవైపు వంశీ కూడా చివరిగా విజయ్ హీరోగా 'వారసుడు' రూపొందించారు. అది అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. అప్పటినుంచి సల్మాన్ ప్రాజెక్ట్ పైనే వర్క్ చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇద్దరికీ కీలకంగా మారింది.

# 'ఎపిక్'పైనే ఆశలు పెట్టుకున్న వైష్ణవి..




**టాకీస్:** సోషల్ మీడియా ద్వారా క్రేజ్ తెచ్చుకున్న భామల్లో వైష్ణవి చైతన్య ఒకరు. ఈ చిన్నది సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాదు ఈ అమ్మడు పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించి ఆకట్టుకుంది. హీరోయిన్ రేంజ్ అందంతో ఈ కుర్రది కుర్రాళ్ల గుండెల్లో బాణాలు గుచ్చింది. కెరీర్ బిగినింగ్ లో పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. బేబీ సినిమాతో హీరోయిన్ గా మారింది వైష్ణవి. సాయి రాజేష్ దర్శకత్వంలో, ఆనంద్ దేవరకొండ నటించిన బేబీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాగా వచ్చిన ఈ మూవీ.. ఎవ్వరూ ఊహించని విధంగా సినిమా హిట్ అవ్వడంతో పాటు నటీనటులు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. బేబీ సినిమా తర్వాత లవ్ మీ అనే సినిమా చేసింది. ఈ సినిమాడి జాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా తప్ప వైష్ణవి చేతిలో మరో సినిమాలేదు. దాంతో ఈ సినిమా పై భారీ ఆశలు పెట్టుంది ఈ అమ్మడు. ఎపిక్ సినిమా హిట్ అయితే ఈ చిన్నదానికి అవకాశాలు క్యూ కడతాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రెగ్యులర్ గా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫొటోలతో పాటు ట్రెడిషనల్ ఫోటోలను కూడా పంచుకుంటుంది ఈ కుర్ర భామ.

## చిరుతో మరోమారు బాబీ సినిమా

**టాకీస్:** మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.



## ఓటీటీలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని


**టాకీస్:** శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేదని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? ఈ మొత్తం కథకు కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్)కు ఉన్న సంబంధం ఏంటి? అన్నది చిత్ర కథ.




## రూ.1,365 కోట్లు సాధించిన 'ధురంధర్ 2'..

### ధురంధర్ చూసి పాఠాలు నేర్చుకోవాలన్న ఆర్జీవి

**టాకీస్:** రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లును ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది. 'ధురంధర్ 2' పేలుడు ధాటికి అందరూ అంతరిక్షంలోకి వెళ్లారేమో.. అందుకే వారి చప్పట్లు ఇక్కడికి వినిపించడం లేదు. బహుశా వారంతా ఇది కేవలం ప్రచారమే అని, త్వరలోనే తగ్గిపోతుందని తమలో తాము గుసగుసలాడుకుంటున్నారేమో. అలా అనుకుంటూ మళ్లీ పాత కాలపు మూస సినిమాలను తీయాలని చూస్తున్నారు.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341